


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


## వందేమాతరం మన నినాదం

- అదే మన సోషల్ మీడియా ఖాతాల డీపీ
- మంత్రి లోకేష్ పిలుపు

6

## సీమ జీవనాడికి మోక్షం

- ❑ 'హంద్రీనీవా సుజల స్రవంతి' పూర్తికి సీఎం చంద్రబాబు సంకల్పం
- ❑ ఫేజ్ -1, 2లో కాలువ పనులకు రూ.3,873 కోట్లు కేటాయింపు
- ❑ కాలువ వెడల్పుతో 3,850 క్యూసెక్కులకు పెరగనున్న నీటి సామర్థ్యం
- ❑ గత ఐదు నెలల కాలంలో లక్ష్యం మేర సాగిన పనులు..
- ❑ వచ్చే నెలకల్లా మొదటి దశ పనుల పూర్తికి సంకల్పం
- ❑ గత టీడీపీ హయంలో ప్రాజెక్టుపై రూ.4వేల కోట్లమేర ఖర్చు
- ❑ కూటమి ప్రభుత్వంలో మళ్లీ పరుగందుకున్న ప్రాజెక్టు
- ❑ చాయాపురంలో నేడు ప్రాజెక్టు పనులు సీఎం చంద్రబాబు పరిశీలన

3

# ఏపీ రాజధాని అమరావతి





- ● రాష్ట్ర మంత్రిమండలి నిర్ణయం
- ● పునర్విభజన చట్ట సవరణ కోరుతూ తీర్మానం
- ● తీర్మానాన్ని కేంద్రానికి పంపాలని నిర్ణయం
- ● జలహారతి కార్పొరేషన్ ఏర్పాటుకు ఆమోదం
- ● రూ.349 కోట్లతో కాల్వల్లో పూడికతీత పనులు
- ● మెరైన్ ఫిషింగ్ బ్యాన్ రిలీఫ్‌గా జాలర్ల సాయం
- ● పర్యాటక ఈవెంట్లకు రూ.78 కోట్లు కేటాయింపు
- ● ప్రతిపాదిత భూకేటాయింపులకు కేబినెట్ ఓకే
- ● వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి

2

## ఎల్జీకి ఏపీ వెల్‌కం

కొత్త యూనిట్ ఏర్పాటుపై సీఎం హర్షం
ఇది ఒక కొత్త అధ్యాయమంటూ ట్వీట్

3

## రోడ్డు పనులకూ డెడ్‌లైన్!

- నిర్దిష్ట కాలవ్యవధిలో పనులు పూర్తి చేయాలి
- దేశంలోనే నెంబర్ వన్‌గా రాష్ట్ర రహదార్లు
- వర్షాకాలం రాకముందే లక్ష్యాలను పూర్తి చేయండి
- ఆర్ అండ్ బి సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశం

3

## పౌరసరఫరాల వ్యవస్థ పునర్వ్యవస్థీకరణ

- ప్రజల సంతృప్తి పరమావధిగా తీర్చిదిద్దండి
- మే 15నుంచి వాట్సాప్ గవర్నన్స్‌లో దరఖాస్తుల స్వీకరణ
- అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం

2



# ఎలక్ట్రానిక్స్ పవర్ హౌస్‌గా ఏపీ

**అభివృద్ధి చేస్తామని మంత్రి లోకేష్ ఉద్ఘాటన**

- ❑ అందుకు ప్రజా ప్రభుత్వం బాటలు వేస్తోంది
- ❑ మేడ్ ఇన్ ఆంధ్ర నుండి మేడ్ ఫర్ ది వరల్డ్ వరకు జైత్రయాత్ర సాగుతుంది
- ❑ స్థానిక ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావం చూపనున్న ఎల్‌జి యూనిట్
- ❑ రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడ్డాక తొలి పెద్ద ఎఫ్‌డిఐ శ్రీసిటీ ఎల్‌జి యూనిట్
- ❑ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో ప్రపంచ పెట్టుబడుల గమ్యస్థానంగా ఏపీ
- ❑ ఎల్‌జి శ్రీసిటీ యూనిట్‌కు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్ భూమిపూజ

4



## భూమి పూజ వేళ ఎల్జీ సంస్కారం



- ❑ సంప్రదాయం గుర్తుచేసిన లోకేష్
- ❑ సంస్కారం పాటించిన కొరియన్లు
- ❑ బూట్లు తీసి భూమి పూజలో పాల్గొనాలని కోరిన మంత్రి లోకేష్
- ❑ బూట్లు విడిచి శాస్త్రోక్తంగా భూమి పూజలో పాల్గొన్న ఎల్జీ ప్రతినిధులు

5

## అందరికీ అండగా ఉంటాం



- ● ప్రజల నుంచి వినతులు స్వీకరించి మంత్రి లోకేష్ హామీ
- ● సత్యవేడులో మంత్రి నారా లోకేష్ 62వ ప్రజాదర్బార్
- ● ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని భరోసా
- ● వినతులతో పెద్దఎత్తున తరలివచ్చిన ప్రజలు

5

## రెచ్చగొడితే చావుదెబ్బ తీస్తాం

- పాకిస్థాన్‌కు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరిక
- ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుందని అఖిలపక్ష సమావేశంలో స్పష్టీకరణ
- 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారని వెల్లడి

16




## జమ్ముపై పాక్ దాడులు

- అడ్డుకున్న భారత్ దళాలు
- 8 క్షిపణులు కూల్చివేత

16

## పాక్ గగనతల రక్షణ వ్యవస్థలు ధ్వంసం



- అంతకు ముందు భారత్ సైనికస్థావరాలపై డ్రోన్లు, క్షిపణులతో దాడికి దాయాది దేశం యత్నం
- సమర్థంగా తిప్పికొట్టిన మన బలగాలు
- పాక్ క్షిపణులు ఆకాశంలోనే కూల్చివేత
- పంజాబ్ వ్యవసాయ భూముల్లో పాక్ క్షిపణుల శకలాలు
- లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థను కుప్పకూల్చేసిన భారత్

16

చైతన్యరథం



# ఏపీ రాజధాని అమరావతి

అమరావతి (చైతన్య రథం): పునర్విభజన చట్టంలో విభజిత ఆంధ్రప్రదేశ్ రాజధాని స్థానంలో అమరావతి పేరు చేర్చే ప్రతిపాదనకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అమరావతి పేరును పునర్విభజన చట్టంలో చేర్చేలా చట్ట సవరణ చేయాలని క్యాబినెట్ తీర్మానం చేసింది. ఈ తీర్మానాన్ని కేంద్రానికి పంపించనున్నారు. 2014 పునర్విభజన చట్టంలో రాజధాని అమరాతి అని లేదని.. ఒకసారి పునర్విభజన చట్టంలో రాజధాని అమరావతి అని నిర్ణయిస్తే రాజధానికి చట్టబద్ధత కల్పించినట్లు అవుతుందని పలువురు న్యాయనిపుణులతో పాటు ఇటీవల సీఎం చంద్రబాబును కలిసిన రైతులు కూడా సూచించారు. ఈక్రమంలో రాజధాని అమరావతిగా నిర్ణయించి కేబినెట్ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని నిర్ణయించారు. 2014 పునర్విభజన చట్టాన్ని కేంద్రంలో ఉన్న ఉభయసభలు ఆమోదించాయి. అందువల్ల వాటికి చట్టసవరణ చేయాలి అంటే రాజ్యసభ, లోకసభ చేయాల్సి ఉండటంతో ఏపీ రాజధాని అమరావతి అని పునర్విభజన చట్టంలో సవరణ చేయాలని తీర్మానంలో కేంద్రాన్ని అభ్యర్థించారు. దీనికి సంబంధించి వెంటనే ఢిల్లీలోని ఎంపీలతో మాట్లాడి రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో ఈ తీర్మానాన్ని ఆమోదించేలా చూడాలని నిర్ణయించారు. అందువల్లే ఈరోజే కేబినెట్‌లో ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు. అలాగే, ఈ భేటీలో అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీకి క్యాబినెట్ ధన్యవాదాలు తెలిపింది. 47వ సీఆర్డీఏ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు ఆమోదముద్ర వేసింది. రాజధాని పరిధిలో వివిధ సంస్థలకు భూకేటాయింపులకు ఆమోదం తెలిపింది. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ తదితర సంక్షేమ కార్యక్రమాలపై చర్చించింది. తీరప్రాంత భద్రత, రక్షణరంగ పరిశ్రమల వద్ద జాగ్రత్తలువంటి అంశాలపై సమీక్ష నిర్వహించింది.

- రాష్ట్ర మంత్రిమండలి నిర్ణయం
- పునర్విభజన చట్ట సవరణ కోరుతూ తీర్మానం
- తీర్మానాన్ని కేంద్రానికి పంపాలని నిర్ణయం
- జలహారతి కార్పొరేషన్ ఏర్పాటుకు ఆమోదం
- రూ.349 కోట్లతో కాల్వల్లో పూడికతీత పనులు
- మెరైన్ ఫిషింగ్ బ్యాన్ రిలీఫ్‌గా జాలర్ల సాయం
- పర్యాటక ఈవెంట్లకు రూ.78 కోట్లు కేటాయింపు
- ప్రతిపాదిత భూకేటాయింపులకు కేబినెట్ ఓకే
- వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి



ఆపరేషన్ సిందూర్ నిర్వహించిన త్రివిధ దళాలకు క్యాబినెట్ అభినందనలు తెలిపింది. ఆపరేషన్ సిందూర్ అనే పేరు బాగుందని, దేశ ప్రజల భావోద్వేగాలను ప్రతిబింబించేలా ఉందని క్యాబినెట్ అభిప్రాయపడింది. ఇదే తరహాలో రాష్ట్రంలోని పలు సంక్షేమ పథకాలకు మంచి పేర్లు పెట్టేలా దృష్టిపెట్టాలని నిర్ణయించింది. దేశ సరిహద్దుల్లో యుద్ధ వాతావరణానికి సంబంధించి సుదీర్ఘంగా చర్చించారు. విశాఖ, మచిలీపట్నం, నాగాయలంక వంటి ప్రదేశాల్లో భద్రత, కార్యాచరణపై మంత్రులతో సీఎం సుదీర్ఘంగా చర్చించారు. తీర ప్రాంతాల్లో భద్రతకు సంబంధించి జాగ్రత్తగా ఉండాలని మంత్రులకు సీఎం సూచించారు. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో ఆర్థిక సాయం పెంపు, రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి మెగా ఈవెంట్స్ నిర్వహించే ప్రతిపాదనకు అంగీకారం తెలిపింది. మున్సిపల్ శాఖ 281 పనులను హైబ్రిడ్ యాన్యూటీ విధానంలో చేపట్టేందుకు ఆమోదం తెలిపింది. వైకాపా హయాంలో ఆమోదించి కేంద్రం వద్ద పెండింగులోవున్న 3 చట్టసవరణ బిల్లులను వెనక్కి తీసుకోవాని క్యాబినెట్లో నిర్ణయించారు. క్యాబినెట్ భేటీలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి పార్థసారథి మీడియాకు వెల్లడించారు.

## ఇవీ ముఖ్యాంశాలు..

అమృత్ స్కీమ్ నిధుల సద్వినియోగానికి కొత్త విధానం అనుసరించేందుకు కేబినెట్ నిర్ణయించింది. అలాగే, జలవనరుల శాఖలో జలహారతి కార్పొరేషన్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. 2025-26 సంవత్సరానికి పెద్ద, మధ్యతరహా, చిన్న నీటిపారుదల వనరులకు సంబంధించి రూ.345.39 కోట్లతో 7174 పనులకు పరిపాలనా ఆమోదం తెల్పింది. వాణిజ్యేతర ప్రయోజనాల కోసం రైతులు సొంత ఖర్చులతో చిన్న నీటిపారుదల చెరువుల నుంచి మట్టి తవ్వకం, రవాణాకు మంత్రి మండలి ఆమోదించింది. కేంద్ర హోంశాఖ వద్ద పెండింగ్ బిల్లులు వెనక్కి తీసుకొనేందుకు నిర్ణయించింది. గతంలో భారత రాష్ట్రపతి ఆమోదానికి పంపిన పారిశ్రామిక వివాదాల సవరణ చట్టం, లేబర్ లాస్ సవరణ చట్టం వెనక్కి తీసుకునేందుకు కేబినెట్ నిర్ణయించింది. జాలర్లకు రూ.20వేల చొప్పున ఆర్థిక సాయానికి ఆమోదిస్తూ.. ఈ ఏడాదినుంచి ఆ పథకానికి "మెరైన్ ఫిషింగ్ బ్యాన్ రిలీఫ్"గా నామకరణం చేసేందుకు నిర్ణయించింది. కడప జిల్లాలో ఆదానీ గ్రీన్ ఎనర్జీ పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుకు నెడ్ క్యాప్ ద్వారా 19,164 ఎకరాల భూ కేటాయింపు.. రైతులకు రూ.31 వేలు చొప్పున చెల్లించేలా ఆదేశాల జారీకి కేబినెట్ ఓకే చెప్పింది. కర్నూలు జిల్లాలో సిటీ గ్యాస్ టెర్మినల్ కోసం ఐవోసీకి ఐదెకరాలు, విశాఖలో టూరిజం డెవలప్మెంట్ అథారిటీకి 18.7 ఎకరాలు కేటాయింపునకు మంత్రిమండలి అంగీకరించింది. పర్యాటక శాఖ మెగా ఈవెంట్లకు రూ.78 కోట్లు కేటాయింపునకు ఆమోదం తెలుపుతూ.. మారిటైమ్ బోర్డు భూములను ఏపీఐఐసీకి బదలాయించేందుకు ఆమోదించింది. నెల్లూరు భగత్‌సింగ్ నగర్‌లో కట్టడాల క్రమబద్ధీకరణకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపినట్టు సమాచార మంత్రి పార్థసారథి మీడియాకు వెల్లడించారు.

# పౌరసరఫరాల వ్యవస్థ పునర్వ్యవస్థీకరణ

- ప్రజల సంతృప్తి పరమావధిగా తీర్చిదిద్దండి
- మే 15నుంచి వాట్సాప్ గవర్నన్స్‌లో దరఖాస్తుల స్వీకరణ
- అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం



అమరావతి (చైతన్య రథం): రేషన్ సరుకుల పంపిణీ, దీపం-2 పథకం అమలు, ధాన్యం సేకరణలో ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా.... అవకతవకలు జరగకుండా మొత్తం వ్యవస్థను పునర్వ్యవస్థీకరించాలని పౌరసరఫరాల శాఖ అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్దేశించారు.

ప్రజల్లో పూర్తి సంతృప్తి చెందేలా సేవలు అందించాల్సి ఉందన్నారు. ఎక్కడా రేషన్ బియ్యం రీసైక్లింగ్ జరగకుండా చూడాలన్నారు. రైస్ కార్డులో పేర్లు నమోదైనప్పటికీ, జీఎస్‌డబ్ల్యుఎస్ డేటాలోలేని 79,173 మంది వివరాలపై వెంటనే పరిశీలన చేసి సరిచేయాలన్నారు. మరోవైపు రైస్ కార్డులకు సంబంధించి ఈనెల 15నుంచి వాట్సాప్ గవర్నెన్స్ మన మిత్ర కింద సేవలు అందించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

## 3.94 కోట్లమందికి ఈకేవైసీ పూర్తి

రాష్ట్రంలో ప్రస్తుతం 1,46,21,223 రైస్ కార్డులు ఉండగా, అందులో 4,24,59,028 మంది సభ్యులున్నారు. వీరిలో ఇప్పటికే 3.94 కోట్ల మంది మాత్రమే ఈకేవైసీ చేయించుకున్నారు. ఇంకా 23 లక్షల మంది ఈకేవైసీ చేసుకోవాల్సి ఉంది. 0 నుంచి 5 ఏళ్లలోపు చిన్నారులకు, అలాగే 80 ఏళ్లకు పైబడిన వారికి ఈకేవైసీ నుంచి మినహాయింపు ఇచ్చారు.వచ్చే నెల 30కల్లా రాష్ట్రంలో అందరికీ ఈకేవైసీ పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్దేశించింది. అలాగే, ఈనెల 7నుంచి కొత్త రైస్ కార్డులకు దరఖాస్తు చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. దీంతోపాటు స్ప్లిట్టింగ్, అడిషన్, డిలీషన్,సరెండర్, అడ్రస్ మార్పు, అప్డేషన్‌వంటి 7సర్వీసులను అందుబాటులోకి తీసుకువచ్చింది. దీనికి విశేష స్పందన వస్తోంది.

## 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

గడిచిన ఖరీఫ్ సీజన్లో 35.94 లక్షల మెట్రిక్ టన్నులు, రబీ సీజన్లో 14.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల దగ్గర నుంచి సేకరించామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రైతులకు ఖరీఫ్‌లో రూ.8,278కోట్లు, రబీలో రూ.3,076 కోట్లు ధాన్యం సేకరణ నిమిత్తం చెల్లించినట్టు తెలిపారు. ముఖ్యమంత్రితో జరిగిన సమీక్షలో పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్, ఆశాఖ అధికారులు పాల్గొన్నారు.

# సీమ జీవనాడికి మోక్షం

- 'హంద్రీనీవా సుజల స్రవంతి' పూర్తికి సీఎం చంద్రబాబు సంకల్పం
- ఫేజ్ -1, 2లో కాలువ పనులకు రూ.3,873 కోట్లు కేటాయింపు
- కాలువ వెడల్పుతో 3,850 క్యూసెక్కులకు పెరగనున్న నీటి సామర్థ్యం
- గత ఐదు నెలల కాలంలో లక్ష్యం మేర సాగిన పనులు..
- వచ్చే నెలకల్లా మొదటి దశ పనుల పూర్తికి సంకల్పం
- గత టీడీపీ హాయంలో ప్రాజెక్టుపై రూ.4వేల కోట్లమేర ఖర్చు
- కూటమి ప్రభుత్వంలో మళ్లీ పరుగందుకున్న ప్రాజెక్టు
- చాయాపురంలో నేడు ప్రాజెక్టు పనులు సీఎం చంద్రబాబు పరిశీలన


అమరావతి (చైతన్య రథం): రాయలసీమ జీవనాడి హంద్రీనీవా సుజల స్రవంతి నిర్మాణ పనులు వేగవంతం చేసి... త్వరితగతిన ప్రాజెక్టును పూర్తి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్టుదలగా ఉన్నారు. ఇందులో భాగంగా ప్రాజెక్టు నిర్మాణ పనులను స్వయంగా పర్యవేక్షించేందుకు శుక్రవారం అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గంలో పర్యటించనున్నారు. అక్కడ పనులను పరిశీలించి అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. 2014లో టీడీపీ ప్రభుత్వ హయాంలో వేగంగా పనులు చేపట్టినా... 2019 తర్వాత వచ్చిన ప్రభుత్వం ప్రాజెక్టుపై తీవ్ర నిర్లక్ష్యం చూపించింది. గత ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును నాశనం చేసినట్టుగానే హెచ్ఎన్ఎస్ఎస్‌ను కూడా పక్కన పెట్టేసింది. కాలువ విస్తరణ, లైనింగ్‌కు సంబంధించి ఎలాంటి పనులు చేయలేదు. రాయలసీమ ప్రాంతానికి ఈ ప్రాజెక్టు ఎంత ప్రయోజనమో తెలిసి కూడా పట్టించుకోలేదు. 2024లో హెచ్ఎన్ఎస్ఎస్‌కు పట్టిన గ్రహణం తొలగిపోయింది. కూటమి విజయంతో ఈ ప్రాజెక్టు పనులు మళ్లీ వేగం పుంజుకున్నాయి. దశాబ్దాల ఆకాంక్ష త్వరలోనే సాకారం కానుంది. కూటమి ప్రభుత్వం రాగానే హెచ్ఎన్ఎస్ఎస్ మెయిన్ కాలువ, పుంగనూరు బ్రాంచ్ కాలువ లైనింగ్ -వెడల్పు పనులకు ముఖ్యమంత్రి పరిపాలనా అనుమతులిచ్చి పట్టాలెక్కించారు. 2025 జూన్ నాటికి ఫేజ్-1 పూర్తయ్యేలా ముఖ్యమంత్రి అధికారులకు ఇప్పటికే లక్ష్యాన్ని నిర్దేశించారు. దీనిలో భాగంగా కొద్దినెలలుగా పనులు అత్యంత వేగంగా జరుగుతున్నాయి.

### 2014 -2019 మధ్య కాలంలో..

2014 నుంచి 2019 వరకు ఐదేళ్లపాటు హంద్రీనీవా ప్రాజెక్టు పనులు శరవేగంగా జరిగాయి. ప్రాజెక్టు సామర్థ్యానికి తగ్గట్టు కాలువలు లేకపోవడంతో డిజైన్‌లో మార్పు చేసి హెచ్ఎన్ఎస్ఎస్ మెయిన్ కాలువను వెడల్పు చేయాలని అప్పట్లో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిపాదించారు. కాలువను వెడల్పు చేసే పనులు ఏప్రిల్ 2017లో చేపట్టారు. గొల్లపల్లి రిజర్వాయర్, మడకశిర బ్రాంచ్ కాలువ పనులు 2016-17లో పూర్తయ్యాయి. కియా పరిశ్రమలకు నాడు గొల్లపల్లి రిజర్వాయర్ నుంచే నీరివ్వడం జరిగింది. చెర్లోపల్లి, మారాల రిజర్వాయర్లు 2018-19లో పూర్తయ్యాయి. 2019లో మొదటి సారిగా ఎంబిసి, పీబీసీకి నీరు విడుదల చేశారు.

### గత ఐదు నెలల్లో పనుల్లో పురోగతి

హెచ్ఎన్ఎస్ఎస్ మెయిన్ కాలువ, పుంగనూరు బ్రాంచ్ కాలువ లైనింగ్ పనులకు పరిపాలనా



అనుమతులను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మంజూరు చేసింది. మొదట కాలువలకు లైనింగ్ లేకుండా నిర్మించడంతో గరిష్ట ప్రవాహం కేవలం 2,200 క్యూసెక్కులు మాత్రమే ఉండేది. 3850 క్యూసెక్కుల సామర్థ్యం కలిగేలా... కాలువలను విస్తరించి, లైనింగ్ పనులు చేపట్టారు. గత ఐదు నెల కాలంలో లక్ష్యంమేర పనులు జరిగాయి. వచ్చే నెలకల్లా మొదటి దశ పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఫేజ్-2 కాలువల (పుంగనూరు, కుప్పం బ్రాంచ్‌లు) పనులు వేగంగా జరుగుతున్నాయి. పాడెర, మడకశిర, కుప్పంవంటి ప్రాంతాలకు నీరు చేరేలా ముఖ్యమంత్రి చర్యలు తీసుకున్నారు.

### మొత్తం రూ.3,873 కోట్లతో పనులు

హంద్రీనీవా ప్రాజెక్టులో ఫేజ్ -1, 2 కింద 554 కి.మీ. మేర కాలువ లైనింగ్, వెడల్పు పనులకు మొత్తం రూ.3,873 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. ఫేజ్-1 కింద రూ.696 కోట్లతోనూ, ఫేజ్-2 కింద రూ.1,256 కోట్లతో హెచ్ఎన్ఎస్ఎస్ ప్రధాన కాలువ (216కి.మీ నుంచి 400కి.మీ), పుంగనూరు బ్రాంచ్ కాలువ (కి.మీ0.00 - కి.మీ 75) పనులు చేపట్టారు. పుంగనూరు బ్రాంచ్ కాలువ (కి.మీ 75 - కి.మీ 207) పనులను రూ.480 కోట్లతో ఈ ఏడాది జనవరిలో ప్రారంభించారు. ఇప్పటివరకు 15 కిలోమీటర్ల మేర పనులు పూర్తయ్యాయి. రూ.197 కోట్లతో కుప్పం బ్రాంచ్ కాలువ పనులు ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రారంభించగా, ఇప్పటివరకు 40 కిలోమీటర్ల మేర పనులు పూర్తయ్యాయి. ఫేజ్ 2 పూర్తయితే మెయిన్ కెనాల్ నుంచి 2,520 క్యూసెక్కులు, పీబీసీ నుంచి 840 క్యూసెక్కులు నీటి సరఫరాకు వీలవుతుంది. హెచ్ఎన్ఎస్ఎస్ మెయిన్ కాలువకు సంబంధించి రూ.590 కోట్లతో 400 కి.మీ నుంచి 490 కి.మీ వరకు లైనింగ్ పనులకు, అలాగే రూ.291 కోట్లతో 490 కి.మీ నుంచి 554 కి.మీ వరకు లైనింగ్ పనులకు, నీవా కాలువకు సంబంధించి రూ.362 కోట్లతో 0 కి.మీ నుంచి 123 కి.మీ వరకు పనులు చేపట్టాలని ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

### హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు లక్ష్యం

ప్రాజెక్టు పూర్తయితే ఫేజ్-1 కింద కర్నూలు జిల్లాలో 77,094, నంద్యాల జిల్లాలో 2,906, అనంతపురం జిల్లాలో 1,18,000 ఎకరాలు... మొత్తం 1,98,000 ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఫేజ్-2 కింద అనంతపురం జిల్లాలో 33,617, సత్యసాయి జిల్లాలో 1,93,383, కడప జిల్లాలో 37,500, చిత్తూరు జిల్లాలో 1,40,000 ఎకరాలు కలిపి మొత్తం 4,04,500 ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఉమ్మడి కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాల్లో 6,02,500 ఎకరాలకు సాగునీరు లభిస్తుంది. మొత్తం 81 మండలాల్లో 33 లక్షల మందికి త్రాగు నీటి సరఫరాకు అవకాశం లభిస్తుంది. ఈ ప్రాజెక్టు పనులు నేడు స్వయంగా పరిశీలించి ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశం చేయనున్నారు.

# రోడ్డు పనులకూ డెడ్‌లైన్!

- నిర్దిష్ట కాలవ్యవధిలో పనులు పూర్తి చేయాలి
- దేశంలోనే నెంబర్ వన్‌గా రాష్ట్ర రహదార్లు
- వర్షాకాలం రాకముందే లక్ష్యాలను పూర్తి చేయండి
- ఆర్ అండ్ బి సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశం



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో రహదారులను అత్యుత్తమ నాణ్యత- నిర్వహణ కలిగి ఉండేలా తీర్చిదిద్దాలని... అలాగే తలపెట్టిన అన్ని రహదారుల పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ప్రతీ రహదారి పనులకూ డెడ్‌లైన్ నిర్దేశించి, అనుకున్న సమయానికల్లా కార్యరూపం దాల్చేలా చూడాలని స్పష్టం చేశారు. వర్షాకాల రాకముందే రోడ్ల నిర్మాణం పూర్తయ్యేలా చూడాలన్నారు. 8,744 కి.మీ వరకు రాష్ట్రంలో ఉన్న రాష్ట్ర, జాతీయ రహదారులు జాతీయస్థాయిలోనే నెంబర్‌వన్‌గా ఉండాలని సూచించారు. మరోవైపు రాష్ట్రంలో పూర్తిగా పాడైన 2,683 కి.మీ. రహదారులను కూడా అభివృద్ధి చేయాలని సూచించారు. గురువారం సచివాలయంలో ఆర్ అండ్ బీ శాఖపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... పలు అంశాలపై అధికారులకు మార్గదర్శనం చేశారు. ఆర్ అండ్ బీలో ఉన్న 304 ఏఈ పోస్టుల ఖాళీల్లో గ్రామ, వార్డు సచివాలయంలో పనిచేస్తున్న సివిల్ ఇంజినీరింగ్ ఉద్యోగుల సేవలు వినియోగించుకోవాలని సూచించారు.


### రాష్ట్రంలో 97శాతం మరమ్మతులు పూర్తి

రాష్ట్రంలో రూ.860 కోట్లతో 20,060 కి.మీ. పొడవునా గుంతలు లేకుండా చేపట్టిన మరమ్మతుల పనులు 97శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులను నెలాఖరుకు పూర్తి చేస్తామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్‌హెచ్ఏఐ, మార్త్‌కి సంబంధించి రూ.78,295 కోట్లతో 3,510 కి.మీ. పొడవైన 146 పనులు జరుగుతున్నాయని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. 2024-25లో ఎన్‌హెచ్ఏఐ, మార్త్‌కి సంబంధించి రూ.11,682 కోట్లతో 546 కి.మీ. పొడవైన 22 పనులు పూర్తి చేశామని వివరించారు. 2025-26లో ఎన్‌హెచ్ఏఐ, మార్త్, ఆర్ అండ్ బీకి సంబంధించి రూ.47,788 కోట్లతో 1,186 కి.మీ. పొడవైన 46 పనులు పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారు.

## ఎల్జీకి ఏపీ వెల్‌కం

- కొత్త యూనిట్ ఏర్పాటుపై సీఎం హర్షం
- ఇది ఒక కొత్త అధ్యాయమంటూ ట్వీట్

అమరావతి (చైతన్య రథం): ఏపీలో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ కొత్త తయారీ యూనిట్ ఏర్పాటుపై సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఎల్జీకి ఏపీ ఆహ్వానం పలుకుతోందంటూ గురువారం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. శ్రీసిటీలో రూ.5,800 కోట్లకు పైగా పెట్టుబడులతో ప్రత్యక్షంగా, పరోక్షంగా 2,500పైగా ఉద్యోగాలతో ఈ సంస్థ ఏపీని ప్రపంచ తయారీ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు



ఒప్పందం చేసుకుందన్నారు. ఈ ప్రాజెక్టు రాష్ట్ర పెట్టుబడి ప్రోత్సాహక కమిటీ (ఎస్ఐపీసీ) కింద ఈ సంస్థ 100శాతం ప్రోత్సాహకాలను పొందిందని సీఎం వెల్లడించారు. ఇది మన రాష్ట్రంలోని పారిశ్రామిక వృద్ధికి ఒక ఉత్తేజకరమైన కొత్త అధ్యాయానికి నాంది పలికిందని పేర్కొంటూ శ్రీసిటీలో ఎల్జీ ఎలక్ట్రానిక్స్‌కు మంత్రి నారా లోకేశ్ నేడు శంకుస్థాపన చేసిన అనంతరం దిగిన ఫొటోను సీఎం షేర్ చేశారు.

చైతన్యరథం




# ఎలక్ట్రానిక్స్ పవర్ హౌస్‌గా ఏపీ

## మారుస్తామని మంత్రి లోకేష్ ఉద్ఘాటన

- అందుకు ప్రజా ప్రభుత్వం బాటలు వేస్తోంది
- మేడ్ ఇన్ ఆంధ్ర నుండి మేడ్ ఫర్ ది వరల్డ్ వరకు జైత్రయాత్ర సాగుతుంది
- స్థానిక ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావం చూపనున్న ఎల్‌జి యూనిట్
- రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడ్డాక తొలి పెద్ద ఎఫ్‌డిఐ శ్రీసిటీ ఎల్‌జి యూనిట్
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో ప్రపంచ పెట్టుబడుల గమ్యస్థానంగా ఏపీ
- ఎల్‌జి శ్రీసిటీ యూనిట్‌కు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్ భూమిపూజ

తిరుపతి (చైతన్యరథం): రాష్ట్రంలో సృష్టించే ప్రతి ఉద్యోగం, ఆవిష్కరణ ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను ఎలక్ట్రానిక్ పవర్ హౌస్‌గా మార్చేందుకు బాటలు వేస్తున్నామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. అంతర్జాతీయస్థాయి గృహోపకరణాల తయారీ సంస్థ ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ శ్రీసిటీ యూనిట్‌కు లోకేష్ గురువారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.... తాము ఈరోజు ఎల్‌జి యూనిట్‌కు మాత్రమే కాదు – ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం కొత్త పునాదులు వేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం ఒక నిర్మాణ ప్రాజెక్టు ప్రారంభం కంటే పెద్దది. ఇది మన రాష్ట్రంతోపాటు భారతదేశ పారిశ్రామిక వృద్ధి, సాంకేతిక పురోగతిలో ఒక మైలురాయి. ఆవిష్కరణ, పెట్టుబడి కలిసే చోట భవిష్యత్తు రూపుదిద్దుకుంటుంది. రూ.5,000 కోట్లకు పైగా పెట్టుబడితో ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ ఆంధ్రప్రదేశ్‌కు ప్రపంచ స్థాయి తయారీ యూనిట్‌ను తీసుకురావడమే గాక పెట్టుబడుల గమ్యస్థానంగా ఏపీపై ప్రపంచ విశ్వాసాన్ని పునరుద్ధాటిస్తోంది. మేడ్ ఇన్ ఆంధ్ర నుండి మేడ్ ఫర్ ది వరల్డ్ వరకు మా జైత్రయాత్ర కొనసాగుతుంది. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి ప్రధాన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో ఒకటిగా ఎల్‌జి శ్రీసిటీ యూనిట్ ఆవిష్కృతమైంది. పారిశ్రామిక రంగంలో వేగం, బలమైన మౌలిక సదుపాయాలు...ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుపై సీఎం చంద్రబాబునాయుడి నిబద్ధతకు ఇది అద్దం పడుతోంది. మేము సులభతరమైన వ్యాపారానికి హామీ ఇవ్వడమేగాక స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్




విధానాలను అనుసరిస్తున్నాం. శ్రీసిటీలో ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ అత్యాధునిక తయారీ కర్మాగారానికి శంకుస్థాపన కార్యక్రమం సందర్భంగా మీ ముందుకు రావడం గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ హాంగ్ జు జియోన్, ఎల్‌జి, దాని విక్రేత కంపెనీల నాయకత్వ బృందాలు, భాగస్వాములందరికీ హృదయపూర్వక స్వాగతం పలుకుతున్నానని మంత్రి లోకేష్ అన్నారు.

### రాష్ట్ర భవిష్యత్తును నిర్మిస్తున్నాం

ఎల్‌జి ఫ్యాక్టరీ అధునాతన గృహోపకరణాలైన రిఫ్రిజిరేటర్లు, ఎయిర్ కండిషనర్లు, వాషింగ్ మెషీన్లు.. స్మార్ట్, ఇంధన –సమర్థవంతమైన సాంకేతికతతో ఉత్పత్తులను అందిస్తుంది. ఒక స్మార్ట్ ఫ్యాక్టరీ, ఒక స్మార్ట్ రాష్ట్రం, ఒక స్మార్ట్ దేశం యొక్క సరికొత్త ప్రయాణం ఈరోజు ప్రారంభమవుతుంది. ఇది కేవలం తయారీ గురించి కాదు. ఇది జీవన భవిష్యత్తును రూపొందించడం గురించి. ఇది ఉద్యోగాలను సృష్టించడం, మన యువతకు సాధికారత కల్పించడం, జీవితాలను మార్చడం గురించి. మేము కేవలం కర్మాగారాలను నిర్మించడం లేదు. మేము రాష్ట్ర భవిష్యత్తును నిర్మిస్తున్నాం. ఎల్‌జి ప్రధాన యూనిట్ దాదాపు 1,500 ప్రత్యక్ష ఉద్యోగాలను సృష్టిస్తుంది. ఎల్‌జి ముఖ్య విక్రేతలు అదనంగా రూ.839 కోట్లు పెట్టుబడి పెట్టడం ద్వారా మరో 690కి పైగా ఉపాధి అవకాశాలను కల్పిస్తారు. ఇది స్థానిక ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది.ఇది కంపెనీకి ఒక కొత్త ఆవిష్కరణ కంటే ఆంధ్రప్రదేశ్ యువతకు కలల సాకార క్షణం. ఎల్‌జి సప్లయ్ చైన్‌ను మరింత బలోపేతం చేయడమేగాక దిగుమతిపై ఆధారపడటాన్ని తగ్గించే హైటెక్ యూనిట్ ఇది. ఎల్‌జి నాలుగు కీలక విక్రేత భాగస్వాములైన ఎకోరియా, కురోడా ఎలక్ట్రిక్, హేంగ్ సంగ్ ఇండియా, క్యుంగ్‌సంగ్ ప్రెసిషన్ అండ్ టేసంగ్ ఎలక్ట్రానిక్స్ భాగస్వామ్య శక్తి పురోగతికి పాస్‌పోర్ట్ లాంటివి. ఇది వారి ఉమ్మడి సహకార వృద్ధి శక్తిని చాటడమేగాక ప్రపంచ ఎలక్ట్రానిక్స్ తయారీ పర్యావరణ వ్యవస్థగా ఆంధ్రప్రదేశ్ తనను తాను ఎలానిలబెట్టుకుంటుందో కూడా ప్రపంచానికి చూపిస్తుందని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

### వాణిజ్యానికి ఏపీ గేట్లు తెరిచే ఉన్నాయ్

ప్రపంచ పారిశ్రామిక దిగ్గజాలు.. ఆంధ్ర ఆశయాన్ని నెరవేర్చినప్పుడు అద్భుతమే జరుగుతుంది. ఎల్‌జి సంస్థ, దాని భాగస్వాములు కలిసి భారతీయ గడ్డపై ఏఐ–ఆధారిత తయారీ, స్మార్ట్ ఉత్పత్తి ప్రక్రియలు, ఎనర్జీ ఎఫిషియంట్ విధానాలు, అత్యాధునిక సాంకేతికతలను తీసుకువస్తున్నారు. ఎలక్ట్రానిక్స్ తయారీకి ప్రపంచస్థాయి కేంద్రంగా ఏపీని మార్చాలనే మా ఆశయాన్ని ఎల్‌జి సంస్థ ముందుకుతీసుకెళ్తోంది. శ్రీ సిటీ పారిశ్రామిక పురోగతికి ఒక చుక్కానిలా మారింది. ఇలాంటి ప్రాజెక్టులతో మేము ఏపీ భవిష్యత్తును నిర్మిస్తున్నాం, స్మార్ట్ ఉద్యోగాలను సృష్టిస్తున్నాం, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక చరిత్రలో ఒక సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తున్నాం. భూసేకరణ,నిర్మాణం నుండి పూర్తిస్థాయి ఉత్పత్తి వరకు–ఈ ప్రాజెక్టు ప్రతి దశలోనూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతరపున మానిరంతర మద్దతు అందిస్తాం.ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామికాభివృద్ధికి,అధునాతన ఆవిష్కరణలకు అవసరమైన వాతావరణాన్ని కల్పించడానికి మేం కట్టుబడి ఉన్నాం. వాణిజ్యానికి ఏపీ ద్వారాలు తెరిచే ఉంటాయి. సరికొత్త ఆవిష్కరణల కోసం, మార్పుకోసం ఏపీ ఆతృతగా ఎదురు చూస్తోంది. పరస్పర విశ్వాసం,ఉమ్మడి శ్రేయస్సు, ప్రపంచాన్ని అనుసంధానించే సమష్టిలక్ష్యంతో కూడిన ఈ భాగస్వామ్యాన్ని మనం కొనసాగిద్దాం.ఎంతో నమ్మకంతో ఆంధ్రప్రదేశ్ ప్రజలు మాకు 94శాతం స్ట్రయిక్ రేట్‌తోమ్యాండేట్ ఇచ్చారు.ఉద్యోగాలకల్పనకు యువత మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మాపై ఉందని మంత్రి లోకేష్ అన్నారు.

### ఎయిర్ పోర్టుకు డైరెక్ట్ కనెక్టివిటీ ఇస్తాం

ఎల్‌జి యూనిట్ నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం,ఇక్కడ అనుబంధ యూనిట్లతో పాటు ఎల్జీ సిటీ నిర్మించండి. రాబోయే నాలుగేళ్లలో శ్రీ సిటీకి తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంతో డైరెక్ట్ కనెక్టివిటీ కల్పిస్తాం.ఒక ప్రతిష్టాత్మకమైన యూనిట్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకున్న ఎల్‌జి ఎలక్ట్రానిక్స్‌కు ధన్యవాదాలు. ఎల్‌జి ఫ్యాక్టరీ.. యువ ఇంజనీర్లు, ఆశావహ సాంకేతిక నిపుణులు, వ్యవస్థాపకులకు కలల కర్మాగారంగా మారబోతోంది. మనం కలసికట్టుగా యంత్రాలు ఏర్పాటు చేసుకోవడం, ఉత్పత్తులను సాధించడమేగాక అవకాశాలను నిర్మించుకుందామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

### సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు

**–కొరియా రాయబారి**

భారత్‌లో కొరియా రాయబారి లీ సియాంగ్ హూ మాట్లాడుతూ... గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో ఆంధ్రప్రదేశ్లో తమ దేశానికి చెందిన కియా కంపెనీ ఏర్పాటైందని, ఇప్పుడు ఎల్‌జి వస్తోందన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు అన్నివిధాల సహాయ, సహకారాలు అందిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ హాంగ్ జు జియోన్, భారత్‌లో కొరియన్ రిపబ్లిక్ రాయబారి లీ సియాంగ్ హెూ, ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ హెూం సొల్యూషన్స్ సీఈఓ జేచియోల్ లియు, ఎకో సొల్యూషన్స్ సిఈఓ జే సంగ్ లీ, ఏపీ సీడాప్ చైర్మన్ దీపక్ రెడ్డి, జిల్లాపరిషత్ చైర్మన్ జి. శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు బొజ్జల సుధీర్ రెడ్డి, గాలి భాను ప్రకాష్, పులివర్తి నాని, కోనేటి ఆదిమూలం, ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్ సెక్రటరీ కాటంనేని భాస్కర్, కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఏపీఐఐసి వైస్ చైర్మన్ అభిషిక్త్ కిషోర్, కాన్సులేట్ జనరల్ (ఏపీ, తెలంగాణా) చుక్కపల్లి సురేష్, తదితరులు పాల్గొన్నారు.



# భూమి పూజ వేళ ఎల్జీ సంస్కారం

- సంప్రదాయం గుర్తుచేసిన లోకేష్
- సంస్కారం పాటించిన కొరియన్లు
- బూట్లు తీసి భూమి పూజలో పాల్గొనాలని కోరిన మంత్రి లోకేష్
- బూట్లు విడిచి శాస్త్రోక్తంగా భూమి పూజలో పాల్గొన్న ఎల్జీ ప్రతినిధులు







తిరుపతి (చైతన్యరథం): శ్రీ సిటీలో రూ.5000 కోట్లకు పైగా పెట్టుబడితో ఎల్జీ ఎలక్ట్రానిక్స్ నెలకొల్పనున్న సంస్థకు భూమి పూజ కార్యక్రమంలో గొప్ప సంస్కారానికి శ్రీకారం చుట్టారు కొరియన్లు. భారతదేశంలో పూజ సంప్రదాయాన్ని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ గుర్తుచేయగా, అత్యంత భక్తిశ్రద్ధలతో సంప్రదాయాన్ని పాటిస్తూ కొరియన్లు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఐదేళ్లలో లక్షలాది ఉద్యోగాల కల్పన లక్ష్యంగా అడుగులు ముందుకేస్తున్న మంత్రి నారా లోకేష్ ఎల్జీ ఎలక్ట్రానిక్స్‌ను శ్రీ సిటీకి తీసుకొచ్చారు. ఎల్జీ ఈ ప్లాంట్ ద్వారా 2000 ఉద్యోగాలు కల్పించనుంది. పూర్తిస్థాయిలో ప్లాంట్ ఉత్పత్తి ప్రారంభమైతే, దేశంలో 70 శాతం ఏసీలు ఏపీ నుంచి సరఫరా కానున్నాయి.

అద్భుత ప్రయోజనాలు కలిగే ఎల్జీ ఎలక్ట్రానిక్స్ భూమి పూజ కూడా సంస్థ ప్రతినిధుల సంస్కారానికి ప్రతీకగా నిలిచింది. ఎల్జీ ప్రతినిధులు షూలతో పూజా కార్యక్రమం వద్దకు వచ్చారు. దీంతో బూట్లు తొలగించి పూజా కార్యక్రమంలో పాల్గొనాలని మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు. హిందూ సంప్రదాయాన్ని గౌరవిస్తూ, ప్రతినిధులందరూ తమ బూట్లను విడిచిపెట్టి.. నేలపై కూర్చొని కొబ్బరికాయలు కొట్టి భూమి పూజను దిగ్విజయంగా, శాస్త్రోక్తంగా పూర్తి చేశారు.

# అందరికీ అండగా ఉంటాం




- ప్రజల నుంచి వినతులు స్వీకరించి మంత్రి లోకేష్ హామీ
- సత్యవేడులో మంత్రి నారా లోకేష్ 62వ ప్రజాదర్బార్
- ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని భరోసా
- వినతులతో పెద్దఎత్తున తరలివచ్చిన ప్రజలు





సత్యవేడు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వ పాలనలో సామాన్యుల సమస్యల పరిష్కారమే ఏకైక అజెండాగా పనిచేస్తున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్.. తన తిరుపతి జిల్లా సత్యవేడు పర్యటనలో రెండో రోజు గురువారం ఉదయం స్థానిక సంత ప్రాంగణంలో 62వ ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ సమస్యలతో బాధపడుతున్న వారినుంచి అర్జీలు స్వీకరించారు. ప్రతి ఒక్కరిని స్వయంగా కలిసి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని భరోసా ఇచ్చారు. మంత్రి లోకేష్ రాకను పురస్కరించుకుని పెద్దఎత్తున ప్రజలు తరలివచ్చారు.

**నిషేధిత జాబితా నుంచి భూమిని తొలగించండి**

తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలం తలారివెట్టగ్రామంలో తాను2021లో కొనుగోలుచేసిన 2.22 ఎకరాల భూమిని నిషేధితజాబితా అయిన 22-ఏ లిస్ట్‌లో చేర్చారని,విచారించి తనభూములను నిషేధిత జాబితానుంచి తొలగించాలని బుచ్చినాయుడు కండ్రిగకు చెందిన హరిప్రసాద్ నాయుకు..మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు.

పూర్తి అంగవైకల్యంతో బాధపడుతున్న తన 20 ఏళ్ల కుమారుడికి పెన్షన్ మంజూరుచేసి ఆదుకోవాలని సత్యవేడు మండలం అప్పయ్యపాళెం గ్రామానికి చెందిన ఎస్.వెంకటేష్ నాయుడు విజ్ఞప్తి చేశారు. ఆధార్ సమస్యలతో ఇప్పటివరకు పెన్షన్ మంజూరు కాలేదని, అధికారులకు పలుమార్లు విన్నవించినప్పటికీ ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

ప్రభుత్వం తమ కుటుంబానికి మంజూరు చేసిన 5 సెంట్ల ఇంటి స్థలాన్ని కబ్జా చేసేందుకు కొంతమంది ప్రయత్నిస్తున్నారని, వారి బారినుంచి తమ స్థలాన్ని రక్షించడంతో పాటు ఇల్లు నిర్మించుకునేందుకు అనుమతి ఇవ్వాలని తిరుపతి జిల్లా సత్యవేడు మండలం మదనంబేడుకు చెందిన సీహెచ్ శాంతి విన్నవించారు.

ఇంజనీరింగ్ చదివిన తన కుమారుడికి ఉద్యోగ అవకాశం కల్పించి ఆదుకోవాలని సత్యవేడు నియోజకవర్గం నారాయణవనానికి చెందిన ఎన్.భాస్కరన్ విజ్ఞప్తి చేశారు.

తమ గ్రామంలో అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్డు నిర్మాణాన్ని పూర్తిచేయాలని సత్యవేడు నియోజకవర్గం ఎరికంబట్టు గ్రామానికి చెందిన టి.దామోదరంరెడ్డి విజ్ఞప్తి చేశారు. కంకర వేసి రోడ్డు పనులు మధ్యలో నిలిపివేయడంతో గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

గతేడాది తన భర్త మరణించాడని, కుటుంబ పోషణ కోసం వితంతు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని సత్యవేడు నియోజకవర్గం రాళ్లకుప్పం గ్రామానికి చెందిన జి.నాగభూషణమ్మ విజ్ఞప్తి చేశారు.

ఉద్యోగం పేరుతో తనవద్ద ఈ.గోపాలకృష్ణ, ఈ.ధనశేఖర్ రూ.3లక్షలు వసూలు చేసి మోసం చేశారని, విచారించి తగిన న్యాయం చేయాలని సత్యవేడుకు చెందిన కె.వెంకటేశులు విజ్ఞప్తి చేశారు. ఆయా సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.












# మీ ప్రతిభ అద్భుతం

- ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మంత్రి లోకేష్ అభినందనలు
- లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్న నలుగురు విద్యార్థులు
- భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని మంత్రి లోకేష్ ప్రశంసలు

సత్యవేడు (చైతన్యరథం): తమ అద్భుత ప్రతిభతో లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించిన నలుగురు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అభినందించారు.

సత్యవేడులో గురువారం ఉదయం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులు.. మంత్రి నారా లోకేష్‌ను కలిశారు. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం మంగళపల్లి జడ్పీ హైస్కూల్ కు చెందిన హేమ, పునీత్ సాయి, లహరి, రేవతి అనే విద్యార్థులు "పై (జూ)" వాల్యూను ఒక్కొక్కరు 1000 డెసిమెల్స్‌ను చూడకుండా చెప్పి లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లోకి ఎక్కారు. విద్యార్థుల ప్రతిభను ఈ సందర్భంగా మెచ్చుకున్న మంత్రి లోకేష్.. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.




# వందేమాతరం మన నినాదం

## అదే మన సోషల్ మీడియా ఖాతాల డీపీ

### - మంత్రి లోకేష్ పిలుపు

అమరావతి (చైతన్యరథం): మన దేశానికి వ్యతిరేకంగా పాకిస్థాన్ అనేక కుటిల పన్నాగాలు పన్నుతున్న వేళ భారతీయులందరం ఒకటే అని చాటి చెప్పేందుకు 'వందే మాతరం' అంటూ నినదించి, దానినే మన సోషల్ మీడియా ఖాతాల డీపీగా పెట్టుకోవాలని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ పిలుపు ఇచ్చారు. పాక్ ఉగ్రమూకలు, ఆ దేశ సైన్యం ఇంకా నరమేధం సృష్టిస్తూనే ఉన్న నేపథ్యంలో మనమంతా నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని భారత ప్రభుత్వానికి మద్దతుగా నిలబడాలన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో మంత్రి లోకేష్ పోస్ట్ చేశారు.

దేశ ప్రజలందరికీ నా విజ్ఞప్తి! భారతదేశ సమగ్రతను దెబ్బతీయాలని శత్రుదేశం కుట్రలు పన్నుతున్న వేళ... మనందరం కలిసికట్టుగా భారత ప్రభుత్వానికి అండగా నిలవాల్సిన అవసరం ఉంది. ఇందుకు సంకేతంగా మీ ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ తదితర సోషల్ మీడియా అకౌంట్లలో ఈ డీపీని పెట్టుకోండి.. వందేమాతరమంటూ నినదించండి అంటూ వందేమాతరం పోస్టర్‌ను ఎక్స్‌లో మంత్రి లోకేష్ షేర్ చేశారు.

# ఉత్తరాఖండ్‌లో కూలిన హెలికాప్టర్

### - మృతుల్లో టీడీపీ ఎంపీ సోదరి, మొత్తం ఆరుగురు మృతి

గంగోత్రి: ఉత్తరాఖండ్‌లో జరిగిన ఘోర హెలికాప్టర్ ప్రమాదంలో ఆరుగురు మృతి చెందారు. వీరిలో ఇద్దరు ఏపీ వాసులు ఉన్నారు. అనంతపురం ఎంపీ లక్ష్మీనారాయణ సోదరి వేదవతితో పాటు విజయారెడ్డి అనే మహిళ ఈ ప్రమాదంలో మృతిచెందినట్లు అధికారులు నిర్ధారించారు. వేదవతి భర్త భాస్కర్ గాయాలతో బయటపడ్డారు. దీంతో ఆయనను చికిత్స నిమిత్తం రుషికేశ్ ఎయిమ్స్‌కు తరలించారు. గురువారం ఉదయం పర్యాటకులతో వెళ్తున్న ఓ ప్రైవేటు హెలికాప్టర్ కుప్పకూలిపోయింది.. ఉత్తరకాశీలో గంగోత్రి వైపు వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాద సమయంలో హెలికాప్టర్లో ఏడుగురు ప్రయాణికులు ఉన్నారు.

# కౌలు రైతు సంక్షేమానికి కొత్త చట్టం

## -సీఎం చంద్రబాబుకు సీపీఐ నేతల విజ్ఞప్తి



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో కౌలు రైతుల సంక్షేమానికి సమగ్రమైన నూతన కౌలుచట్టాన్ని తేవాలని సీపీఐ నేతలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు సీఎం చంద్రబాబును సచివాలయంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, ఆ పార్టీ నేతలు జల్లి విల్సన్, ముప్పాళ్ల నాగేశ్వరరావు కలిసి పలు సమస్యలపై వినతి పత్రం అందించారు. రాష్ట్రంలో అకాల వర్షాలకు తడిసి రంగుమారిన ధాన్యాన్ని మద్దతు ధర ప్రకారమే కొనుగోలు చేయాలని, వర్షాలకు దెబ్బతిన్న ఉద్యాన పంటలకు అందించే పరిహారాన్ని పెంచాలని కోరారు. ప్రభుత్వం త్వరలో ప్రవేశపెట్టే అన్నదాత పథకాన్ని సొంతభూమి లేని కౌలు రైతులకు కూడా వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలకు సేవలందిస్తున్న ఆర్డీటీకి విదేశాల నుంచి వచ్చే నిధుల వినియోగానికి సంబంధించిన ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్‌ను కేంద్రం నిలిపేసిందని, దీని పునరుద్ధరణకు చొరవ తీసుకోవాలని కోరారు. సీపీఐ నేతలు తన దృష్టికి తీసుకొచ్చిన అంశాలపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. ఆర్డీటీ అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# పకడ్బందీగా 'కుట్టు శిక్షణ'

- మహిళలకు ఆర్థిక భరోసా కల్పించాలన్నదే లక్ష్యం
- శిక్షణా కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు తప్పనిసరి
- విమర్శలకు తావివ్వకుండా కేంద్రాల నిర్వహణ
- కుట్టు శిక్షణా పథకం విజయవంతం బాధ్యత ఈడీలదే
- తరుచూ శిక్షణా కేంద్రాలు సందర్శించాల్సిందే
- వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి సవిత



అమరావతి(చైతన్యరథం): మహిళలకు ఆర్థిక భరోసా కల్పించాలన్న సదుద్దేశంతో ప్రారంభించిన కుట్టు శిక్షణ కేంద్రాలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్ సవిత స్పష్టంచేశారు. శిక్షణా కేంద్రాలను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు (ఈడీలు) తరుచూ సందర్శించాలని ఆదేశించారు. వంద శాతం మేర లబ్ధిదారులు శిక్షణకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్ మల్లికార్జునతో కలిసి రాష్ట్ర సచివాలయం నుండి ఈడీలు, జిల్లా బీసీ సంక్షేమశాఖాధికారులతో గురువారం మంత్రి సవిత వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ముందుగా డైరెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ, 175నియోజకవర్గాల్లో 745 శిక్షణా కేంద్రాలు ప్రారంభమయ్యామన్నారు. త్వరలో మరిన్ని కేంద్రాలు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయా శిక్షణా కేంద్రాల్లో తీసుకున్న చర్యలు, హాజరు గురించి మంత్రి సవిత అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. ప్రతి ఇంటి నుంచి ఓ మహిళను పారిశ్రామిక వేత్తగా చేయాలన్న సంకల్పంతో సీఎం చంద్రబాబు పని చేస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1,02,832 మంది మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ అందజేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ అందజేయడంతోపాటు కుట్టుమిషన్ కూడా ఉచితంగా అందజేస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు ఆశయసాధనలో భాగంగా ఈడీలు, ఇతర బీసీ సంక్షేమ శాఖాధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. కుట్టు శిక్షణా కేంద్రాల నిర్వహణతోపాటు శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ఈడీలదే కీలక పాత్ర అని మంత్రి సవిత స్పష్టంచేశారు. ఈడీలు ప్రతిరోజూ కేంద్రాలను సందర్శించాలని,ఇందుకు సంబంధించిన ఫొటోలను ఎండీ కార్యాలయ వాట్సాప్ గ్రూప్‌నకు పంపాలని మంత్రి సవిత ఆదేశించారు. ప్రతి వారం కేంద్రాల ప్రగతి నివేదికను డైరెక్టర్‌కు, జిల్లా కలెక్టర్లకు అందజేయాలన్నారు.

### విమర్శలకు తావివ్వొద్దు...

లబ్ధిదారులు వంద శాతం మేర శిక్షణ తరగతులకు హాజరయ్యేలా నిర్వహకులు చర్యలు తీసుకోవాలని మంత్రి సవిత స్పష్టం చేశారు. లబ్ధిదారుల హాజరును ఈడీలే ధ్రువీకరించాల్సి ఉంటుందన్నారు. ముఖ్యంగా కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యమివ్వాలన్నారు. కుట్టు శిక్షణా కార్యక్రమాన్ని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, ఎటువంటి ఆరోపణలకు తావివ్వకుండా శిక్షణా కేంద్రాలు నిర్వహించాలని మంత్రి సవిత స్పష్టంచేశారు. శిక్షణ పొందుతున్న లబ్ధిదారుల అభిప్రాయాలను వీడియోలుగా రూపొందించి, సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. ప్రభుత్వం వినియోగించే ప్రతి రూపాయి సద్వినియోగం చేసే బాధ్యత ఈడీలు, ఇతర బీసీ సంక్షేమ శాఖాధికారులదేనన్నారు. బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ మాట్లాడుతూ, శిక్షణకు అవసరమయ్యే కుట్టు మిషన్లు, కత్తెర్లు, వివిధ రకాల డిజైన్లు శిక్షణా కేంద్రాల్లో ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల ఈడీలు, అన్ని జిల్లాల బీసీ సంక్షేమ శాఖాధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

# ఆదర్శ రైతు మంత్రి రామానాయుడు

- దాళ్వా సాగులో ఎకరానికి 65 బస్తాల అధిక దిగుబడులు
- సొంత పొలంలో స్వయంగా సాగు చేసి సాధించిన ఫలితం





పాలకొల్లు (చైతన్యరథం): రైతు బిడ్డగా వ్యవసాయం గురించి, రైతుల కష్టాల గురించి తెలిసిన మంత్రి రామానాయుడు స్వయంగా ఆదర్శ రైతుగా నిలిచారు. ఆయన సొంత పొలంలో దాళ్వా వరి సాగులో ఎకరానికి 65 బస్తాలు అధిక దిగుబడులు సాధించారు. అతి తక్కువ పెట్టుబడులతో యాజమాన్య పద్ధతులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలతో అధిక దిగుబడులు సాధించినట్లు పాలకొల్లు వ్యవసాయ సహాయ సంచాలకురాలు అద్దాల పార్వతి, పాలకొల్లు మండల వ్యవసాయ అధికారి కే.రాజశేఖర్ తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు వ్యవసాయ సహాయ సంచాలకుల కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు. పాలకొల్లు మండలం ఆగర్తిపాలెం గ్రామంలో మంత్రి రామానాయుడు తన ఆరు ఎకరాల పొలంలో పీఆర్ 126సన్న రకం (గ్రేడ్ ఏ) వరి సాగు చేశారు. ఎకరానికి 65 బస్తాలు చొప్పున ఆరెకరాల్లో 390బస్తాలు దిగుబడి సాధించారు.అతి తక్కువ పెట్టుబడులతో అధిక లాభాలు పొందారు. ఆయన ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సమస్యలను తీర్చడంలోనూ, మరోపక్క కీలకమైన జలవనరుల శాఖ మంత్రిగా ఎంత తీరికలేకుండా ఒత్తిడితో ఉన్నప్పటికీ నియోజకవర్గంలో ఉండే రోజుల్లో కొద్దిపాటి సమయం దొరికినప్పుడల్లా పొలం వెళ్లి స్వయంగా వ్యవసాయ పనులు చేశారు. నాట్లు వేయడం దగ్గర నుంచి కలుపు తీయడం,ఎరువులు వేయడం, పురుగు మందులు చల్లడం ఇలా ప్రతి పనిలోనూ వ్యవసాయ కూలీలతో కలిసి మమేకమయ్యేవారు. పంటకు కావలసిన యాజమాన్య పద్ధతులు, వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా సస్య సంరక్షణ చర్యలు తీసుకోవడం వంటివి చేశారు. ఎక్కడ పోల్లు గింజలు లేకుండా ముందు నుంచి జాగ్రత్తలు తీసుకున్నారు. సకాలంలో నారు పోసి నాట్లు వేయడం, ఎరువులు, నీటి యాజమాన్య పద్ధతులు, పురుగులు, తెగుళ్ల నివారణ చర్యలు, నీటి ఎద్దడి లేకుండా ఎప్పటికప్పుడు మురుగునీరు బయటికి తీసి పిలక దశలో చేనును ఆరబెట్టడం ద్వారా పైరు, వేర్లకు గాలి వెలుతురు బాగా తగలడం, అధికంగా పిలకలు మొలవడం వంటివి అధిక దిగుబడులకు సాధ్యమైంది. మరీ ముఖ్యంగా వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సూచనలు, సలహాలను ఎప్పటికప్పుడు పాటిస్తూ అధిక దిగుబడులతో మంచి ఫలితాలు సాధించారు. ప్రతి రైతు ఈ విధంగా వ్యవసాయంలో ప్రత్యేకమైన శ్రద్ధను కనపరిస్తే మంచి దిగుబడులు పొందవచ్చునని ఏడీఈ పార్వతి, ఏడీ రాజశేఖర్ తెలిపారు. ఆదర్శ రైతుగా నిలిచిన మంత్రి రామానాయుడిని వ్యవసాయ శాఖ తరపున ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు చెప్పారు.

## విద్యార్థుల ఆరోగ్యం, సంరక్షణ బాధ్యతా ఉపాధ్యాయులదే

- ప్రతి పాఠశాలలో మెరుగ్గా పారిశుద్ధ్యం, పరిశుభ్రత
- గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో 100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యం
- పేదింటి బిడ్డలు డాక్టర్లు, ఇంజనీర్లు అవ్వాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యం
- పేద పిల్లల బంగారు భవిష్యత్తుకు ఉపాధ్యాయులు, సిబ్బంది కష్టపడి పని చేయాలి
- వర్క్‌షాప్‌లో మంత్రి డోలా స్పష్టీకరణ




అమరావతి (చైతన్యరథం): విద్యతో పాటు విద్యార్థుల ఆరోగ్యం, సంరక్షణ కూడా ఉపాధ్యాయుల బాధ్యత అని, పేద పిల్లల బంగారు భవిష్యత్తుకు ఉపాధ్యాయులు, సిబ్బంది కష్టపడి పనిచేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. గురువారం అమరావతిలోని విట్ యూనివర్సిటీలో గురుకులాల డీసీవోలు, ప్రిన్సిపాళ్లకు గురు మిత్ర యాప్, విద్యార్థులకు విద్య ఆరోగ్యం, సంరక్షణపై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్‌కి ముఖ్య అతిథిగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి హాజరయ్యారు. గురు మిత్ర యాప్‌లో సీబీఎస్ఈ సిలబస్, విద్యార్థుల పాఠ్యాంశాలు రూపొందించారని, ఇవి విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటాయని APSWREIS (ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్‌ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ) కార్యదర్శి వి.ప్రసన్న వెంకటేశ్ మంత్రికి తెలిపారు. ప్రత్యేకంగా ఓ వెబ్‌సైట్ రూపొందించి అందులో విద్యార్థుల నెలవారి పరీక్ష ఫలితాలు, విద్యార్థుల హెల్త్ ప్రొఫైల్ అప్‌లోడ్ చేసి పర్యవేక్షణ చేసేలా ప్రణాళిక రూపొందిం చినట్టు మంత్రికి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి డోలా మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం వచ్చాక సాంఘిక సంక్షేమ శాఖలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామన్నారు. విద్యతో పాటు విద్యార్థుల ఆరోగ్యం, సంరక్షణ ఉపాధ్యాయుల బాధ్యత అన్నారు. విద్యార్థులను నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలి. పది, ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గతంలో ఎన్నడూ లేని విధంగా నగదు పురస్కారాలు అందజేసి వారిని మరింత ప్రోత్సహిస్తున్నాం. వచ్చే ఏడాది గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో 100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా సిబ్బంది పనిచేయాలి. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఫలితాలు రావాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యం. ప్రతి పాఠశాలలో పారిశుధ్యం, పరిశుభ్రత మెరుగ్గా ఉండాలి. పారిశుద్ధ్య నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యలు తప్పవు. ప్రిన్సిపాళ్లు, వార్డెన్లు ప్రతిరోజు మరుగుదొడ్లు పరిశీలించాలి. పాఠశాలల్లో పేరెంట్స్ మీటింగ్‌కి హాస్టల్ వార్డెన్లు తప్పనిసరిగా హాజరవ్వాలి. విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ కోసం ప్రతి వారం ఒక పీరియడ్ బోధించాలి. ప్రతిరోజు ఉదయం ప్రేయర్‌లో వార్తాపత్రికల్లో వచ్చే దేశ, రాష్ట్ర, జిల్లా స్థాయి ముఖ్య అంశాలను విద్యార్థులకు తెలియపరచాలి. విద్యార్థినుల ఆరోగ్యం పట్ల టీచర్లు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలి. విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం. విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరం నుంచి కాస్మోటిక్ కిట్స్, నైట్ డ్రెస్ అందజేస్తాం. గురుకులాలు, వసతి గృహాల్లో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నిధులతో అదనంగా మరుగుదొడ్లు నిర్మించాం. ఉచిత నీట్ కోచింగ్ సెంటర్లు 10కి పెంచుతున్నాం. పేదింటి బిడ్డలు డాక్టర్లు, ఇంజనీర్లు అవ్వాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యం. పేద పిల్లల బంగారు భవిష్యత్తుకు ఉపాధ్యాయులు, సిబ్బంది కష్టపడి పని చేయాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఎం.ఎం. నాయక్, డిప్యూటీ డైరెక్టర్ లావణ్య వేణి, విట్ యూనివర్సిటీ వైస్ చాన్సులర్, APSWREIS అదనపు కార్యదర్శి సునీల్ రాజ్ కుమార్, అన్ని జిల్లాల డీసీవోలు, ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

## సీఎం భద్రతకు పటిష్ఠ చర్యలు

### అధికారులకు డీజీపీ ఆదేశాలు

అమరావతి(చైతన్య రథం): 'ఆపరేషన్ సిందూర్' తర్వాత ఏపీలోని వివిధ ప్రాంతాల్లో చేపట్టిన భద్రతా చర్యలు, ప్రజలు, సంస్థల రక్షణ, వీఐపీల భద్రతపై రాష్ట్ర ఉన్నతాధికారులు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రస్తుత పరిస్థితులు, తీసుకోవాల్సిన చర్యలపై డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా, ఇంటెలిజెన్స్ చీఫ్ మహేశ్ చంద్రతోపాటు ఉన్నతాధికారులు చర్చించారు. ఇందులో భాగంగా సీఎం చంద్రబాబు భద్రత విషయంలో పటిష్ట చర్యలు తీసుకోవాలని ఇంటెలిజెన్స్ అండ్ సెక్యూరిటీ వింగ్ అధికారులను డీజీపీ ఆదేశించారు. సెక్యూరిటీ ప్రొటోకాల్స్ పూర్తిస్థాయిలో అమలుచేయాలని, ఎక్కడా రాజీపడవద్దని అధికారులకు సూచించారు. జనసమూహంలోకి సీఎం వెళ్తున్న సమయంలో పాటించాల్సిన నిబంధనలు, ప్రత్యేక ఏర్పాట్లపై దృష్టిపెట్టాలని జిల్లా ఎస్పీలకు ఆదేశాలు జారీచేశారు. భద్రతా చర్యల విషయాన్ని ఉన్నతాధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. సామాన్య ప్రజలు, కార్యకర్తలకు ఇబ్బంది కలగకుండా అవసరమైనమేర భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు సీఎం సూచించారు.

## జమ్ముపై పాక్ దాడులు

### - తిప్పికొట్టిన భారత్ దళాలు

జమ్ము:'ఆపరేషన్ సిందూర్' విజయవంతం కావటంతో తట్టుకోలేకపోతున్న పాకిస్థాన్ అక్కసుతో, ఉక్రోషంతో దుందుడుకు కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. భారత్ మెరుపు దాడులతో బిక్కచచ్చిన పాకిస్థాన్.. తన ఉనికిని చాటుకొనేందుకు ప్రయత్నిస్తోంది. బుధవారం రాత్రి భారత సైనికస్థావరాలను లక్ష్యంగా చేసుకుని డ్రోన్లు, క్షిపణిదాడులకు తెగబడి విఫలమైన పాకిస్థాన్.. గురువారం రాత్రి జమ్మూలక్ష్యంగా దాడులకు దిగింది.. జమ్మూ ఎయిర్‌పోర్టు సమీపంలో పాకిస్థాన్ ఆత్మాహుతి డ్రోన్ దాడులకు పాల్పడినట్లు సమాచారం. సర్వసన్నద్ధంగా ఉన్న భారత సైన్యం పాక్ దాడుల్ని తిప్పికొట్టింది.ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థలతో పాక్ డ్రోన్ దాడులను నిర్వీర్యంచేస్తోంది. జమ్మూ యూనివర్సిటీకి సమీపంలో రెండు డ్రోన్లను ధ్వంసం చేసినట్లు సమాచారం. మొత్తంగా ఎనిమిది డ్రోన్లను నిర్వీర్యం చేసినట్లు తెలిసింది. ముందు జాగ్రత్తగా అఖ్నూర్, కిష్త్వార్, సాంబా సెక్టార్లో అధికారులు పూర్తిగా విద్యుత్ సరఫరా నిలిపివేశారు. జమ్మూ జిల్లావ్యాప్తంగా సైరన్లు మోగిస్తున్నారు. ప్రజలంతా ఇళ్లలోనే ఉండాలని సైన్యం హెచ్చరికలు జారీచేసింది. మరో వైపు సాంబా జిల్లాలో పాక్ రేంజర్లు కాల్పులకు తెగబడుతున్నారు.

#### జమ్మూకశ్మీర్, పంజాబ్లో హైఅలర్ట్..

భారత్-పాక్ తాజాగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల వేళ జైషే మహ్మద్, లష్కరే తొయ్యిబా ఉగ్రసంస్థలు భద్రతా దళాలపై ఆత్మాహుతి దాడులకు పాల్పడవచ్చని నిఘావర్గాలు అంచనా వేశాయి. దీంతో జమ్మూకశ్మీర్, పంజాబ్ రాష్ట్రాల్లో హైఅలర్ట్ జారీ చేశారు. దీంతో ఆయా రాష్ట్రాల్లోని ఆలయాలు, నీటి ప్రాజెక్టుల వద్ద భద్రత కట్టుదిట్టం చేశారు.

#### కరెంట్ నిలిపివేత

పంజాబ్లోని గుర్‌దాస్‌పూర్‌జిల్లాలో రాత్రి పూట విద్యుత్ నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. జిల్లావ్యాప్తంగా రాత్రి 9గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 5గంటల వరకు పూర్తిగా కరెంటు నిలిపివేయాలి. ఆసుపత్రులు, సెంట్రల్ జైళ్లకు వీటి నుంచి మినహాయింపు ఉంది. అయినప్పటికీ నిర్దేశించిన సమయంలో జైలు, ఆసుపత్రుల కిటికీలు మాత్రం కచ్చితంగా మూసి ఉంచాలి. అత్యవసర పరిస్థితులు ఎదుర్కోవడంలో భాగంగా ప్రభుత్వం ఈచర్యలు తీసుకుంది. తదుపరి ఆదేశాలు వచ్చేవరకు ఇవి అమల్లో ఉంటాయని ప్రభుత్వం ప్రకటనలో పేర్కొంది. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే ఎదుర్కొనేందుకు వీలుగా ఈ చర్యలు తీసుకున్నట్లు సమాచారం.

# హెరిటేజ్‌పై తప్పుడు కథనాలను నమ్మవద్దు

- వినియోగదారుల ఆహారభద్రతే మా ధ్యేయం
- ఎఫ్‌ఎస్‌ఎస్ఏఐ నిబంధనల మేరకే ప్యాకింగ్
- గడువు తీరిన పాల ఉత్పత్తుల విక్రయంపై వివరణ
- కొందరు దుకాణదారుల పొరపాట్లతోనే సమస్య
- ఎఫ్‌ఎస్‌ఎస్ఏఐ అధికారుల తనిఖీలోనూ వెల్లడి

అమరావతి (చైతన్యరథం): ఒడిశాలోని జైపూర్‌లోని రెండు కిరాణా దుకాణాలలో 'కాలపరిమితి' ముగిసిన పాల ఉత్పత్తులు అమ్ముడవుతున్నట్లు ఇటీవల వచ్చిన వార్తలపై హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ వివరణ ఇచ్చింది. బాధ్యతాయుతమైన సంస్థగా హెరిటేజ్ ఫుడ్స్ ఎఫ్ఎస్ఎస్ఏఐ మార్గదర్శకాలు, నిబంధనలు ఖచ్చితంగా పాటించేలా ఎప్పుడూ ముందుంటుంది. ఉత్పత్తి, ప్రొడక్షన్ ప్రకియ అంతా మా ప్రాంగణంలో తయారు చేయబడిన, ప్యాక్ చేయబడిన ప్రతి ప్యాక్ ఎఫ్ఎస్ఎస్ఏఐ మార్గదర్శకాలకు 100% అనుగుణంగా ఉండేలా పలు నాణ్యతా తనిఖీలు నిర్వహించబడతాయి. మా అన్ని ప్లాంట్లు ఐఎస్‌వో సర్టిఫికెట్ పొందాయని, ఆడిటర్లు నిర్దేశించబడిన కఠినమైన నాణ్యతా నిబంధనల ఆధా రంగా క్రమం తప్పకుండా ఆడిట్ జరుగుతుందని గమనించాలి. ఒడిశాలోని జైపూర్‌లో ఎఫ్ఎస్ఎస్ఏఐ అధికారులు ఇటీవల జరిపిన తనిఖీలో 'కాలపరిమితి' ముగిసిన ఉత్పత్తు లలో ఒక దానిని కొనుగోలు చేసిన వినియోగదారు నుంచి వచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఈ తనిఖీ జరిగింది. ఆ సమయంలో రెండు కిరాణా దుకాణాలలో చిల్లర్స్ (స్టోరేజ్ చిల్ల ర్స్) అపరిశుభ్రంగా ఉన్నాయని అధికారులు గమనించారు. హెరిటేజ్ పెరుగు ప్యాకెట్‌పై స్పష్టంగా లేబులింగ్ ఉన్నప్పటికీ వాటి 'కాలపరిమితి' ముగిసిన తర్వాత అమ్ముడవడం జరిగింది. తనిఖీ తర్వాత ఎఫ్ఎస్ఎస్ఏఐ బృందం నిబంధనలకు అనుగుణంగా కిరాణా దుకాణదారులపై అవసరమైన చర్యలు తీసుకుంది. కొందరు కిరాణా దుకాణదారులు సురక్షిత నిల్వ నిబంధనలు పాటించడంలో విఫలమై, గడువు ముగిసిన ఉత్పత్తులను విక్రయించడం వల్ల సమస్య ఉత్పన్నమైనట్లు గుర్తించినట్లు అధికారులు స్పష్టం చేశారు అటువంటి కిరాణాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎఫ్ఎస్ఎస్ఏఐ అధి కారులు చెప్పారు. మా వంతుగా, బాధ్యతాయుతమైన సంస్థగా, ఈ విషయాన్ని వివరంగా పరిశీలించడానికి మా సిబ్బందితో ఒక బృందాన్ని ఏర్పాటు చేశాం. వినియోగదారుల ఆహార భద్రతా దృష్ట్యా ఏదైనా కిరాణా దుకాణంలో జరిగే పొరపాట్లను నివారించడానికి మేము మార్కెట్‌లో ఆకస్మిక తనిఖీలు కూడా నిర్వహిస్తాం. హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్‌కు చెడు పేరు తీసుకురావాలనే దురుద్దేశంతో మీడియాలో ప్రచారం అవుతున్న పై సంఘ టనకు సంబంధించి కొన్ని నకిలీ వార్తలను కూడా మేము అందరి దృష్టికి తీసుకు రావా లనుకుంటున్నాం. ఈ కేసు ఒడిశాలోని జైపూర్‌లో జరిగిన ఒక అరుదైన సంఘట న. వినియోగదారులు అలాంటి నకిలీ కథనాలను నమ్మవద్దని మేము కోరుతున్నాం. గడువు ముగిసిన ఉత్పత్తులను కొనగోలు చేయకుండా వినియోగదారులు పూర్తి జాగ్రత్త వహిం చాలని మేము కోరుకుంటున్నాం. గడువు ముగిసిన లేదా దెబ్బతిన్న ఉత్పత్తులను(చిరిగిన ప్యాక్‌లు, ఉబ్బిన ప్యాక్‌లు) చూసిన యెడల వినియో గదారులు హెరిటేజ్ ఫుడ్స్ కస్టమర్ కేర్‌తో పాటు వారి స్థానిక మునిసిపాలిటీ, ఆరోగ్య శాఖ లేదా ప్రాంతీయ ఎఫ్ఎస్ఎస్ఏఐ ఆఫీసుకు వెంటనే తెలియచేయాలని సవినయంగా కోరుతున్నాం. హెరిటేజ్ ఫుడ్స్‌లో ఉత్పత్తుల నాణ్యత, ఆహార భద్రత, వినియోగదారుల శ్రేయస్సు కోసం మేము కట్టుబడి ఉన్నాం. ఇది మాకు అత్యంత పవిత్రమైన బాధ్యతగా భావిస్తున్నాం. ఎఫ్ఎస్ఎస్ఏఐ నిబంధనల అమలుకు మేము సంపూర్ణ మద్దతు ఇస్తున్నాం. అంతేకాకుండా అటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా నిరోధించడానికి మేము మా పంపిణీ వ్యవస్థతో చురుకుగా పనిచేస్తున్నాం. వినియోగదారుని సంతృప్తి మా ధ్యేయం.

# విద్యుత్ శాఖపై జగన్‌వి తప్పుడు ప్రచారాలు

- వైసీపీ ప్రభుత్వంలో యూనిట్ రూ.9.30కి కొనుగోలు
- ఐదేళ్లలో తొమ్మిదిసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారు
- జగన్‌రెడ్డి పాలనలో రూ.1.29 లక్షల కోట్ల రుణ భారం
- అవినీతి సొమ్ముతో ఏర్పడ్డవే సాక్షి పేపర్, వైసీపీ పార్టీ
- ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు తప్పుడు రాతలు
- యాక్సిస్ ఒప్పందంతో 400 మెగా వాట్ల ఉత్పత్తి
- 9 శాతం జీఎస్టీ రూపంలోనూ ఆదాయం
- రైతులు, యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



తాడేపల్లి (చైతన్యరథం): విద్యుత్ శాఖపై వైసీపీ అధినేత జగన్‌రెడ్డి చేసేవన్నీ తప్పుడు ప్రచారాలని విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో గురువారం ఆయన వైసీపీ ప్రభుత్వ విధానాలు, ఆ పార్టీ నేతల దుష్ప్రచారంపై మండిపడ్డారు. యాక్సిస్, బ్రూక్ ఫీల్డ్ కంపెనీతో కూటమి ప్రభుత్వం చేసుకున్న విద్యుత్ ఒప్పందాలపై అవినీతి సొమ్ముతో ఏర్పాటు చేసిన సాక్షి మీడియాను అడ్డం పెట్టుకుని జగ న్‌రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో సెకీ నుంచి రూ.2.49కి విద్యుత్ కొనుగోలు చేశామనేది పచ్చి అబద్ధమని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. ట్రాన్స్‌మిషన్ లాసెస్, ఇతర ఖర్చులన్నీ కలిపితే రూ.5 పైనే ఖర్చు చేయాల్సి వస్తుందని వివరించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కూటమి ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలపై జగన్ అనవసర రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. అత్యధిక విద్యుత్ వినియోగం జరిగే సమయంలో ఒత్తిడిని తట్టుకునేందుకు, ప్రజలకు నిరంతరాయ విద్యుత్ అందించేందుకు యాక్సిస్ బ్రూక్ ఫీల్డ్ ఒప్పందాలు ఎంతో ఉపయో గపడతా యని స్పష్టం చేశారు. ఈ ఒప్పందాలతో రాయలసీమ ప్రాంతంలో 400 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తితో పాటు రాష్ట్ర యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తా యని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఈ ఒప్పందం ద్వారా పీక్ అవర్స్‌లో కూడా యూనిట్ రూ.4.60కే విద్యుత్ దొరుకుతుందని స్పష్టం చేశారు. జగన్‌రెడ్డి హయాంలో 2022లో రూ.5.12కు నాటి ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటే.. మా ప్రభు త్వం యూనిట్ విద్యుత్‌ను రూ.4.60కి తగ్గించి ఒప్పందం చేసుకున్నామని వివరించారు. 1,700 ఎకరాలను రైతుల నుంచి తీసుకుని వారికి ఏడాదికి రూ.31,000 కౌలు అందిస్తున్నామని అన్నారు. అంతేగాక రాష్ట్రానికి యాక్సిస్ ఎనర్జీ నుంచి 9 శాతం జీఎస్టీ రూపంలో ఆదాయం లభిస్తుందన్నారు. యాక్సిస్ ఎనర్జీ తన పెట్టుబడులను ఏపీలో పెట్టిందని దీని ద్వారా విద్యుత్ కొనుగోళ్లు చేస్తుండటం వల్ల ట్రాన్స్‌మిషన్ లాస్‌లు వం టివి ఉండవని స్పష్టం చేశారు. ఇటువంటి ఒప్పందాల ద్వారా విద్యుత్ ఛార్జీలు తగ్గించి ప్రజలపై భారం లేకుండా చేయాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన అని స్పష్టం చేశారు. పెట్టుబడిదారులను తరిమికొట్టిన చరిత్ర జగన్‌ది అయితే..పెట్టుబడులు ఆహ్వా నించి రాష్ట్రానికి ఆదాయం సమకూరుస్తూ ఉపాధి కల్పిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్ర బాబుదని కొనియాడారు.

**షార్ట్ టైం పవర్ పర్చేజ్ పేరుతో దోపిడీ**

రాష్ట్రం విడిపోయిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని మిగులు విద్యుత్‌గా మార్చారని స్పష్టం చేశారు. మిగులు విద్యుత్ రాష్ట్రంగా వైసీపీకి అప్పగిస్తే.. 2019 - 2024 వరకు ఐదేళ్లు విద్యుత్ రంగాన్ని విధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. షార్ట్ టైం పవర్ పర్చేజ్ పేరుతో ఒక్క సంవత్సరంలోనే రూ.10,000 కోట్లు ఖర్చు చేసి ప్రజల నెత్తిన మోయలేని భారాన్ని మోపారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ చరిత్ర లో ఎప్పుడూ లేని విధంగా ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ హయాంలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచారని గుర్తు చేశారు. గత వైసీపీ ప్రభుత్వం ఎఫ్‌పీపీఏ ఛార్జీల పేరిట వేసిన రూ. 20,000 కోట్ల విద్యుత్ భారం ప్రస్తుతం ప్రజలపై పడిందన్నారు. దీనిని కూడా కూటమి ప్రభుత్వం వేసిందని అసత్య ప్రచారం చేస్తూ బురద జల్లేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. వీటన్నింటిపైనా అసెంబ్లీ సాక్షిగా కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పిందని పేర్కొ న్నారు.

కూటమి హయాంలో ఒక్క రూపాయి విద్యుత్ ఛార్జీ పెంచలేదు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క రూపాయి కూడా విద్యుత్ ఛార్జీ పెంచలేదని స్పష్టం చేశారు. ఇకపై పెంచకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. 2022 నవంబర్‌లో కేవలం సోలార్ విద్యుత్‌ను రూ.5.12 కి యూనిట్ కొనుగోలు చేసేలా వైసీపీ ప్రభుత్వం ఒప్పందం చేసుకుందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇదే ఒప్పందం ద్వారా సోలార్, విండ్, బ్యాటరీ స్టోరేజ్ విద్యుత్‌ను యూనిట్‌కు రూ.4.60కు పీక్ అవర్స్‌లో సరఫరా చేసేలా కొనుగోలు ఒప్పం దం చేసుకున్నామన్నారు. పీక్ అవర్స్‌లో (అత్యధిక వినియోగ సమయం) కూటమి ప్రభు త్వం రూ.4.60కు కొనుగోలు చేస్తున్న యూనిట్‌ను వైసీపీ ప్రభుత్వం రూ.9.30కు కొను గోలు చేసిందని మంత్రి వెల్లడించారు. ఇటువంటి నిర్ణయాలతో ప్రజల నెత్తిన ఐదేళ్లలోనే సుమారు రూ.1.29 లక్షల కోట్ల భారం పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో రాజస్థాన్ సెకీతో చేసుకున్న ఒప్పందంతో డిస్కంలు, ట్రాన్స్‌కో, జెన్‌కోలు సర్వనాశనం అయ్యాయని తెలిపారు.

**అవినీతి సొమ్ముతో ఏర్పడ్డ మీడియాతో దుష్ప్రచారం**

అవినీతి సొమ్ముతో ఏర్పడ్డ సాక్షి మీడియాను అడ్డం పెట్టుకుని జగన్‌రెడ్డి కూటమి ప్రభుత్వంపై అబద్ధాలతో విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ అవినీతి చర్య లు, అనాలోచిన నిర్ణయాలతో తీవ్రంగా నష్టపోయిన విద్యుత్ రంగాన్ని మరలా గాడిన పెట్టేందుకు కూటమి ప్రభుత్వం అన్ని రకాల చర్యలూ చేపడుతుందని వివరించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం చేసే మంచి పనులపై జగన్ అండ్ కో చేసే అసత్య ప్రచా రాలపై ప్రజలు అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో జరిగిన నష్టాన్ని భర్తీ చేసేందుకు అనేక చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఏదేమైనా అత్యధిక విని యోగ సమయంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేసేందుకు, రాష్ట్రంలో రైతులు, యువతకు లబ్ధి కలిగించేందుకు విద్యుత్ ఒప్పందాలు చేసుకుంటున్నట్లు వివరించారు.

# ఏపీ ఎక్సైజ్ పాలసీపై 99శాతం వినియోగదారుల్లో సంతృప్తి

- మంత్రి కొల్లు రవీంద్ర



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర ఆర్థిక ప్రగతి, వినియోగదారుల సంతృప్తికి అనుగుణంగా రాష్ట్రంలో ఎక్సైజ్ శాఖ నడచుకుంటోందని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఎక్సైజ్ పాలసీ అమలు, నూతన ప్రతిపాదనలపై ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయంలో గురువారం మంత్రులు నాదెండ్ల మనోహర్, గొట్టిపాటి రవికుమార్, కొండపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేబినెట్ సబ్ కమిటీ సమావేశమైంది. రాష్ట్రంలో అమలవుతున్న ఎక్సైజ్ పాలసీ, నూతన బార్ పాలసీలపై ఈ సమావేశంలో చర్చించారు. కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన మద్యం పాలసీపై వినియోగదారుల నుండి సానుకూల స్పందన రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గతంతో పోలిస్తే మద్యం నాణ్యతపై వినియోగదారులు సంతృప్తి వ్యక్తం చేశారని పేర్కొన్నారు. అదే సమయంలో పొరుగు రాష్ట్రాలలో అమలులో ఉన్న మైక్రో-బ్రూవరీ విధానాలపై కూడా కమిటీ కూలంకషంగా చర్చించింది. ప్రస్తుతం రాష్ట్రంలో అమలవుతున్న పాలసీ ద్వారా షాపులకు లైసెన్సు పొందిన వారు చట్టం ప్రకారం నడచుకోవాల్సిందేనని, ఉల్లంఘనలకు పాల్పడితే తీవ్రమైన చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశించారు. రాష్ట్ర ప్రగతికి, ఆర్థిక పురోగతికి ఎక్సైజ్ శాఖ కీలకంగా నిలుస్తోందని, నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా మరింతగా మెరుగైన అడుగులు వేయాలని అధికారులకు సబ్ కమిటీ సూచించింది.

రాయచోటిలో కలెక్టర్, ఎస్పీ కార్యాలయాలు

# అన్నమయ్య జిల్లా అభివృద్ధికి నిధులివ్వాలి

## సీఎం చంద్రబాబుకు మంత్రి మండిపల్లి వినతి



అమరావతి(చైతన్యరథం): అన్నమయ్య జిల్లాలో రాయచోటి కేంద్రంగా నూతన కలెక్టర్, ఎస్పీ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని రవాణా, యువజన, క్రీడల మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి గురువారం సీఎం చంద్రబాబుకు వినతిపత్రం అందజేశా రు. అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిని మరింత అభివృద్ధి చేయడానికి జిల్లా స్థాయి ప్రభుత్వ కార్యాలయాల సముదాయాల ఏర్పాటు అత్యవసరమని పేర్కొన్నారు. ఈ మేరకు అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. నూతన కలెక్టర్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయాన్ని రాయచోటిలో త్వరితగతిన ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా శ్రీనివాసపురం వద్ద నిర్మాణంలో ఉన్న రిజ ర్వాయర్ పనులు ఆలస్యం అవుతున్న నేపథ్యంలో హంద్రీ-నీవా సుజల స్రవంతి పథకం కింద రూ.290 కోట్ల నిధులను మంజూరు చేయాలని కోరారు. ఈ రిజర్వాయర్ పూర్త యితే రాయచోటి నియోజకవర్గంలోని అనేక గ్రామాలకు సాగునీరు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. అంతేగాక, రాయచోటి నియోజకవర్గంలో మిగిలిన మున్సిపాలిటీ ల్లో నెలకొన్న సాగునీటి సమస్యపై వివరించి తక్షణ పరిష్కారం కోసం నిధుల కేటా యించాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారంతో వెనుకబడిన రాయచోటి నియోజక వర్గం, నూతన జిల్లా అభివృద్ధికి పునరుజ్జీవనం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఏవియేషన్ రంగంలో పెట్టుబడులు

## ముందుకు వచ్చిన బ్లూజే ఏరో స్పేస్ సంస్థ - మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డిని కలిసిన ప్రతినిధులు



అమరావతి(చైతన్యరథం): సచివాలయంలోని ఆర్అండ్‌బీ శాఖ కార్యాలయంలో పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, రోడ్లు భవనాల మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డిని గురువారం బ్లూజే ఏరో స్పేస్ సంస్థ ఫౌండర్ ఉత్తమ్, కో ఫౌండర్ అమర్ మర్యాదపూర్వ కంగా కలిశారు. ఏవియేషన్ రంగంలో కార్గో, ప్యాసింజర్ ఈవీటోల్స్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ స్థాపనకు రూ.2 వేల కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరి చారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని ఈ సందర్భంగా మంత్రి వారికి వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో నేడు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ఎంతో ఉత్సాహం కనబరుస్తున్నారని పేర్కొన్నారు. ఏవియేషన్ రంగంలో పెట్టుబడు లకు ఏపీ అనుకూలమని వివరించారు.

# మద్యం కుంభకోణంలో రంగంలోకి ఈడీ

## కేసు వివరాలు కోరుతూ సిట్‌కు లేఖ - పీఎంఎల్ఏ చట్టం కింద దర్యాప్తు చేస్తామని వెల్లడి

అమరావతి (చైతన్యరథం): ఏపీ మద్యం కుంభకోణం కేసును దర్యాప్తు చేసేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సిద్ధమవుతోంది. ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ కింద కేసు నమోదుకు రంగం సిద్ధం చేసింది. వేల కోట్ల రూపాయలు అక్రమ మార్గంలో తరలించారనే ఆరోపణలు రావడంతో ఈడీ రంగ ప్రవేశం చేసేందుకు చర్యలు చేపట్టింది. మద్యం కేసుకు సంబందించిన వివరాలను తమకు అందజేయాలని సిట్ చీఫ్, విజయవాడ నగర పోలీస్ కమిషనరుకు ఈడీ లేఖ రాసింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం- 2002 ప్రకారం కేసు దర్యాప్తు చేస్తామని ఈడీ లేఖలో పేర్కొంది. మద్యం కుంభకోణంపై సీఐడి అధికారులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌కి సంబంధించిన వివరాలు ఇవ్వాలని ఈడీ కోరింది. సీఐడి నమోదు చేసిన ఎఫ్ఐఆర్ సర్టిఫైడ్ కాపీ ఇవ్వాలని, ఈ కేసుతో సంబంధం ఉందని ఇప్పటివరకు దర్యాప్తు అధికారులు గుర్తించిన వారి బ్యాంకు ఖాతాలు, ఆస్తుల వివరాలు అందజేయాలని కూడా ఈడీ కోరింది. ఇప్పటివరకు ఈ కేసులో అరెస్ట్ చేసిన నిందితుల వివరాలు, రిమాండ్ రిపోర్టులు తమకు అందజేయాలని కోరింది. ఈ కేసులో ఆరెస్టయిన నిందితులపై అభియోగపత్రం నమోదు చేస్తే వాటి కాపీలను సైతం ఇవ్వాలని లేఖలో కోరింది.

ఏపీలో లిక్కర్ స్కాం బహిరంగంగా జరిగిన దోపిడీ. కేవలం నగదు లావాదేవీలు చేయడం ద్వారా మొత్తం స్కాంను నడిపించారు. అధికారికంగా అమ్మిన మద్యానికి తోడు.. అనధికారికంగా కూడా పెద్ద ఎత్తున అమ్మకాలు నిర్వహించి ఆ సొమ్మును జేబుల్లో వేసుకున్నారు. మద్యం తయారీ, రవాణా, అమ్మకం సహా మొత్తం వైసీపీ నేతల గుప్పిట్లోనే సాగిపోయింది. దానికి ప్రభుత్వం ఆధ్వర్యంలో అనే ముసుగు తగిలించారు. ఈ వ్యవహారంలో సీఐడీ సిట్ చాలా వరకూ వివరాలు సేకరించింది. వరుసగా అరెస్టులు చేస్తోంది. సూత్రధారి దిశగా కేసు దర్యాప్తు వెళుతోన్న సమయంలో ఈడీ రంగంలోకి దిగింది.

మరో వైపు ఈ కేసులో కీలకమైన వ్యక్తులుగా ఉన్న ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, గోవిందప్ప బాలాజీ తమను అరెస్టు చేయకుండా చూడాలని సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఆ పిటిషన్ ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. దీంతో వారి కోసం సిట్ వెదుకుతోంది. వారు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. వారి ఇళ్లల్లో సిట్ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు.

# విశాఖను స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దుతాం

## - శాప్‌చైర్మన్ అనిమిని రవినాయుడు
## - క్రీడాసంఘాలతో సమావేశం




విశాఖపట్నం (చైతన్యరథం): కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్ట ర్ ఎమ్.ఎన్.హరేంద్రప్రసాద్ అధ్యక్షతన క్రీడాసంఘాల ప్రతినిధులతో జరిగిన విస్తృత స్థాయి సమావేశానికి ఏపీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమిని రవినాయుడు, విశాఖ పశ్చి మ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. విశాఖ జిల్లా లో క్రీడల అభివృద్ధికి కృషి చేయాలని క్రీడా సంఘాల ప్రతినిధులకు వారు దిశానిర్దేశం చేయడం జరిగింది. విశాఖను స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు జీవీఎంసీ సహకారంతో శాప్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యాచరణ ప్రణాళికలను రవినాయుడు వివరించారు. అలాగే క్రీడల అభివృద్ధికి స్పోర్ట్స్ అథారిటీ, స్పోర్ట్స్ అసోసియేషన్లు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ శాప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంపుల నిర్వహణకు సంబంధించి జీవీఎంసీతో పాటు వివిధ మండలాల్లో 250 సెంటర్లను గుర్తించి 12 వేల మందికి పైగా క్రీడాకారులకు శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. 2027 నాటికి ఏషియన్ గేమ్స్ నిర్వహణకు విశాఖ వేదిక కావాలని, దానికి అనుగుణంగా క్రీడా సదుపాయాలు నెలకొ ల్పడం జరుగుతుందన్నారు. అనంతరం పలువురు క్రీడాకారులకు క్రీడాసామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వీఎంఆర్‌డీఏ కమిషనర్ కె.విశ్వనాథ్, నేవీ, క్రీడా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.





# ముగిసిన టీడీపీ శిక్షణ తరగతులు

మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు పార్టీ కేంద్ర కార్యాలయంలో రెండురోజుల పాటు నిర్వహించిన రాజకీయ శిక్షణ కార్యక్రమం గురువారం విజయంతంగా ముగిసింది. పైలెట్ ప్రాజెక్ట్ గా చేపట్టిన ఈ కార్యక్రమం ఒక నియోజకవర్గాన్ని ఎంపిక చేసుకుని రాజకీయ శిక్షణ అందజేశారు. ప్రజా సంక్షేమం, అన్ని వర్గాల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ చేసిన కృషిని వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ నిర్మాణం, పార్టీ ఆశ యాలు, సిద్ధాంతాలు, పార్టీ చరిత్ర, ప్రజా పోరాటాలు, విజన్ 2047, లీడర్ షిప్ అండ్ గుడ్ గవర్నెన్స్, సోషల్ మీడియా ప్రాధాన్యతలు తదితర అంశాలపై నాయకు లకు శిక్షణ ఇచ్చారు. అలాగే పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకుని వెళ్లేలా దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గాల వారిగా నాయకుల అభిప్రాయాలు, సూచనలను తీసుకుని మరిన్ని కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంది. రాబోయే రోజుల్లో మరిన్ని నియోజకవర్గాలకు శిక్షణ కార్యక్రమా లు నిర్వహించే విధంగా ఈ పైలెట్ ప్రాజెక్ట్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ శిక్షణ కార్యక్రమంలో కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు తదితరులు పాల్గొన్నారు.





# మద్యం స్కాం నిందితులకు సుప్రీంలో చుక్కెదురు

**- ముందస్తు బెయిల్‌కు నిరాకరణ**

**- ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, బాలాజీ గోవిందప్ప అరెస్ట్ నుంచి రక్షణకూ నో**

న్యూఢిల్లీ (చైతన్యరథం): ఏపీ మద్యం కుంభకోణం కేసులో ముగ్గురు నిందితులకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, బాలాజీ గోవిందప్పకు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. కాగా.. ఈ కేసు మొదలైనప్పుడే ఈ ముగ్గురు కూడా ముందస్తు బెయిల్ కోసం సుప్రీం కోర్టుకు వచ్చారు. అయితే దీనికి సంబంధించిన కేసు హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున.. అక్కడ న్యాయస్థానం తీర్పు ఇచ్చిన తర్వాత తమ దగ్గరకు రావాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పార్థివాలా, జస్టిస్ మహాదేవన్‌తో కూడిన ధర్మాసనం ఆదేశాలు ఇచ్చింది. ఈ క్రమంలో బుధవారం ఈ ముగ్గురు నిందితులకు బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు ధర్మాసనం నిరాకరించింది. దాంతో గురువారం సుప్రీం కోర్టు ముందుకు వచ్చిన ముగ్గురు నిందితులు.. హైకోర్టు నిరాకరించినందుకు తమకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కోరారు. ఈ ముగ్గురికి మధ్యంతర రక్షణ ఇచ్చేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరిస్తూ.. తదుపరి విచారణను ఈనెల 13కు వాయిదా వేసింది.

వాదనల సందర్భంగా.. హైకోర్టులో విచారణ జరుగుతున్నప్పుడే నిందితులు సుప్రీంకోర్టులో మధ్యంతర బెయిల్ పిటిషన్ దాఖలు చేశారని ఏపీ ప్రభుత్వం తరపు న్యాయవాది ముకుల్ రోహత్గీ తెలిపారు. ఆ పిటిషన్ ఇప్పుడు విచారణార్హం కాదని పేర్కొన్నారు. హైకోర్టు తాజాగా ముందస్తు బెయిల్ నిరాకరించినందున నింధితులు గతంలో దాఖలు చేసిన పిటిషన్‌ను సవరించాలని.. లేదా కొత్త పిటిషన్‌ను దాఖలు చేయాల్సి ఉంటుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ వాదనలను ధర్మాసనం పరిగణనలోకి తీసుకుంది. ఈ క్రమంలో కొత్తగా మరోసారి పిటిషన్ దాఖలు చేయడానికి అనుమతివ్వాలని ధర్మాసనాన్ని నిందితులు కోరగా.. జస్టిస్ పార్థీవాలా ధర్మాసనం అనుమతించింది.

మరోవైపు ఈ నెల 13వ తేదీ వరకైనా మధ్యంతర రక్షణ కల్పించాలని నిందితుల తరపు న్యాయవాదులు అభ్యర్థించారు. మధ్యంతర రక్షణ ఇవ్వడం కుదరదని ధర్మాసనం తేల్చిచెప్పింది. అనంతరం తదుపరి విచారణను ఈ నెల 13కు వాయిదా వేసింది.

వీరికి ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం నిరాకరించడంతో ఈ ముగ్గురి కోసం సిట్ బృందం వేట మొదలుపెట్టింది. విజయవాడ, హైదరాబాద్‌లలో వీరి కోసం తీవ్రంగా గాలిస్తున్నాయి. కానీ ఈ ముగ్గురు తమ సెల్‌ఫోన్లను స్విచ్‌ఆఫ్ చేసి పెట్టుకున్నట్లు సిట్ గుర్తించింది.

వైసీపీ హయాంలో జరిగిన రూ.వేల కోట్ల మద్యం కుంభకోణంలో నాటి సీఎంవో కార్యదర్శి ధనుంజయరెడ్డి, నాటి సీఎం జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి, భారతి సిమెంట్స్ పూర్తికాలపు డైరెక్టర్ గోవిందప్ప బాలాజీలను ఇటీవల సిట్ నిందితులుగా చేర్చింది. ఇప్పటివరకూ 30 మందిని ఈ కేసులో నిందితులుగా చేర్చారు. ముడుపుల వసూళ్లకు వీలుగా మద్యం విధానాన్ని సిద్ధం చేయాలనే కుట్రకు రూపకల్పన, ముడుపుల వసూళ్ల నెట్‌వర్క్ నిర్వహణలో అప్పటి ప్రభుత్వ పెద్దల తరపున కీలక పాత్ర పోషించిన ప్రధాన నిందితుడు(ఏ1) రాజ్ కసిరెడ్డి, వైసీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఆ పార్టీ మాజీ నేత వీ విజయసాయిరెడ్డి, తదితరులతో కలిసి ఈ ముగ్గురూ కుంభకోణంలో అన్ని స్థాయిల్లోనూ భాగస్వాములయ్యారని, మద్యం స్కాంలో వీరిదీ ప్రధాన పాత్రేనని సిట్ ఇప్పటికే నిర్ధారించింది.

# ఆయుర్వేద మందులు..తప్పుడు ప్రకటనలపై నిఘా

**చర్యలకు సిద్ధమైన ప్రభుత్వ యంత్రాంగం**

**13 మంది ఆయుష్ వైద్యులకు అధికారాలు**

**సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో చర్యలు**

అమరావతి (చైతన్యరథం): ఆయుర్వేదం వంటి భారతీయ సంప్రదాయ మందుల వినియోగానికి సంబంధించి తప్పుడు ప్రకటనలపై చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకు నేందుకు రాష్ట్ర ప్రభుత్వం 13 మంది ప్రభుత్వ ఆయుష్ వైద్యులకు అధికారాలు కట్టబె ట్టింది. డ్రగ్స్ అండ్ మేజికల్ రెమెడీస్ (అబ్జెక్షనబుల్ అడ్వర్టైజ్‌మెంట్స్) చట్టం, 1954 కింద ఉమ్మడి 13 జిల్లాల్లో తగు చర్యలు తీసుకునేందుకు వీరికి వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారాలు కల్పించారు. అల్లోపతిక్ మందులతో పాటు భారతీ య సంప్రదాయ మందుల ప్రయోజనాలపై అసత్యపు ప్రచారంపై సుప్రీంకోర్టు ఆందోళ న వ్యక్తం చేసిన నేపథ్యంలో ఆయుష్‌కు సంబంధించి నిఘా విభాగాన్ని పటిష్టం చేయడా నికి మంత్రి ఆమోదం తెలిపారు. ఇప్పటివరకు ఆయుష్ మందులకు సంబంధించిన అసత్యపు ప్రచారంపై చర్యలు తీసుకునేందుకు కేవలం ఒక్క అధికారి మాత్రమే విధులు నిర్వహించేవారు. ఈ యంత్రాంగాన్ని అవసరాల మేరకు మరింత విస్తృతం చేయాలని సుప్రీంకోర్టు ఇటీవల అన్ని రాష్ట్రాలకు సూచించింది. అల్లోపతిక్ మందులకు సంబం ధించి అటువంటి ప్రకటనలపై చర్యలు తీసుకునేందుకు గతంలోనే డ్రగ్ ఇన్‌స్పెక్టర్లకు అధికారమిచ్చారు. ఆయా మందులకు సంబంధించి తప్పుడు ప్రకటనలు సమాజంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశమున్నందున వాటిని నిషేధించాలని 1954 నాటి చట్టం స్పష్టం చేసింది. అయినా అప్పటినుంచీ భారతీయ సంప్రదాయ మందులపై అసత్యపు ప్రకటనలపై తగు స్థాయిలో చర్యలు తీసుకోలేదని సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసిం ది. 1954 చట్టం ప్రకారం మందుల వాస్తవ గుణాలకు విరుద్ధంగా తప్పుడు సమాచారం చేసి వాటి వినియోగాన్ని ప్రోత్సహించడం, కొన్ని వ్యాధులకు అద్భుత పరిష్కారాలు (మేజికల్ రెమెడీస్) లభిస్తాయని ప్రచారం చేయడం నేరంగా పరిగణించబడుతుంది. అటువంటి ప్రచారాన్ని ఏ రీతిలోనైనా చేయడాన్ని చట్టం నిషేధించింది. గర్భధారణ, గర్భస్రావ నివారణ, రుతు చక్ర లోపాల నివారణ, లైంగిక శక్తి ఇనుమడింపు వంటి వాటికి కొన్ని మందులు పనిచేస్తాయంటూ చేసే ప్రచారాన్ని చట్టం నిషేధించింది. మరి కొన్ని ఇతర వ్యాధులకు ఇతర వైద్య విధానాల ద్వారా వీలుకాని అద్భుత పరిష్కారాలు( మేజికల్ రెమెడీస్) దొరుకుతాయంటూ చేసే ప్రకటనలపై కూడా చర్యలు చేపట్టేందుకు చట్టం వీలు కల్పించింది.

### చట్టం కింద శిక్ష

1954 చట్టం ప్రకారం అసత్యపు ప్రకటనలతో నేరం చేసిన వారికి 6 నెలల జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండింటినీ విధించవచ్చు. తదనంతర నేరాలకు ఏడాది పాటు జైలుశిక్ష లేదా జరిమానా లేదా రెండింటినీ విధించవచ్చు. ప్రకటనలు జారీ చేసే వారే కాక వాటిని రూపొందించడంలో పాల్గొనే వారు కూడా శిక్షార్హులే. 13 మంది ఆయుష్ అధికారులు ఆయా జిల్లాల పరిధుల్లో అసత్యపు ప్రకటనల నివారణకు చర్యలు తీసు కోవాల్సి ఉంటుంది. ఫిర్యాదులు అందిన వెంటనే పోలీసు యంత్రాంగం వాటిని నమోదు చేయాలి.

### సుప్రీంకోర్టు ఆదేశాలు

తప్పుడు ప్రకటనల తీవ్ర ప్రభావాల దృష్ట్యా ప్రజలను చైతన్యపర్చేందుకు పోలీస్ యంత్రాంగంతో తగు అవగాహన కల్పించేందుకు వెంటనే చర్యలకు ఉపక్రమించాలని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఫిర్యాదుల పరిష్కారానికి అడిషనల్ డైరెక్టర్ ఆధ్వ ర్యంలో తగు యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని, జాతీయస్థాయిలో సమన్వయంతో సమర్థవంతమైన చర్యలు తీసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక డ్యాష్ బోర్డును ఏర్పాటు చేయాలని, ఈ దిశగా తీసుకునే చర్యలపై ఈ ఏడాది జూన్ నెలలోగా తమకు నివేదిం చాలని రాష్ట్రాలను సుప్రీంకోర్టు ఆదేశించింది.

### అల్లోపతిక్ మందుల ప్రకటనలపై నిఘా

అల్లోపతిక్ మందులకు సంబంధించి ప్రకటనలపై నిఘా ఉంచి తగు చర్యలు తీసు కునేందుకు గతంలోనే రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్ ఇన్‌స్పెక్టర్లకు అధికారాలిచ్చింది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 49 మంది డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు విధులు నిర్వహిస్తున్నారు. గత పదేళ్లలో ఈ రంగంలో 118 అసత్యపు ప్రకటనలపై చర్యలు తీసుకున్నారు.

# మాచర్లలో 200 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్

**5 వేల మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు**

**పరిశ్రమల స్థాపనకు ఆన్‌లైన్‌లో అనుమతులు - ఎమ్మెల్యే జూలకంటి**




మాచర్ల (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు మేరకు విజన్- 2047 కల సాకారం కాబోతుందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. గురువారం మాచర్ల రూరల్ మండలం రాయవరం శివారులోని ఏపీ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన కార్పొరేషన్ (ఏపీఐఐసీ) భూముల్లో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు భూమి పూజలో పాల్గొని వివిధ పనులకు శంకుస్థాపన చేశారు. దాదాపు రూ. 7కోట్లతో మౌలికవసతుల పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని ఆవి ష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏపీని పారిశ్రామిక హబ్‌గా మార్చేం దుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు పాటుపడుతున్నారని వివరించారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు సింగిల్ విండో సిస్టం తీసుకొచ్చి అనుమతులను సరళీకృతం చేశారని చెప్పుకొచ్చారు. 2018లో నియోజకవర్గంలోని రాయవరం వద్ద 200 ఎకరాలను పరిశ్రమల శాఖకు భూములు కేటాయిస్తే.. జగ న్‌రెడ్డి హయాంలో పట్టించుకున్న దాఖలాలు లేవని వాపోయారు. నాడు మాచర్లలో అరాచక పాలన రాజ్యమేలిందని.. అందుకే పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలు ముందుకు రాలేదన్నారు. కూటమి ప్రభుత్వంలో స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించే లక్ష్యంగా మేము సైతం భాగస్వాములుగా ముందడుగు వేస్తున్నామని ఉద్ఘాటించారు. రాయ వరం ఇండస్ట్రియల్ పార్క్‌లో పరిశ్రమలు నెలకొల్పేందుకు సంబంధించిన అనుమ తుల ఆన్‌లైన్ ద్వారా త్వరితగతిన పొందేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుం టుందని వెల్లడించారు. ఏపీఐఐసీ భూముల్లో పరిశ్రమలకు కావాల్సిన మౌలిక వస తుల కోసం ముందస్తుగా నిధులు రూ.7 కోట్లు, తరువాత మరో రూ.9 కోట్లు ప్రభు త్వం కేటాయించిందని పేర్కొన్నారు. పారిశ్రామికవాడలో పెద్దఎత్తున పరిశ్రమలను స్థాపిం చి ప్రత్యక్షంగా 5 వేల మందికి, పరోక్షంగా మరో 3 వేల మందికి ఉపాధి కల్పనే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జీఎం సుధాకర్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎం.ఎల్.నరసింహారావు, ఏపీఐఐసీ డిప్యూటీ మేనేజర్లు మధు, కృష్ణమోహన్, తహసీల్దార్ కిరణ్, మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, రాయవరం టీడీపీ నాయకు లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ నేత కాటసాని భూ కబ్జా





- **ప్రశ్నిస్తే దిక్కున్నచోట చెప్పుకోమంటున్నాడు**
- **ప్రజావినతుల కార్యక్రమంలో బాధితుడి ఫిర్యాదు**
- **అర్జీలు స్వీకరించిన అశోక్‌బాబు, విజయబాబూరావు**

మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు, ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ విజయబాబూరావు అర్జీలు స్వీకరించారు. తమ కుటుంబం గతంలో కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం బైరాపురం గ్రామంలో ఉండగా తన తండ్రి పొలాన్ని కొనుగోలు చేయగా దానిని వైసీపీ మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాలరెడ్డి ఆక్రమించుకుని దిక్కున్న చోట చెప్పుకోమని బెదిరిస్తున్నా రని తెనాలి మండలం చినరావూరు గ్రామానికి చెందిన సురేష్ ఫిర్యాదు చేశారు. తమకు న్యాయం చేయాలని ప్రజావినతుల్లో వినతిపత్రం అందజేశారు.

జగ్గయ్యపేట కన్యకాపరమేశ్వరి గుడి పక్కన ఉన్న కాలువను ఆక్రమించి షాపు లు కట్టుకుని అద్దెలకు ఇచ్చుకుంటున్నారని జగ్గయ్యపేటకు చెందిన పెనుగొండ సతీష్ ఫిర్యాదు చేశారు. కాలువలపై నిర్మించిన ఆక్రమణలను తొలగించి శిథిలావస్థకు చేరి న దేవాలయాన్ని పునర్నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.

25 సంవత్సరాల క్రితం ఏపీఐఐసీ వారు ఆటోనగర్ వర్కర్స్‌కు ఇచ్చిన స్థలాల ను 22ఏలో పెట్టారని..దానిని తొలగించాలని తిరుపతి జిల్లా అక్కరాంపల్లి గ్రామానికి చెందిన పి.మల్లిఖార్జునరావు విజ్ఞప్తి చేశారు.

ఎటువంటి సర్వేలు చేయకుండా.. ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా రికార్డు లు లేని వారికి అక్రమంగా చేసిన సబ్ డివిజన్‌ను రద్దు చేయాలని వెబ్‌ల్యాండ్‌లో వారి పేర్లు తొలగించి తమకు న్యాయం చేయాలని అన్నమయ్య జిల్లా పెద్ద తిప్పస ముద్రం మండలం పీటీం గ్రామానికి చెందిన జట్కా టిప్పు విజ్ఞప్తి చేశారు.





## మోదకొండమ్మ జాతరకు సర్వం సిద్ధం : మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో గతంలో ఎన్నడూ లేని విధంగా పాడేరులోని మోద కొండమ్మ అమ్మవారి జాతరను ఘనంగా నిర్వహిస్తామని మహిళా, శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి గురువారం అమరావతిలో వెల్లడించారు. జాతరకు రాష్ట్ర ముఖ్యమంత్రిని ఆహ్వానించడం జరిగిందని, మే 11 నుంచి 13వ తేదీ వరకు మూడు రోజులపాటు ఈ అమ్మవారి జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశామన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులోని గిరిజనుల కొంగు బంగారంగా పూజలందుకునే ఈ అమ్మ వారి జాతరను ఏపీ ప్రభుత్వ పండుగగా కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ సారి అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆమె వివరించారు. అమ్మవారికి పసుపు, కుంకుమ ఇచ్చి మూడు రోజులపాటు ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. గిరిజన సాంప్రదాయ వంటలు అన్నం, పప్పు, బూరెలు, అరిసెలు, అట్లు నైవేద్యంగా సమర్పిస్తామని చెప్పారు. తెలంగాణాలో సమ్మక్క సారలమ్మ తరహాలోని ఆంధ్రప్రదేశ్‌లోనూ మోదకొండమ్మ అమ్మవారి జాతర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేవాలయం ఒకచోట, అమ్మవారి పాదాలు మరోక చోట ఉండడం ఈ గిరిజన జాతర ప్రత్యేకతలన్నారు.

## ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమం ప్రారంభించిన ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి

కురుపాం (చైతన్యరథం): మహిళలకు కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని, ప్రభుత్వం స్వయం ఉపాధి ద్వారా కల్పిస్తున్న ఇటువంటి శిక్షణలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యులు తోయక జగదీశ్వరి అన్నారు. గురువారం గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలోని వై.టి.సి (యూత్ ట్రైనింగ్ సెంటర్) లో ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిళలకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఉచిత కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందగలిగితే ఆర్థిక ఇబ్బందులు పడుతున్న తమ కుటుంబాలను చక్క దిద్దుకోవచ్చని అన్నారు. ఆ దిశగా మీకు ఈ కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. మీరంతా ఈ శిక్షణలో రాణించి పలువురు మహిళలకు ఆదర్శం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాడి సుదర్శన్ రావు, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కడ్రక మల్లేశ్వరరావు, ఏఎంసి చైర్ పర్సన్ కడ్రక కళావతి, ఎంపీడీవో సాల్మన్ రాజ్, నాయకులు నందివాడ కృష్ణ బాబు, వెంపటాపు భారతి, తాడంగి రామారావు, అడ్డాకుల నరేష్, నిమ్మక సింహాచలం, అప్పలస్వామి, రాజేష్, చిన్ను, సుబ్బలక్ష్మి, శిక్షణ కేంద్ర నిర్వాహకులు రాజేష్, వై టి సి సిబ్బంది, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నాం : ఎమ్మెల్యే గౌతు శిరీష



పలాస (చైతన్యరథం): పట్టణ అభివృద్ధే ధ్యేయమని, అన్ని వార్డుల్లో పనులు చేపడతామని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. 18వ వార్డు బిటిఖ మార్గంలో రూ.7.30 లక్షలతో సీసీ రోడ్డు, 4వ వార్డు మీలగారంపాడులో రూ.5 లక్షలతో కంకర రోడ్డు పనులకు బుధ వారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. టీడీపీ హయాంలోనే మునిసిపాలిటీ అభివృద్ధి చెందిందన్నారు. అన్ని వార్డుల్లో రోడ్లు, కాలువల నిర్మాణంతో పాటు తాగునీరు, విద్యుత్ సౌక ర్యం కల్పిం చడం జరిగిందన్నారు. శివారు ప్రాంతాల్లోనూ రోడ్ల నిర్మాణం చేపడతామన్నారు. కార్య క్రమంలో మునిసిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు, కమిషనర్ ఎన్.రామారావు, టీడీపీ నాయ కులు లొడగల కామేశ్వరరావు యాదవ్, గురిటి సూర్యనారాయణ, ఎం.నరేంద్ర, మల్లా శ్రీనివాస్, ఎ.రామకృష్ణ, సత్యం, దడియాల నర్సింహులు పాల్గొన్నారు.

**మా గ్రామాన్ని వజ్రపుకొత్తూరులో విలీనం చేయండి**

సుమారు ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న మా గ్రామాన్ని జనాభా చాలలేదని పలాస-కాశీబుగ్గ మునిసిపాలిటీలో కలిపా రని, కనీస సదుపాయాలు లేకపోవడంతో ఇ బ్బందులు పడుతున్నామని, మా గ్రామాన్ని వజ్రపుకొత్తూరు మండలంలో విలీనం చేయా లని మీలగారంపాడు గ్రామ ప్రజలు కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే శిరీషను కలిసి తమ గోడును వెలిబుచ్చారు. పల్లిసారధి, రాజాం పంచాయతీలకు సమీపంలో మా గ్రామం ఉందని, మునిసిపాలిటీకి సంబంధం లేకున్నా కేవలం జనాభా కోసం పట్టణంలో విలీనం చేశారని, న్యాయం చేయాలని కోరారు.

## ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు చేయడమే లక్ష్యం : ఎమ్మెల్యే మామిడి



పాతపట్నం (చైతన్యరథం): ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు చేయడమే లక్ష్యమని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. కొరసవాడ నుంచి శివరాంపురం వరకు ఉపాధి నిధులు రూ.70 లక్షలతో చేపట్టనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. దశాబ్దాల నుంచి ప్రజల కల సాకారం చేస్తామన్నారు. కార్యక్రమంలో కూటమి నేతలు, పంచాయతీరాజ్ అధికారులు పాల్గొన్నారు.

**ఆర్థిక స్వావలంబనతోనే భద్రత**

మహిళలకు ఆర్థిక స్వావలంబనతోనే నిజ మైన భద్రత లభిస్తుందని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. స్థానిక వేంకటేశ్వర దేవాలయం సమీపంలోని సామాజిక భవ నంలో బీసీ కార్పొ రేషన్, ఈడబ్ల్యూఎస్ సంయుక్త ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. 90 రోజుల పాటు నిర్వహిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసు కోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో పి.చంద్రకుమారి తదితరులు పాల్గొన్నారు.

**ప్రత్యేకవసరాల పిల్లలను ప్రోత్సహించాలి**

ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలు వారు ఏ రంగంలో ఆసక్తిగా ఉన్నారో గుర్తించి ప్రోత్సహించాలని ఎమ్మెల్యే మామిడి గోవింద రావు అన్నారు. స్థానిక ఎమ్మార్సీ ప్రాంగణంలోని భవిత కేంద్రంలో సమగ్రశిక్షా ద్వారా మంజూరు చేసిన ట్రైసైకిళ్లు, వాకర్ స్టాండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈవో సీహెచ్ తిరుమలరావు, ఎన్డీఏ కూటమి నేతలు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నాయకులు వస్తుంటారు... పోతుంటారు... కార్యకర్త మాత్రం శాశ్వతం : ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

**●కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే**




శృంగవరపుకోట (చైతన్యరథం): నాయకులనేవారు వస్తుంటారు పోతుంటారని తెలుగుదేశం పార్టీకి కరుడుగట్టిన కార్యకర్తలే బలమని... అధికారం లేకపోతే నాయకులు పార్టీలు మారతారని... కానీ కార్యకర్తలు అధికారం లేనప్పుడే ఇంటి మీద తెలుగుదేశం పార్టీ జెండాలు ఎగురెస్తారని ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి తెలిపారు. అలాంటి కార్యకర్తలకు అండగా నిలిచేందుకు తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలుగుదేశంపార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, సభ్యత్వ నమోదు చేసుకున్న ప్రతి ఒక్క కార్యకర్తకు రూ.5,00,000/- లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పించడం జరిగిందని, అందులో భాగంగా ఎస్.కోట మండలం పోతనాపల్లి గ్రామానికి చెందిన సాహూ ప్రకాష్(55) కుటుంబానికి రూ.5,00,000/- ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి తన చేతుల మీదుగా అందించారు. గత డిసెంబర్ నెలలో రోడ్డు ప్రమాదంలో మరణించడంతో విషయం తెలుసుకున్న గ్రామ టిడిపి నాయకులు కూనిరెడ్డి శ్రీరామ్మూర్తి ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి దృష్టికి తీసుకొచ్చారు. తక్షణమే స్పందిస్తూ వారికి సభ్యత్వ నమోదు బీమా సదుపాయం కల్పించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. కార్యకర్త పట్ల ఎమ్మెల్యే తీసుకున్న చొరవతో గ్రామస్తులు మరియు మండల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలందరూ హర్షం వ్యక్తం చేశారు.

## రంపచోడవరంలో అన్నా క్యాంటీన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన



రంపచోడవరం (చైతన్యరథం): మండల కేంద్రంలో యూనియన్ బ్యాంక్ ఆవరణలో రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్, ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ కట్టా సింహాచలం, కూటమి పార్టీల శ్రేణులతో కలిసి అన్నా క్యాంటీన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ మాట్లాడుతూ... గత తెలుగుదేశం ప్రభుత్వం రంపచోడవరంలో శంకుస్థాపన చేసిన స్థానంలోనే మళ్లీ అన్న క్యాంటీన్‌ని ఏర్పాటు చేసేందుకు కూటమి ప్రభుత్వం నిశ్చయించుకుందన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన మొదటి రోజుల్లోనే 11 మండలాలతో కూడిన రంపచోడవరం అతిపెద్ద నియోజకవర్గమని, పేద ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పేద ప్రజలకు పట్టెడు అన్నం అందించాలన్న లక్ష్యంతో అన్నా క్యాంటీన్‌లను ప్రారంభించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, నారా లోకేష్‌కి గతంలో విన్నవించామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ పేరు మీద ఐదు రూపాయలకే అన్నం పెట్టె ఈ పథకం ఎంతో గొప్పదని అన్నారు. ఐటీడీఏ ప్రాజెక్ట్ సింహాచలం మాట్లాడుతూ... అన్నా క్యాంటీన్ మన రంపచోడవరంకి రావడంతో ఎంతో ఆనందంగా ఉందని, మున్ముందు కూడా మన నియోజకవర్గంలో మరికొన్ని అన్న క్యాంటీన్లు ప్రారంభించేందుకు ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని కోరారు. జిసిసి డైరెక్టర్ గొర్లె సునీత మాట్లాడుతూ రంపచోడవరంలో అన్న క్యాంటీన్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని, పేద ప్రజలందరికీ కూడా ఈ అన్న క్యాంటీన్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.

## ఎంపీ నిధులతో ఘోషాసుపత్రి అభివృద్ధి



విజయనగరం (చైతన్యరథం): ఎంపీ నిధులతో ఘోషాసుపత్రిలో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే అదితి గజపతిరాజు తెలిపారు. ఘోషాసుపత్రిని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాజ్యసభ సభ్యుడు విజయేంద్రప్రసాద్ రూ.50 లక్షలు మంజూరు చేశారని తెలిపారు. అలాగే ఆసుపత్రిలో లిఫ్ట్ ఏర్పాటుకు విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు రూ.26.05 లక్షలు మంజూరు చేశారన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో సౌకర్యాలు కల్పించడమే లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.అప్పల నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదర్శ రైతు మంత్రి రామానాయుడు

## దాళ్వా సాగులో ఎకరానికి 65 బస్తాల అధిక దిగుబడులు





పాలకొల్లు (చైతన్యరథం): రైతు బిడ్డగా వ్యవసాయం గురించి, రైతుల కష్టాల గురించి తెలిసిన మంత్రి రామానాయుడు ఆదర్శ రైతుగా నిలిచారు. ఆయన సొంత పొలంలో దాల్వా వరి సాగులో ఎకరానికి 65 బస్తాలు అధిక దిగుబడులు సాధించారు. అతి తక్కువ పెట్టుబడులతో యాజమాన్య పద్ధతులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలతో అధిక దిగుబడులు సాధించినట్లు పాలకొల్లు వ్యవసాయ సహాయ సంచాలకురాలు అద్దాల పార్వతి, పాలకొల్లు మండల వ్యవసాయ అధికారి కే.రాజశేఖర్‌లు తెలిపారు. పాలకొల్లు వ్యవసాయ సహాయ సంచాలకుల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇరువురు వివరాలను వెల్లడించారు. పాలకొల్లు మండలం ఆగర్తిపాలెం గ్రామంలో మంత్రి రామానాయుడు తన ఆరు ఎకరాల విస్తీర్ణంలో వరి పి.ఆర్ 126 సన్న రకం దాల్వా సాగు చేశారు. ఎకరానికి 65 బస్తాలు చొప్పున ఆరెకరాల్లో 390 బస్తాలు దిగుబడి సాధించారు. అతి తక్కువ పెట్టుబడులతో అధిక లాభాలు పొందారు. ఆయన ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సమస్యలను తీర్చడంలోనూ, మరోపక్క కీలకమైన జల వనరుల శాఖ మంత్రిగా ఎంత బిజీగా, ఒత్తిడితో ఉన్నప్పటికీ నియోజకవర్గంలో ఉండే రెండు రోజుల్లో కొద్దిపాటి సమయం దొరికినప్పుడల్లా పొలంకి వెళ్లి స్వయంగా వ్యవసాయ పనులు చేశారు. నాట్లు వేయడం దగ్గర నుంచి కలుపు తీయడం, ఎరువులు వేయడం, పురుగుమందులు చల్లడం ఇలా ప్రతి పనిలోనూ వ్యవసాయ కూలీలతో కలిసి మేమేకమయ్యేవారు. పంటకు కావలసిన యాజమాన్య పద్ధతులు, వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా సస్య సంరక్షణ చర్యలు తీసుకోవడం వంటివి చేశారు. ఎక్కడ పోల్లు గింజలు లేకుండా ముందు నుంచి జాగ్రత్తలు తీసుకున్నారు. సకాలంలో నారు పోసి నాట్లు వేయడం, ఎరువులు, నీటి యాజమాన్య పద్ధతులు, పురుగులు, తెగుళ్ల నివారణ చర్యలు, నీటి ఎద్దడి లేకుండా ఎప్పటికప్పుడు మురుగునీరు బయటికి తీసి పిలక దశలో చేనును ఆరబెట్టడం ద్వారా పైరు, వేర్లకు గాలి వెల్తురు బాగా తగలడం, అధికంగా పిలకలు మొలవడం వంటివి అధిక దిగుబడులకు సాధ్యమైంది. మరీ ముఖ్యంగా వ్యవసాయ అధికారులు,శాస్త్రవేత్తల సూచనలు సలహాలను ఎప్పటికప్పుడు పాటిస్తూ అధిక దిగుబడులతో మంచి ఫలితాలు సాధించారు. ప్రతి రైతు ఈ విధంగా వ్యవసాయంలో ప్రత్యేకమైన శ్రద్ధను కనపరిస్తే మంచి దిగుబడులు పొందవచ్చునని ఏడీఈ పార్వతి, ఏడి రాజశేఖర్ లు తెలిపారు. ఆదర్శ రైతుగా నిలిచిన మంత్రి రామానాయుడును వ్యవసాయ శాఖ తరపున ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు చెప్పారు.

# తీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవు : ఎమ్మెల్యే ఆదిరెడ్డి

- ఇష్టం లేకపోతే వెళ్లిపోండి.. ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవొద్దు
- ప్రభుత్వ బోధనాసుపత్రి అధికారులపై ఎమ్మెల్యే ఆదిరెడ్డి ఫైర్
- ఆపరేషన్ థియేటర్‌లో కనీస సౌకర్యాలు లేవని వైద్యుల ఫిర్యాదు



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ప్రభుత్వ బోధనసుపత్రి వైద్యాధికారులు తీరుమార్చుకోవాలని కోరుతున్నాం. మార్చుకోకపోతే సాగనంపుతాం. నిర్లక్ష్యంగా ఉన్న వైద్యాధికారుల గురించి వైద్యశాఖ మంత్రి, ప్రిన్సిపల్ సెక్రటరీతో మాట్లాడుతాం. చర్యలు తీసుకుంటాం అని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హెచ్చరించారు. మంగళవారం రాజమహేంద్రవరం ప్రభుత్వ బోధనాసుపత్రికి వచ్చిన ఆయన ఎంసీహెచ్ బ్లాకును తనిఖీ చేశారు. గర్భిణులు, డెలివరీ కోసం వచ్చిన మహిళలు, వారి సహాయకులతో మాట్లాడారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహిళా వైద్యురాలు ఒకరు ఆపరేషన్ థియేటర్‌లో కనీస సదుపాయాలు లేవని, యూనిఫాం ఇవ్వడం లేదని, ఆరు నెలలుగా ఏసీ పనిచేయడం లేదని, ఇతర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. డాక్టర్ రాసిచ్చిన మందులు లేవని చెబుతున్నారని, పదిహేను రోజుల నుంచి తిరుగుతున్నా మందులు రాలేదని అంటున్నారని మరొకరు ఫిర్యాదు చేశారు. ఎంసీహెచ్ బ్లాకులో డెలివరీ కోసం వచ్చిన మహిళలకు ఓపీ రాయడానికి అక్కడికీ ఇక్కడికీ తిప్పుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇంకొకరు ఫిర్యాదు చేశారు. వీటన్నింటినీ తీవ్రంగా పరిగణించిన ఎమ్మెల్యే శ్రీనివాస్ మీడియా సమావేశంలో ఆసుపత్రి వైద్యాధికారుల తీరుపై మండిపడ్డారు. తాను, కూటమి నాయకులు అనేకసార్లు ఆసుపత్రికి వచ్చిన సమయంలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను అధికారులకు తెలియజేసినా వాటిలో ఒక్కటి కూడా పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి బా?ధ్యులెవరని ప్రశ్నించారు. ఇష్టం లేకపోతే వెళ్లిపోండి. ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దని అన్నారు. సెంట్రల్ డ్రగ్ స్టోర్‌లో మందులు లేకపోతే స్థానికంగా కొనుగోలు చేసే వెసులుబాటు ఉన్నా ఎందుకు కొనడంలేదని అన్నారు. మళ్లీ పదిహేను రోజుల తర్వాత తాను వస్తానని, అప్పటికీ పరిస్థితి మారకపోతే చర్యలు తప్పవని అన్నారు. ఎంసీహెచ్ బ్లాకులో 150 పడకలు సిద్ధంగా ఉన్నాయని, క్రిటికల్ కేర్ బ్లాకు జూన్ నెలాఖరుకు అందుబాటులోకి రానుందని అన్నారు. ఎమ్మెల్యే వెంట కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేతి వృత్తులను ప్రోత్సహిస్తాం : ఎంపీ హరీష్



అమలాపురం (చైతన్యరథం): డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో చేతివృత్తులు చేసుకునే గ్రామీణ మహిళలను కూటమి ప్రభుత్వం తరపున ప్రోత్సహిస్తామని అమలాపురం ఎంపీ గంటి హరీష్‌మాధుర్ తెలిపారు. సఖినేటిపల్లిలో ఏర్పాటుచేసిన ఒక జూట్ బ్యాగ్ స్టాల్‌ను ఆయనసందర్శించారు. చేతివృత్తులతో తయారు చేస్తున్న ఉత్పత్తులను దేశవాళీ మార్కెట్‌లో డిమాండ్ ఏర్పడేలా కృషి చేస్తానని ఎంపీ అన్నారు. ప్రతీ మహిళ ఇంటి వద్దనే ఉండి ఆర్థిక పురోభివృద్ధి సాధించడంతో పాటు ఇతరులకు ఉపాధి కలిగించేలా ఆలోచించి చేతివత్తులు చేయడం అభినందనీయమన్నారు. తూర్పుపాలేనికి చెందిన తోట ఉమామహేశ్వరి వద్ద కొన్ని జూట్ బ్యాగులను కొనుగోలు చేశారు. ప్రతీ మహిళ మన కోనసీమ జిల్లా నుంచి ఇతర రాష్ట్రాలకు వెళ్లి చేతివృత్తులతో ఉత్పత్తులను తయారుచేసి దేశవ్యాప్త మార్కెట్‌ను అందుకునేలా వారిని ప్రోత్సహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ముప్పర్తి నాని, తాడి సత్యనారాయణ, చాగంటి స్వామి, కదలి వెంకటరత్నం, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పనిచేయాయలి : బండారు




కొత్తపేట (చైతన్యరథం): అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సూచించారు. స్థానిక బండారు బల్లిసత్యం, చంద్రావతి కల్యాణ మండపంలో అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు లోవోల్టేజీ సమస్యపై చర్యలు తీసుకోవాలని కోరారు. రెవెన్యూ, తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ప్రతి ఒక్క అధికారి తమశాఖ పరిధిలో ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జ్ బండారు శ్రీనివాస్, ఆకుల రామకృష్ణ, అయినవిల్లి సత్తిబాబుగౌడ్, పలువురు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 11,558 పోస్టులకు 1.21 కోట్ల నిరుద్యోగుల దరఖాస్తు



రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు.. 11,558 నాన్-టెక్నికల్ పాపులర్ కేటగిరీస్ పోస్టుల భర్తీకి గతేడాది ప్రకటన జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ పోస్టులకు గతేడాదే రిజిస్ట్రేషన్ ప్రక్రియ కూడా ముగిసింది. అయితే ఇప్పటి వరకు ఈ పోస్టులకు రాత పరీక్ష తేదీలను అధికారికంగా విడుదల చేయలేదు. తాజాగా ఈ పోస్టులకు వచ్చిన దరఖాస్తుల వివరాలను ఆర్‌ఆర్‌బీ విడుదల చేసింది. రైల్వేలో ఇచ్చింది తక్కువ పోస్టులే అయినప్పటికీ ఈ పరీక్ష దేశంలోని అతిపెద్ద రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లలో ఒకటిగా మారనున్నట్లు తెలుస్తోంది. ఎందుకంటే గతేడాది సెప్టెంబర్ నుంచి అక్టోబర్ 2024 వరకు దరఖాస్తు ప్రక్రియ ముగియగా.. కేవలం 11 వేల పోస్టులకు దేశ వ్యాప్తంగా ఏకంగా 1.21 కోట్ల మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు మరి. భారతీయ రైల్వేలోని వివిధ జోన్‌లలో ఖాళీలను భర్తీ చేసేందుకు ఇచ్చిన ఈ నోటిఫికేషన్‌కు ఇంత భారీ సంఖ్యలో కనీవినని రీతిలో దరఖాస్తులు రావడం విశేషం. దేశంలో పెరిగిపోతున్న నిరుద్యోగితకు ఇదొక ఉదాహరణ మాత్రమే.

# మనమిత్ర వాట్సాప్ ద్వారా కొత్త రేషన్ కార్డులు



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో అర్హత ఉండి రేషన్ కార్డ్ లేకపోతే వాట్సాప్‌లో అప్లై చేస్తే సరి. కార్డు మీ ఇంటికే వచ్చేస్తుంది. 9552300009 వాట్సాప్ నెంబర్‌కు హాయ్ అని మేసేజ్ చేసి ఈ సేవలు పొందవచ్చు. కాగా ఏపీ ప్రభుత్వం కొత్తగా రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించి మే 15 నుంచి వాట్సప్ గవర్నెన్స్‌లో ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఏపీ ముఖ్యమంత్రి ఆదేశించారు. మన మిత్ర కింద రేషన్ సేవలు అందించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. అదే విధంగా రేషన్ కార్డులు కావాల్సిన వారు సచివాలయాల్లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. మే 7వ తేదీ నుంచి జూన్ 7వ తేదీ వరకు గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా కొత్త బియ్యం కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. అదే విధంగా పాత కార్డుల్లో మార్పులు, చేర్పులు చేసుకోవచ్చు. అదే సమయంలో రేషన్ సరుకుల పంపిణీ, దీపం-2 పథకం అమలు, ధాన్యం సేకరణలో ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా అవకతవకలు జరగకుండా మొత్తం వ్యవస్థను పునర్వ్యవస్థీకరించాలని పౌరసరఫరాల శాఖ అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్దేశించారు. ప్రజల్లో పూర్తి సంతృప్తి చెందేలా సేవలు అందించాల్సి ఉందన్నారు. ఎక్కడా రేషన్ బియ్యం రీ సైక్లింగ్ జరగకుండా చూడాలన్నారు. రైస్ కార్డుల్లో పేర్లు నమోదైనప్పటికీ, జీఎస్‌డబ్ల్యుఎస్ డేటాలో లేని 79,173 మంది వివరాలపై వెంటనే పరిశీలన చేసి సరిచేయాలన్నారు.

**3.94 కోట్ల మందికి ఈ కేవైసీ పూర్తి :** రాష్ట్రంలో ప్రస్తుతం 1,46,21,223 రైస్ కార్డులు ఉండగా, అందులో 4,24,59,028 మంది సభ్యులున్నారు. వీరిలో ఇప్పటికే 3.94 కోట్ల మంది మాత్రమే ఈ కేవైసీ చేయించుకున్నారు. ఇంకా 23 లక్షల మంది ఈ కేవైసీ చేసుకోవాల్సి ఉంది. 0 నుంచి 5 ఏళ్లలోపు చిన్నారులకు, అలాగే 80 ఏళ్లకు పైబడిన వారికి ఈ కేవైసీ నుంచి మినహాయింపు ఇచ్చారు. వచ్చే నెల 30 కల్లా రాష్ట్రంలో అందరికీ ఈ కేవైసీ పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్దేశించింది. అలాగే, ఈ నెల 7 నుంచి కొత్త రైస్ కార్డులకు దరఖాస్తు చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. దీంతో పాటు స్ప్లిట్టింగ్, అడిషన్, డిలీషన్, సరెండర్, అడ్రస్ మార్పు, అప్డేషన్ వంటి 7 సర్వీసులను అందుబాటులోకి తీసుకువచ్చింది. దీనికి విశేష స్పందన వస్తోంది.

**50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ :** గడిచిన ఖరీఫ్ సీజన్లో 35.94 లక్షల మెట్రిక్ టన్నులు, రబీ సీజన్లో 14.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల దగ్గర నుంచి సేకరించామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

# నాని నీకు 24 గంటల సమయం ఇస్తున్నా...

## దమ్ముంటే ఆరోపణలు నిరూపించు

**●మాజీ ఎంపీ కేశినేని నానికి విజయవాడ టీడీపీ ఎంపీ శివనాథ్ (చిన్ని) సవాల్**



విజయవాడ (చైతన్యరథం): మాజీ ఎంపీ కేశినేని నాని చేసిన ఆరోపణలపై విజయవాడ తెలుగుదేశం ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) కౌంటర్ ఇచ్చారు. రాజ్ కసిరెడ్డితో తనకు పరిచయం ఉందని.. నాలుగుసార్లు ఆయనను కలిశానని గుర్తుచేశారు. ఇద్దరం కలిసి ఒక కంపెనీ పెట్టామని దానిని డెవలప్‌మెంట్ చేద్దామని అనుకున్నామని అన్నారు. ఆ కంపెనీ డెవలప్‌మెంట్‌తో సహా ఆరునెలలు అన్నీ ఖర్చులు తానే పెట్టానని స్పష్టం చేశారు. గురువారం విజయవాడలో తన కార్యాలయంలో కేశినేని చిన్ని మీడియాతో మాట్లాడారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డితో రాజ్ కసిరెడ్డికి సాన్నిహిత్యం, అతని వ్యవహారాలు చూసి తాను ఆ కంపెనీలో పెట్టిన పెట్టుబడులు కూడా వదిలేసి రాజ్ కసిరెడ్డితో దూరంగా ఉంటున్నానని స్పష్టం చేశారు. కేశినేని నాని జగన్ దగ్గర పాలేరుగా మారి తనపై ఆరోపణలు చేస్తున్నారని ఎంపీ కేశినేని శివనాథ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్యం కుంభకోణంలో రూ.3200 కోట్ల లిక్కర్ స్కాం జరిగిందని, అందులో సూత్రధారి తాడేపల్లి ప్యాలెస్‌లో ఉన్న వ్యక్తేనని ఎంపీ కేశినేని శివనాథ్ ఆరోపణలు చేశారు. ఆ ప్యాలెస్‌లో రాజ్ కసిరెడ్డితో సహా నలుగురికే ఎంట్రీ ఉందని విమర్శించారు. ఇటీవల హైదరాబాద్‌లో ఈ లిక్కర్ వ్యవహారం దృష్టి మరల్చడానికి ఐదుగురు సమావేశం అయ్యారని చెప్పారు. అందులో ధనుంజయ రెడ్డి, కృష్ణ మోహన్ రెడ్డి, గోవిందప్పతో సహా విజయవాడ పాలేరు కూడా ఉన్నట్టు సమాచారం ఉందని ఆరోపించారు. కేశినేని నానికి చెందిన ఇంటర్నేషనల్, దుబాయ్, అమెరికాలోని రెండు కంపెనీల ద్వారా హవాలా జరిగినట్లుగా వచ్చిన వార్తలను నిగ్గు తేల్చాలని.. అందుకు అవసరమైన ఖర్చు తానే పెట్టుకుంటానని అన్నారు. తన కుటుంబంలో ఐదు, ఆరు కంపెనీలు ఉన్నాయని తెలిపారు. అన్నీ లీగల్‌గానే ఉన్నాయని స్పష్టం చేశారు. విజయవాడ పాలేరుకు చాలా కంపెనీలు ఉన్నాయని, వాటి నిగ్గు కూడా తేల్చండి అంటూ కేశినాని నానిపై కేశినేని శివనాథ్ ఆరోపణలు చేశారు. తనపై వచ్చిన ఆరోపణలపై సీబీఐ విచారణకు తాను సిద్ధమని ఎంపీ కేశినేని శివనాథ్ సవాల్ విసిరారు. తనపై వస్తున్న ఆరోపణలపై విచారణకు సీబీఐకి లేఖ రాస్తున్నానని అన్నారు. రూ. 3600 కోట్లు దోచేసిన జగన్ రెడ్డి సీబీఐ విచారణకు సిద్ధమా అని సవాల్ విసిరారు. కేశినేని నాని, జగన్‌కు 24 గంటలు సమయం ఇస్తున్నా ఆ ఆరోపణలను నిరూపించాలని కేశినేని శివనాథ్ మాస్ సవాల్ విసిరారు.

## ప్రజలకు అండగా నిలిచేది కూటమి ప్రభుత్వమే : ఎమ్మెల్యే రామాంజనేయులు



పెదనందిపాడు (చైతన్యరథం): మహిళలకు పెద్దపీట వేసిన ఘనత ఎన్టీఆర్కు దక్కుతుందని పత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు అన్నారు. గుంటూరు జిల్లా పెదనందిపాడులో గురువారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మహిళలకు కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జగన్ వచ్చి పథకాలను రద్దు చేసి కార్పొరేషన్ నిధులు లేకుండా చేశారని ఆరోపించారు. అవసరాలను గుర్తించి ప్రజలకు అండగా నిలిచేది కూటమి ప్రభుత్వమేనని చెప్పారు. ఈ నెల 20వ తేదీ తర్వాత తల్లికి వందనం, ఆడబిడ్డ నిధులను ప్రభుత్వం విడుదల చేసి వారి ఖాతాల్లో జమ చేస్తుందని చెప్పారు. మహిళలు మూడు నెలల్లో కుట్టు శిక్షణ పూర్తి చేసుకుని నైపుణ్యం పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. ఫ్యాషన్, టెక్నాలజీ కూడా ఏర్పాటు చేస్తామన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు కుట్టు మిషన్లు కూడా ఇస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీదేవి, తెదేపా నాయకులు హనుమంతరావు, చెంచయ్య, శివరామకృష్ణయ్య, శ్రీనివాసరావు, జనసేన నాయకుడు నరేంద్ర పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యం కోసం ఉచిత మెగా వైద్య శిబిరాలు : ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గములో ప్రతి ఒక్కరు ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతో ఉచిత మెగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. గురువారం గుంటూరు 28వ డివిజన్ సీతమ్మ కాలనీలో లలిత సూపర్ స్పెషాలిటీ వారి సౌజన్యంతో ఎమ్మెల్యే గళ్ళా మాధవి మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్ మొదలు కొని థైరాయిడ్, స్త్రీ సంబంధిత సమస్యలకు నిష్ణాతులైన డాక్టర్లతో సేవలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ఈ దైనందిన జీవితంలో పేదలు ఉరుకులు పరుగులు పెడుతూ, తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని, ఈ ఆరోగ్య సమస్యలు ఒకే సారి బయటపడిన సమయంలో తీవ్ర మానసిక, శారీరక, ఆర్థిక ఆందోళనకు గురవుతుంటారని, దీనిని ఆదిలోనే గుర్తించి, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్న లక్ష్యంతో గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో పలు వైద్య సంస్థలతో కలిసి ఉచిత మెగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నాను అని ఎమ్మెల్యే గళ్లా మాధవి తెలిపారు.

## ఆత్మ విశ్వాసమే విజయానికి సోపానం : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

నెల్లూరు (చైతన్యరథం): క్రమశిక్షణ, కష్టపడేతత్వం వున్న వారే విజేతలవుతారన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో ఇంటర్ యూనివర్సిటీ సాఫ్ట్ బాల్ పోటీలలకు సంబంధించి విజేతలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని విజేతలకు ట్రోఫీలు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ... క్రీడలలో రాణించాలంటే కేవలం శారీరక శక్తి మాత్రమే కాదు, సహనం, తోటి ఆటగాళ్లను కలుపుకుపోయే నాయకత్వం లక్షణాలు చాలా అవసరమన్నారు. విజేతలుగా ట్రోఫీలు అందుకున్న క్రీడాకారుల ప్రతిభ మరియు అంకితభావానికి దక్కిన గుర్తింపు ఆమె అభివర్ణించారు. కోచ్‌ల మార్గ దర్శకత్వం, తల్లి తండ్రుల ప్రోత్సాహంతో పాటు అలుపెరుగని క్రీడాకారుల సాధనే గెలుపు అనే లక్ష్యాన్ని చేరువ చేసిందన్నారు. క్రీడలైనా మరే ఇతర యితర రంగమైనా విజయం సాధించాలంటే క్రమశిక్షణ, కష్టపడే తత్వంతో పాటు గెలవగలం అన్న ఆత్మ విశ్వాసం చాలా అవసరమన్నారు. ఆటలో గెలుపు ఓటములు సహజమన్నారు. ఓటమిని కూడా గౌరవంగా స్వీకరించడమే క్రీడా స్ఫూర్తికి నిదర్శనమన్నారు. విక్రమ సింహపురి యూనివర్సిటి అభివృద్ధి పనుల కోసం విపిఆర్ ఫౌండేషన్ తరుపున ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి 15 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, విక్రమ సింహపురి యూనివర్సిటి వైస్ ఛాన్సలర్ అల్లం శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ సునీత తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల కోసం ముఖ్యమంత్రి కష్టపడుతున్నారు

**●నెలరోజుల్లోనే తల్లికి వందనం, అన్నదాతాసుఖీభవ అమలు : ప్రత్తిపాటి**



చిలకలూరిపేట (చైతన్యరథం): రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ప్రభుత్వ శ్రమను దృష్టిలో పెట్టుకొని, అధికార యంత్రాంగం ఉన్నంతలో ప్రజలకు మంచి చేస్తోందని, కష్టాలు.. సమస్యలు ఉన్నప్పటికీ వాటిని అధిగమిస్తూనే ప్రభుత్వ పథకాలు, విధానాలపై వివిధ శాఖల అధికారులు ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలు, అవినీతితో గాడితప్పిన రాష్ట్రాన్ని సక్రమమార్గంలో నడిపిస్తూనే, ప్రజలకు మెరుగైన సంక్షేమం అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతగానో కష్టపడుతున్నారనే వాస్తవాన్ని ప్రజలు గ్రహించాలని ప్రత్తిపాటి సూచించారు. మండలంలోని పసుమర్రు గ్రామంలో రాష్ట్ర పశువైద్యవిభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సబ్సిడీ పశు గ్రాస పంపిణీని ప్రత్తిపాటి గురువారం ప్రారంభించారు. ప్రభుత్వం పాడి పశువుల పెంపకానికి అందించే ప్రోత్సాహకాలు, సబ్సిడీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు.

**చంద్రబాబు కష్టాన్ని, ఆలోచనల్ని ప్రజలు గుర్తించాలి**

నెలరోజుల వ్యవధిలోనే తల్లికి వందనం, అన్నదాతా సుఖీభవ పథకాలను కూటమిప్రభుత్వం ప్రారంభించబోతోందని ప్రత్తిపాటి తెలిపారు. సూపర్-6 అమల్లో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీని ఇప్పటికే అమలుచేయడం జరిగిందని, త్వరలోనే తల్లికి వందనం పథకం ఆచరణలో పెట్టనుందన్నారు. పోలవరం, అమరావతిని పూర్తిచేయడమే లక్ష్యంగా చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారని, ఆయన ఆలోచనలు.. కష్టాన్ని ప్రజలు కూడా గుర్తించాలని ప్రత్తిపాటి సూచించారు. విద్యాశాఖ మంత్రి లోకేశ్ విద్యారంగంలో తీసుకొచ్చిన సంస్కరణలు, మార్పులతో అంతిమంగా మేలే కలుగుతుంది తప్ప, ఎవరికీ ఎలాంటి ఇబ్బంది ఉండదని ప్రత్తిపాటి చెప్పారు. త్వరలోనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలచేసి, ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకున్నారన్నారు. గత పాలకులు చేసిన తప్పుల్ని సరిచేయడానికే కూటమిప్రభుత్వానికి ఎక్కువ సమయం పడుతోందని, ప్రజలు కూడా ఈ వాస్తవాన్ని గుర్తించాలన్నారు.

**జగన్ మరోసారి అధికారంలోకి వచ్చి ఉంటే పరిస్థితులు దారుణంగా ఉండేవి**

కూటమిప్రభుత్వంలో ప్రశాంతంగా, సంతోషంగా జీవిస్తున్నామనే నిజాన్ని ప్రతిఒక్కరూ గ్రహించాలని, మరలా జగన్ ప్రభుత్వం వచ్చి, ల్యాండ్ టైటిల్ యాక్ట్ అమలై ఉంటే ప్రజలు వారిభూములు, ఆస్తులు అన్నీ కోల్పోయి కట్టుబట్టలతో రాష్ట్రం విడిచి పోవాల్సివచ్చేదని ప్రత్తిపాటి తెలిపారు. రాత్రికి రాత్రే ఏమీ జరగడం లేదనే అసంతృప్తిని విడనాడి, చంద్రబాబు పాలనలో అందరం స్వేచ్ఛగా జీవిస్తున్నామనే నిజాన్ని తెలుసుకోవాలన్నారు.

## మంగళగిరిలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

**●మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో చెక్కులు పంపిణీ చేసిన స్థానిక నాయకులు**



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరి పట్టణం, మంగళగిరి రూరల్ మండలాలకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను స్థానిక టీడీపీ నాయకులు గురువారం పంపిణీ చేశారు. మంగళగిరి పట్టణంలోని 22వ వార్డుకు చెందిన గోలి అరుణకు రూ.2,54,441, సూర్యనారాయణ నగర్‌కు చెందిన ఆదిమల్ల చిట్టెమ్మకు రూ.81,000, మంగళగిరి మండలం నవులూరు గ్రామానికి చెందిన చదలవాడ లక్ష్మీ సుధాకు రూ. 1.50,000, క్రాపా కోటేశ్వరావుకు రూ.1,30,000 విలువైన చెక్కులు అందజేశారు. చెక్కులు రావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేష్ కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న వాళ్లకి సహాయంగా ముఖ్యమంత్రి సహాయనిధి విడుదల చేయడంతో ప్రజలు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. పార్టీలకతీతంగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, మండల ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మరావు, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు పడవల మహేష్, 22వ వార్డు అధ్యక్షులు కాసిన కొండలరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు రుద్ర కోటేశ్వరావు వడిశా నరేష్, ఆకురాతి నాగేంద్రం, జూట్రు ఏడుకొండలు, కొల్లి వెంకటరావు, కాసులు వేణు, ఇమ్మంది చిన్న కృష్ణ, కొత్త శ్రీనివాసరావు, కొల్లి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగం, ఉపాధి, కల్పించడమే నా ధ్యేయం..!

●ఉచిత టైలరింగ్ శిక్షణ తరగతులను ప్రారంభించిన ఎమ్మెల్యే సురేష్



ఉదయగిరి (చైతన్యరథం): నియోజకవర్గంలోని నిరుద్యోగులకు, మహిళలకు, ఉద్యోగం, ఉపాధి, అవకాశాలు కల్పించడమే నా ధ్యేయమని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. గురువారం వింజమూరు ప్రజా పరిషత్ కార్యాలయంలోని శ్రీ శక్తి భవన్‌లో ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ వారి సహకారంతో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ తరగతులను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేతుల మీదుగా ప్రారంభించారు. రిబ్బన్ కటింగ్ చేసిన అనంతరం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కుట్టు మిషన్ తొక్కి మహిళలను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో 8 మండలాలలో టైలరింగ్ శిక్షణ తరగతులు జరుగుతాయి అన్నారు. ఇప్పటికే మూడు మండలాలలో ప్రారంభించడం జరిగిందన్నారు. మిగతా చోట్ల కూడా త్వరలో ప్రారంభిస్తానని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 1000 మంది వరకు శిక్షణ పొందుతారు అన్నారు. గతంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సుమారు 500 మంది కుట్టు శిక్షణ నేర్చుకున్నారన్నారు. వీరందరికీ కలిపి రెడీమేడ్ బట్టల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే అందరికీ ఉపాధి జరుగుతుందన్నారు. ఆ దిశగా కూడా ప్రయత్నాలు జరుగుతున్నాయి అన్నారు. కోఆర్డినేటర్ పద్మ వీటిని పర్యవేక్షిస్తుందన్నారు. అవకాశాన్ని చక్కగా వినియోగించుకుని ఉచిత కుట్టు మిషన్లు పొందాలని తెలిపారు. అదేవిధంగా పాకిస్తాన్ ఉగ్రవాదులను పోషించి అనేక పర్యాయాలు భారతదేశంపై ప్రయోగించారన్నారు. ఉగ్రవాదుల చేతిలో భరతమాత బిడ్డలు ప్రాణాలు విడిచారన్నారు. వీరిని దీటుగా ఎదుర్కొన్నేందుకు భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఆపరేషన్ సింధూర్ ద్వారా ఉగ్రవాదులు ఉండే తొమ్మిది ప్రాంతాలను భూస్థాపితం చేశారన్నారు. ఇంకా కూడా పూర్తిస్థాయిలో ఉగ్రవాదులను మట్టుపెట్టాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. దీనికి నియోజకవర్గం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. భారత పౌరులు అందరూ ఒక సైన్యం వలె ఎటువంటి పరిస్థితుల్లో వచ్చిన ఎదుర్కోవాలన్నారు. భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు.

## నూతన రేషన్ కార్డు కోసం వెంటనే దరఖాస్తు చేసుకోండి : ధర్మవరం సుబ్బారావు

● నెల్లూరులో ఇంటింటికి వెళ్లి ప్రజలు అవగాహన కల్పించిన టీడీపీ నేతలు



నెల్లూరు సిటీ (చైతన్యరథం): ప్రజల వద్దకే రేషన్ కార్డు, కొత్త దరఖాస్తు ఫారాలు అందిస్తున్నామని టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు వ్యాఖ్యానించారు. గురువారం నెల్లూరు నగరంలోని 47వ డివిజన్‌లో ఇంటింటికి వెళ్లి నూతన రేషన్ కార్డు దరఖాస్తుదారుల పేర్లను సేకరించారు. అనంతరం ధర్మవరం సుబ్బారావు మాట్లాడుతూ... నూతన రేషన్ కార్డులకు ప్రభుత్వం అనుమతులు జారీ చేసిందని, అర్హులైన ప్రతిఒక్కరూ రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. జూన్ 7వ తేది ఆఖరు కావడంతో కొత్త రేషన్ కార్డులో మార్పులు, చేర్పులు ఉంటే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని కోరారు. 47 డివిజన్ టీడీపీ ఇన్‌ఛార్జ్ గణేష్ కుమార్ స్వయంగా పాల్గొని స్థానిక 52, 53, 64, 65, 66 బూత్‌లలో పర్యటించారు. గడపగడపకు వెళ్లి కొత్త రేషన్ కార్డు కొరకు దరఖాస్తు ఫారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీలో కార్యకర్తలకు సముచిత స్థానం

ఎర్రగొండపాలెం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలకు సముచిత స్థానం ఉంటుందని టీడీపీ ఎర్రగొండపాలెం ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. మండలంలోని దేవరాజుగట్టులోని ప్రైవేటు కళాశాలలో మండలంలో టీడీపీ అనుబంధ సంఘాల కమిటీ ఎంపిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ పార్టీ నాయకులు, కా ర్యకర్తలు ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్న ప్రభుత్వ పనితీరును ప్రజలకు వివరించాలన్నారు. గత ప్రభుత్వం చేసిన అరాచకాలతో రాష్ట్రం దివాలా తీసిన సంగతిని ప్రజలకు వివరించి, టీడీపీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తెలియజేయాలన్నారు.

## నాభూతో నభవిష్యత్తు అనే విధంగా మహానాడు

● వచ్చే అతిథుల కోసం వసతి ఏర్పాట్లు పూర్తి : ఆర్. శ్రీనివాస్‌రెడ్డి



కడప (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న మహానాడు కార్యక్రమాన్ని నభూతో నభవిష్యత్తు అనే విధంగా నిర్వహిస్తామని కడప జిల్లా టీడీపీ అధ్యక్షులు, ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులురెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమానికి వచ్చే అతిథుల కోసం వసతి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. గురువారం కడపలో శ్రీనివాసులు రెడ్డి విలేకరలతో మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి తొలి రోజు 40 వేల మంది అతిథులు హాజరవుతున్నారన్నారు. 12 జిల్లాల నుంచి వచ్చే వారి కోసం వసతి ఏర్పాట్లు చేశామని చెప్పారు. ఈ జిల్లాల్లో తొలిసారి పసుపు పండుగ మహానాడు జరుగుతుందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమ నిర్వహణ కోసం కమిటీలు వేసి వాటి ద్వారా మహానాడును విజయవంతం చేస్తామన్నారు. ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎక్కడా ఎటువంటి సమస్య లేకుండా ఏర్పాట్లు చేశామని తెలిపారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు చెందిన శాసనసభ్యులను కలుపుకుని ఈ మహానాడును విజయవంతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. సోమవారం నుంచి పూర్తి స్థాయి పనులు ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. జిల్లాలోని లాడ్జిలు, కళ్యాణ మండపాలుతోపాటు స్కూళ్లు అన్నింటిలో వసతి ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 9063596644 ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. మహానాడు ముగింపు రోజు.. అంటే మూడవ రోజు ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామన్నారు.

## 11నెలల్లో 250కోట్లు రూపాయల సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం

●సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీలో ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం (చైతన్యరథం): కేవలం 11నెలల్లో 250రూపాయలు పేద ఆరోగ్యం కోసం సీఎంఆర్ఎఫ్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు అందించిన సాయమని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. తన క్యాంప్ కార్యాలయంలో ఆయన ఇవాళ ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం 11మందికి 13.34కోట్ల రూపాయల చెక్కులను అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యేకి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈ 11నెల కాలంలోనే కోటిన్నర లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసినట్టు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పేదల ఆరోగ్యం విషయంలో చాలా ఉదారంగా స్పందిస్తున్నారని.. అందుకే ఇప్పటికే 250కోట్ల రూపాయల సీఎంఆర్ఎఫ్ కింద సాయం అందించారన్నారు. గత ప్రభుత్వంలో తమ పార్టీ వారికే సీఎంఆర్ఎఫ్ సాయం అరకొరగా ఉండేదన్నారు. అలాగే ఆరోగ్య శ్రీ బిల్లులు కూడా చెల్లించకుండా నిర్లక్ష్యం వహించారన్నారు. ఇప్పుడు ఆ బిల్లులన్నీ ముఖ్యమంత్రి చెల్లించి పేదలకు వైద్యం అందేలా చూస్తున్నారన్నారు. ఎవరికైనా అత్యవసర సమయాల్లో ఎల్ఓసీ ద్వారా కూడా సాయం చేస్తున్నారన్నారు. మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబుకు అనంతపురం జిల్లా అంటే ప్రత్యేక అభిమానం అని అందుకే ప్రాజెక్టుల విషయంలో ప్రత్యేకంగా దృష్టి సారించారన్నారు. శుక్రవారం రోజు హంద్రీనీవా కాలువ వెడల్పు పనులను పరిశీలిస్తున్నట్టు చెప్పారు.

## అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం : కందుల నారాయణరెడ్డి



మార్కాపురం (చైతన్యరథం): అన్నదాతలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలిపారు. మార్కెట్ యార్డులో ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో నియోజకవర్గంలోని రైతులకు రాయితీపై అందిస్తున్న వ్యవసాయ వ్యక్తిగత పరికరాలు, పచ్చిరొట్ట విత్తనాలను బుధవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ ఈ ఏడాది నుంచి రైతులకు పె ట్టుబడి సాయం రూ.20వేలను త్వరలో రైతులకు అందజే యనున్నట్లు తెలిపారు. వర్షం, ఈదురు గాలులకు నష్టపోయిన పంటలకు పరిహారం చెల్లించి రైతులను ఆదుకుంటామన్నారు. ఏడీఏ బాలాజీనాయక్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని నాలుగు మండలాలలో 50 శాతం రాయితీతో 99 మంది రైతులకు వ్యవసాయ పరికరాలు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కాపురం, తర్లుపాడు, కేకేమిట్ల, పొదిలి మండలాల వ్యవసాయ అధికారులు, మార్కెట్ యార్డు సిబ్బంది, టీడీపీ నాయకులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

**పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని కలుజువ్వలపాడు పంచాయతీకి మంజూరైన కొత్త ట్రాక్టర్‌ను ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా ట్రాక్టర్‌ను నడిపారు. అనంతరం మాట్లాడు తూ.. గ్రామాల అభివృద్ధి కోసం పంచాయతీలకు ట్రాక్టర్లను మంజూరు చేసిందన్నారు. చెత్తను డంపింగ్ యార్డులకు తరలించేందుకు ట్రాక్టర్‌లను ఉపయోగించి పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ శిఖామణి, పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ, టీడీపీ నాయకులు అచ్చిరెడ్డి, మహేష్, నాగార్జునరెడ్డి, రామకృష్ణారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, ఏసుదా సు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు గురైన బాధితులకు పరిహార అందజేత



చీరాల (చైతన్యరథం): గత ఆదివారం కురిసిన భారీ వర్షానికి పాత చీరాల కొత్తపాలెంలోని పలువురి రైతులకు చెందిన మూగజీవాలు పిడుగుపాటుకు గురయ్యాయి. బాధిత కుటుంబాలను గురువారం నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే ఎం.ఎం కొండయ్య పరామర్శించి పరిహారం అందజేశారు. పాత చీరాల కొత్తపాలెంకు చెందిన నాయుడు మనోహర్‌రెడ్డికి చెందిన రెండు ఎద్దులు చనిపోయిగా రూ.80 వేలు అందజేశారు. హరి ప్రసాద్ నగర్‌లో కే.శ్రీనివాసరెడ్డి అనే రైతుకు చెందిన గేదెపై పిడుగు పడిచనిపోగా రూ.50వేలు పరిహారం అందజేశారు. కొత్తపేటలో కటకం మహేశ్వరరావు అనే రైతు గేదెపై పిడుగుపడి చనిపోవుగా వారికి రూ.50 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, ఎమ్మార్వో అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కడ(ప)ట నాయకుడా...! ఇకనైనా కళ్లు తెరువు..!!

●మహిళలకు మంచి చేస్తుంటే కళ్లలో నిప్పులు పోసుకుంటున్న మాజీ సీఎం

●మీ సాక్షి లో తప్పుడు రాతలు రాయిస్తూ విషప్రచారం చేస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు

●కుట్టుమిషన్ల పంపిణీపై ఆరోపణలు చేస్తున్న జగన్ సహా వైసీపీ నేతలకు 'వీరంకి' హెచ్చరిక



కడప (చైతన్యరథం): సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధిని, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తోందని, గత అయిదేళ్లపాటు రాష్ట్రంలో అరాచక, అకృత్య, అవినీతి పాలన సాగించి రాష్ట్రాన్ని అభివృద్ధిలో మూడుదశాబ్దాల వెనక్కి తీసుకువెళ్లిన జగన్‌కు కూటమి పాలనను చూసి కళ్లు కుట్టేస్తున్నాయని, మహిళలకు మంచి చేస్తుంటే జగన్ కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారని, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే జగన్ తన మానసపత్రికలో తప్పుడు కథనాలతో ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకటగురుమూర్తి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జగన్ పత్రికలో ప్రభుత్వం అమలు చేస్తున్న కుట్టుమిషన్ల పథకంపై వచ్చిన కథనంపై గురుమూర్తి మంగళవారం తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు ఆయన ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సంద్భంగా గురుమూర్తి మాట్లాడుతూ.. అసత్యాలు, అభూత కల్పనలతో అభివృద్ధి.. సంక్షేమ పథకాలపై జగన్ నీళ్లు చల్లుతూ విష ప్రచారానికి తెరతీశారని, తన హయాంలో ఏమాత్రం మంచి చేయని జగన్ ఎన్డీఏ ప్రభుత్వం చేస్తున్న మంచిని చూసి ఓర్వవలేనితనంతో ప్రజలను రెచ్చగొట్టాలని చూస్తున్నారని, ప్రభుత్వంపై బురదచల్లాలని ప్రయత్నిస్తున్నారని, అటువంటి ఆటలు సాగనివ్వమని హెచ్చరించారు. బడుగు బలహీన వర్గాలకు రాజకీయ, సామాజిక గుర్తింపుతో పాటు ఆర్థికాభివృద్ధి కల్పించడమే లక్ష్యంగా టీడీపీ ఆవిర్భవించిందని, టీడీపీ అంటేనే బీసీలు... బీసీలు అంటేనే టీడీపీ అని, అన్న ఎన్టీఆర్ నుంచి నేటి సీఎం చంద్రబాబు వరకు బీసీల అభ్యున్నతికి అధిక ప్రాధాన్యం ఇస్తూ వస్తున్నారని, ఈ విషయం బీసీ వర్గాలందరికీ తెలుసన్నారు. తన హయాంలో బీసీలను నిలువెల్లా మోసం చేసిన కడ(ప)ట నాయకుడు జగన్ పార్టీని గింగిరాలు తిప్పించి 11 స్థానాలకే పరిమితం చేసిన సంగతిని మర్చిపోతే ఎలా, ఇకనైనా కళ్లు తెరువు జగన్ అంటూ గురుమూర్తి హెచ్చరించారు. మహిళలకు మంచి చేయడాన్ని జగన్‌రెడ్డి తట్టుకోలేకపోతున్నాడని, మహిళలంతా సీఎం చంద్రబాబుకు, టీడీపీకి అండగా ఉంటే... రాజకీయంగా తాను సమాధి కావడం తథ్యమని భావించిన జగన్‌రెడ్డి... తప్పుడు ప్రచారానికి తెరతీశాడని నిప్పులు చెరిగారు. తన విషపత్రిక సాక్షిలో తప్పుడు రాతలు రాయించి... విషం చిమ్ముతున్నాడని, అమ్మ పెట్టదు... అడుక్కు తినవ్వొద్దు అన్నట్లు... జగన్ మంచి చేయడు... సీఎం చంద్రబాబు మంచి చేస్తే తట్టుకోలేకపోతున్నాడని, గత 5 ఏళ్ల పాలనలో మహిళలను, బీసీలను, ఎస్సీలను, ఎస్టీలను, యువతను... ఇలా అన్ని వర్గాల వారిని జగన్ మోసగించాడని మండిపడ్డారు. స్వయం ఉపాధి పథకాలను నిలిపివేసి, కార్పొరేషన్లను నిర్వీర్యం చేసి.. ఎస్సీ, ఎస్టీ, బీసీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించి... బడుగు, బలహీన వర్గాలకు తీవ్ర అన్యాయం చేసిన అపరిచితుడు జగన్ అంటూ గురుమూర్తి నిప్పులు చెరిగారు. సీఎం చంద్రబాబు అధికారంలోకి రాగనే బడుగు బలహీ వర్గాల ప్రజలకు పెద్దపీట వేస్తున్నారని, రాష్ట్రంలో లక్ష మందికి పైగా మహిళలకు కుట్టు మిషన్లు ఉచితంగా అందజేసి... వారికి టైలరింగ్‌లో శిక్షణ ఇవ్వాలని సీఎం చంద్రబునాయుడు నిర్ణయించారని, ఒక్కో యూనిట్‌కు రూ.21,798లు వ్యయం అవుతోందని, అందులో శిక్షణకే రూ.15,559లు వెచ్చిస్తున్నామని, వాస్తవంగా స్కిల్ డవలప్‌మెంటట్ ద్వారా గంటకు రూ.49లు చొప్పున్న 360 గంటల పాటు శిక్షణ కోసం రూ.17,640లు వ్యయమవుతోందని, బీసీ కార్పొరేషన్ మాత్రం రూ.15,559లనే వెచ్చిస్తోందని, ఇలా ఒక్కో అభ్యర్థికి రూ.15,559లకే వెచ్చించడం ద్వారా రూ.19,80,55,312లు ఆదా చేశామన్న ఇంగితం కూడా లేకుండా తన పత్రికలో తప్పుడు రాతలు రాయిస్తే జగన్‌కు రాజకీయ సమాధి తప్పదని గురుమూర్తి తీవ్రస్థాయిలో హెచ్చరించారు.

## టీడీపీ సభ్యత్వంతో భరోసా : పరిటాల శ్రీరామ్

ధర్మవరంరూరల్ (చైతన్యరథం): మండలంలోని సీతారంపల్లి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త మారుతి ఈ ఏడాది జనవరి 11న రోడ్డు ప్రమాదంలో మరణించాడు. అతను టీడీపీ కార్యకర్తగా సభ్యత్వ నమోదు చేయించుకొని ఉండటంతో ఇన్సురెన్స ద్వారా రూ. ఐదు లక్షలు బాధిత కుటుంబానికి జమ అయింది. దీంతో బుధవారం టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్ మండల నాయకులతో కలిసి ఆ గ్రామానికి వెళ్లి మారుతి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేనేత కుటుంబాలకు అండగా కూటమి ప్రభుత్వం : ఆర్ శ్రీనివాస్‌రెడ్డి



మగ్గంపై స్వయంగా చీరను నేస్తున్న టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి

కడప (చైతన్యరథం): చేనేత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, కడప జిల్లా టీడీపీ అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు. గురువారం ఒంటిమిట్ట మండలంలో మాధవరం హ్యాండ్లూమ్ ఫెసిలిటీ సెంటర్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా స్వయంగా మగ్గంపై కూర్చోని నేత నేశారు. మాధవరం చేనేత కళాకారుల వస్త్రాలు చాలా అందంగా ఉంటాయని ఒక్క వస్త్రం తయారు చేయడానికి వారు వెచ్చించే సమయం, కళా నైపుణ్యం చాలా గొప్పదని పేర్కొన్నారు. చేనేత కళాకారులను ఆదుకోవడానికి కూటమి ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సాహకాలను అందిస్తుందన్నారు. నేతన్నలకు సబ్సిడీ రుణాలతో పాటు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని అన్నారు. చేనేత కళాకారుల తయారు చేసే ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా మార్కెంట్ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.


## కష్టాల్లో ఉన్న కుటుంబాలకు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆర్థిక సాయం

పుట్టపర్తి (చైతన్యరథం): ఓడిసి మండలం దబురువారిపల్లిలో ఉత్తమ్మ కుటుంబాన్ని మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి పరామర్శించారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అలాగే జంబులవాండ్ల పల్లి గ్రామంలో ఆర్టీసీ డ్రైవర్ జయచంద్ర, వారి కుటుంబసభ్యులు తిరుపతిలో యాక్సిడెంట్‌కు గురై జయచంద్ర మనవరాలు హరిప్రియ (11)అక్కడకక్కడే మృతి చెందగా మిగతా కుటుంబ సభ్యులు గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆ కుటుంబ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కొంత ఆర్థిక సహాయం అందజేశారు.



## రుణం తీసుకున్న ప్రతి మహిళ క్రమం తప్పకుండా చెల్లించాలి

- ప్రైవేటు రుణాలు తీసుకుని మహిళలు మోసపోవద్దు.. పరిటాల సునీత
- 3.41కోట్ల స్త్రీ నిధి రుణాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సునీత
- ప్రజలు ఒక్కసారి చేసిన తప్పువల్ల రాష్ట్రం అధోగతిపాలైంది
- ఈ నెలలోనే అమ్మకు వందనం, అన్నదాత సుఖీభవ



రాప్తాడు (చైతన్యరథం): స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు తీసుకున్న రుణాన్ని క్రమం తప్పకుండా చెల్లించాలని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండల కేంద్రంలో డీ.ఆర్.డి.ఏ ఆధ్వర్యంలో స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు స్త్రీనిధి రుణాలు పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా మొత్తం 106 సంఘాల్లోని 398మంది మహిళలకు 3.41కోట్ల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీ.ఆర్.డి.ఏ అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఒకప్పుడు వంటిళ్లు, పొలం పనులు తప్ప వేరే లోకం తెలియని మహిళలను పురుషులతో సమానంగా వ్యాపారం చేసే స్థాయికి తీసుకొచ్చింది.. ముఖ్యమంత్రి చంద్రబాబేనన్నారు. అప్పట్లో మహిళల్ని చూసి మగవాళ్ల ఎగతాళి చేసే వారని.. కానీ ఇప్పుడు వారు కూడా మహిళల మీద ఆధారపడే పరిస్థితి వచ్చిందన్నారు. ఇప్పుడు తీసుకున్న రుణాన్ని క్రమం తప్పకుండా చెల్లించాలని సూచించారు. ఈ రుణాలను ఇంట్లో వస్తువులు కొనుగోలు చేసేందుకు కాకుండా స్వయం ఉపాధి కోసం వినియోగించుకోవాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గతంలో ఒక్కొక్క మహిళకు 10వేల రూపాయలు పసుపు కుంకుమ డబ్బు ఇచ్చారని గుర్తు చేశారు. కానీ ఆ ఎన్నికల్లో మోసం చేశారని.. ఆతర్వాత ఐదేళ్లు ప్రజలు ఎంత ఇబ్బంది పడ్డారో అందరూ చూశారన్నారు. అప్పుడే ముఖ్యమంత్రిగా మళ్లీ చంద్రబాబు వచ్చి ఉండి ఉంటే హంద్రీనీవా ప్రాజెక్టు పూర్తి చేసి.. పేరూరు జలాశయానికి నీరు కూడా వచ్చేదన్నారు. రాష్ట్రం అధోగతి పాలైందని తెలుసుకుని మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబును తెచ్చుకున్నామన్నారు. కచ్చితంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తారన్నారు. ఈ నెలలోనే అమ్మకు వందనం కింద ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా వారందరికీ 15వేల చొప్పున అలాగే అన్నదాత సుఖీభవ డబ్బు ప్రతి రైతుకు అందుతుందన్నారు. కొత్త రేషన్ కార్డులకు కూడా దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులు చేసుకోవచ్చన్నారు. మరోవైపు కొత్త పింఛన్లు కూడా త్వరలోనే వస్తాయని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

## రాయచోటి కేంద్రంగా ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయాలి

●సీఎం చంద్రబాబుకు వినతిపత్రం అందజేసిన మంత్రి మండిపల్లి



రాయచోటి(చైతన్యరథం): అన్నమయ్య జిల్లాలో రాయచోటి కేంద్రంగా నూతన కలెక్టర్, ఎస్పీ కార్యాలయాల ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబునాయుడుకి రాష్ట్ర రవాణా యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిని మరింత అభివృద్ధి చేయడానికి జిల్లా స్థాయి ప్రభుత్వ కార్యాలయాల సముదాయాల ఏర్పాటు అత్యవసరమని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ మేరకు అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని కలిసి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. నూతన కలెక్టర్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయాన్ని రాయచోటిలో త్వరితగతిన ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. శ్రీనివాసపురం వద్ద నిర్మాణంలో ఉన్న రిజర్వాయర్ పనులు ఆలస్యం అవుతున్న నేపథ్యంలో, హంద్రీ-నీవా సుజల ప్రవంతి పథకం కింద రూ.290 కోట్ల నిధులను మంజూరు చేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ రిజర్వాయర్ పూర్తయితే రాయచోటి నియోజకవర్గంలోని అనేక గ్రామాలకు సాగునీరు అందుబాటులోకి వస్తుందని మంత్రి తెలిపారు. అంతేగాక, రాయచోటి నియోజకవర్గంలో మిగిలిన మున్సిపాలిటీల్లో నెలకొన్న సాగునీటి సమస్యలపై కూడా మంత్రి చంద్రబాబునాయుడికి వివరించి, తక్షణ పరిష్కారం కోసం నిధుల కేటాయింపు జరగాలని కోరారు. ఈ అభ్యర్థనలు అన్నింటి ద్వారా వెనుకబడిన రాయచోటి నియోజకవర్గవర్గంతో పాటుగా, నూతన జిల్లా అభివృద్ధికి పునరుజ్జీవనం లాభిస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

# రెచ్చగొడితే చావుదెబ్బ తీస్తాం



- పాకిస్థాన్‌కు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరిక
- ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుందని అఖిలపక్ష సమావేశంలో స్పష్టీకరణ
- 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారని వెల్లడి

న్యూఢిల్లీ: కుతంత్రాలు చేస్తూ కపట నాటకాలాడితే చావుదెబ్బ తీస్తామంటూ పాకిస్థాన్‌ను భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు. దేశ సమగ్రతే తమకు అత్యంత ప్రధానమని చెప్పిన ఆయన.. భారత సార్వభౌమత్వాన్ని ఎవరూ సవాల్ చేయలేరని ఉద్ఘాటించారు. దాడులకు ప్రతి దాడులు తప్పవు. దేశ సమగ్రత, భద్రతే మాకు ముఖ్యం. మరిన్ని సైనిక దాడులకు సిద్ధంగా ఉన్నామని పాకిస్థాన్‌కు తేల్చి చెప్పారు. ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోందన్న ఆయన.. భారతదేశ సహనాన్ని పరీక్షించొద్దని పాక్‌కు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్లోని ఉగ్ర స్థావరాలపై మెరుపు దాడులతో విరుచుకుపడిన ఆపరేషన్ సిందూర్ లో కనీసం 100 మంది ఉగ్రవాదులు హతమైనట్లు రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. 'ఆపరేషన్ సిందూర్' గురించి వివరించేందుకు కేంద్రం గురువారం అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. ఇందులో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. దేశమంతా ఐక్యంగా నిలబడాలంటూ ప్రధాని మోదీ ఇచ్చిన సందేశాన్ని సమావేశంలో వినిపించారు. తొమ్మిది ఉగ్ర స్థావరాలపై అత్యంత కచ్చితత్వంతో దాడులు నిర్వహించాం. దాదాపు 100 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టాం. దీనికి సంబంధించిన మరింత సమాచారం కోసం ఎదురుచూస్తున్నాం. ప్రస్తుతం ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయన్న ఆయన ఈ ఆపరేషన్‌కు సంబంధించిన పూర్తి వివరాలను ఇప్పుడే వెల్లడించలేం. ఈ ఉద్రిక్తతలను పెంచాలన్న ఉద్దేశం మాకు లేదు. కానీ, పాక్ రెచ్చగొట్టే చర్యలకు పాల్పడితే మాత్రం.. వెనక్కి తగ్గేదే లేదు. ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుందని వెల్లడించారు.

### రాజకీయాలకు తావులేదు: కిరణ్ రిజిజు

సమావేశం అనంతరం కేంద్రమంత్రి కిరణ్ రిజిజు మీడియాతో మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్ వివరాలు, ప్రభుత్వ ఉద్దేశాలను ప్రతిపక్ష నేతలకు రక్షణమంత్రి వివరించారు. అయితే, ఇది కొనసాగుతున్న ఆపరేషన్ గనుక.. సాంకేతిక అంశాలను ఆయన వెల్లడించలేకపోయారు. ప్రతిపక్షాలు అత్యంత పరిణతితో వ్యవహరించాయి. ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. ఈ అంశంలో రాజకీయాలకు తావులేదని రిజిజు వెల్లడించారు.

### ఐక్యంగా నిలబడుతాం: రాహుల్

లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. "ఆపరేషన్ సిందూర్‌పై ప్రతిపక్షాలు ఐక్యంగా నిలిచి ప్రభుత్వానికి అండగా ఉంటున్నాయన్నారు. దేశం కోసం కేంద్రం తీసుకునే చర్యలకు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నాం. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని, కొనసాగుతోందని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారని రాహుల్ పేర్కొన్నారు.

పహల్గాం ఉగ్రదాడి తర్వాత అఖిలపక్ష భేటీ జరగడం ఇది రెండోసారి. పార్లమెంట్ ప్రాంగణంలో జరిగిన ఈ భేటీకి కేంద్రం తరపున మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, ఎస్ జైశంకర్, జేపీ నడ్డా, నిర్మలా సీతారామన్ పాల్గొన్నారు. విపక్ష నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, సందీప్ బందోపాధ్యాయ్, టీఆర్ బాలు, తదితరులు పాల్గొన్నారు. రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షత వహించారు.

### రెచ్చగొడితే తీవ్ర పరిణామాలు: రాజ్‌నాథ్

పాకిస్థాన్లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సంగతి తెలిసిందే. దీంతో భారత్‌లోని సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు చేపట్టేందుకు పాక్ యత్నించగా.. వీటిని భారత దళాలు దీటుగా తిప్పికొట్టాయి. ఈ క్రమంలో రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ సహనాన్ని అలుసుగా తీసుకుంటే ఆపరేషన్ సిందూర్ తరహా మరిన్ని చర్యలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. దేశరాజధానిలో గురువారం జరిగిన నేషనల్ క్వాలిటీ కాంక్లేవ్‌లో ఆయన మాట్లాడుతూ దేశభద్రతకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోమని స్పష్టంచేశారు. మేం ఎల్లప్పుడూ సంయమనంతో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తాం. చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడాన్ని విశ్వసిస్తాం. దీనర్థం ఎవరైనా మా సహనాన్ని దుర్వినియోగం చేయవచ్చని కాదు. మా సహనాన్ని అవకాశంగా తీసుకోవాలని ప్రయత్నిస్తే.. ఆపరేషన్ సిందూర్ మాదిరిగా తీవ్ర పర్యవసానాలు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు.

### సైన్యంపై ప్రశంసలు..

భారత బలగాలు ఆపరేషన్ సిందూర్‌ను ఊహించని కచ్చితత్వంతో అమలు చేశాయని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఈ ఆపరేషన్లో సాయుధ బలగాలు ధైర్యసాహసాలు ప్రదర్శించాయని ప్రశంసించారు. సామాన్యులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా ఈ ఆపరేషన్ చేపట్టామని, అత్యాధునిక పరికరాలు, సుశిక్షితులైన సాయుధ దళాల పనితీరువల్లే ఇది సాధ్యమైందన్నారు.

## పాక్ గగనతల రక్షణ వ్యవస్థలు ధ్వంసం



- అంతకు ముందు భారత్ సైనికస్థావరాలపై డ్రోన్లు, క్షిపణులతో దాడికి దాయాది దేశం యత్నం
- సమర్థంగా తిప్పికొట్టిన మన బలగాలు
- పాక్ క్షిపణులు ఆకాశంలోనే కూల్చివేత
- పంజాబ్ వ్యవసాయ భూముల్లో పాక్ క్షిపణుల శకలాలు
- లాహెూర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థను కుప్పకూల్చేసిన భారత్

న్యూఢిల్లీ: పాకిస్థాన్ గగనతల రక్షణ వ్యవస్థలపై భారత్ విరుచుకుపడింది. అంతకు ముందు భారత్‌లోని సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని పాకిస్థాన్ డ్రోన్లు, క్షిపణులతో దాడికి దిగగా వాటిని మన బలగాలు సమర్థవంతంగా తిప్పికొట్టాయి.

పాకిస్థాన్‌లో ఉన్న ఉగ్రవాదులే మా లక్ష్యం.. పౌరులు, సైనిక స్థావరాల కాదని భారత్ స్పష్టంగా చెప్పినప్పటికీ.. దాయాది దేశం ఉక్రోశంతో ఊగిపోతోంది. బుధవారం రాత్రి ఉత్తర, పశ్చిమ భారతదేశంలోని అవంతిపుర, శ్రీనగర్, జమ్మూ, పఠాన్‌కోట్, అమృత్‌సర్, కపుర్తలా, జలంధర్, లూథియానా, ఆదంపూర్, భటిండా, చండీగఢ్, నల్, ఫలోడి, ఉత్తరలై, భుజ్ సహా అనేక సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని డ్రోన్లు, క్షిపణులను పాకిస్థాన్ ప్రయోగించింది. భారత సాయుధ దళాలూ ఈ దాడులకు దీటుగా స్పందించాయి. పాక్ దాడులను ఇంటిగ్రేటెడ్ కౌంటర్ యుఎఎస్ గ్రిడ్, వైమానిక రక్షణ వ్యవస్థలు (ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్) సమర్థంగా అడ్డుకున్నాయి.

చైనాకు చెందిన హెచ్క్యూ-9 రక్షణ వ్యవస్థలను ఉపయోగిస్తున్న పాకిస్థాన్.. భారత్లోని సరిహద్దు రాష్ట్రాల్లో డ్రోన్లు, క్షిపణి దాడులకు యత్నించింది. వీటిని తిప్పికొట్టిన భారత్..పాకిస్థాన్లోని ఆయా ప్రాంతాల్లో మోహరించిన గగనతల రక్షణ వ్యవస్థలను భారత సైన్యం లక్ష్యంగా చేసుకుని విరుచుకుపడింది. ఈ క్రమంలోనే లాహెూర్లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసం అయినట్లు భారత రక్షణశాఖ వర్గాలు వెల్లడించాయి. ఉత్తర, పశ్చిమ భారతదేశంలోని సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని పాకిస్థాన్ ప్రయోగించిన అన్ని డ్రోన్లు, క్షిపణులను భారతసేనలు విజయవంతంగా కూల్చేసాయని రక్షణ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. భారతదేశంలోని సైనిక లక్ష్యాలపై దాడికి తగిన ప్రతిస్పందన ఉంటుందని కూడా హెచ్చరించింది. నివేదికల ప్రకారం, భారత భద్రతా బలగాలు ఎస్-400 వైమానిక రక్షణ వ్యవస్థ ద్వారా శత్రుదేశ డ్రోన్లు, క్షిపణులను కుప్పకూల్చాయి. పాక్ దాడులు చేసిందనేందుకు రుజువుగా ఆయా ప్రాంతాల్లో శకలాలు సేకరిస్తున్నాయి. పంజాబ్‌లోని పొలాల్లో క్షిపణి శకలాలను గుర్తించారు. జేతువాల్, మఖాన్ విండి, పంధేర్ గ్రామాల వద్ద పొలాల్లో ఆరు అడుగుల పొడవు ఉన్న శకలాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు అక్కడి పోలీసులు తెలిపారు. ఈ దాడుల్లో పాకిస్తాన్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్ నాశనం అయ్యాయి. భారత్ దాడి చేయాలనుకుంటే.. ఎక్కడ కావాలంటే అక్కడ బాంబులు వేసి రాగలదనే విషయం నిర్ద్వంద్వంగా నిరూపితమయింది.

కాగా, బుధవారం భారత బలగాలు నిర్వహించిన క్షిపణి దాడులను 'బాధ్యతాయుత దాడులు'గా విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ పేర్కొన్నారు. "ఉగ్రవాద మౌలిక సదుపాయాలను కూల్చివేయడం, ఇండియాలో చొరబడే ఉగ్రవాదులను నిర్వీర్యం చేయడంపైనే మేము దృష్టి సారించాం" అని ఆయన అన్నారు.

## పాకిస్థాన్‌తో రాజస్థాన్, పంజాబ్ సరిహద్దులు మూసివేత

- ఆ రాష్ట్రాల్లో హై అలర్ట్
- బహిరంగ ప్రదేశాల్లో ప్రజలు గుమికూడవద్దని ఆదేశాలు జారీ
- అనుమానాస్పదంగా కనిపిస్తే అక్కడికక్కడే కాల్చివేసేలా బలగాలకు ఆదేశాలు
- పంజాబ్‌లో పోలీసుల సెలవులు రద్దు

న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్ తరువాత పాకిస్థాన్ వైపు నుంచి ఎలాంటి దాడులనైనా ఎదుర్కొనేందుకు భారత త్రివిధ దళాలు పూర్తి సన్నద్ధతతో ఉన్నాయి. ఈ క్రమంలో పాక్‌తో సరిహద్దు కలిగి ఉన్న రాజస్థాన్,పంజాబ్ అప్రమత్తమయ్యాయి.ఆయా రాష్ట్రాలలో హై అలర్ట్ ప్రకటించారు. సరిహద్దులను మూసివేసి గస్తీని ముమ్మరం చేశారు. బహిరంగ ప్రదేశాల్లో ప్రజలు గుమికూడవద్దని ఆదేశాలు జారీచేశారు.

పాకిస్థాన్‌తో రాజస్థాన్ 1037 కిలోమీటర్ల పొడవైన సరిహద్దును కలిగి ఉంది. దీనిని పూర్తిగా మూసివేశారు. ఎవరైనా అనుమానస్పదంగా కనిపిస్తే అక్కడికక్కడే కాల్చివేసేలా భద్రతా బలగాలకు ఆదేశాలు జారీ చేశారు. ఇక, భారత వైమానిక దళం పూర్తి అప్రమత్తంగా ఉంది. ఫైటర్ జెట్స్ ప్రొటోకాల్ నేపథ్యంలో జోధ్‌పూర్, కిషన్‌గఢ్, బికనీర్ విమానాశ్రయాలను ఈ నె 9 వరకు మూసివేశారు. గగనతలంలో యుద్ధవిమానాలతో గస్తీ నిర్వహిస్తున్నారు. సరిహద్దుల్లో యాంటీ డ్రోన్ వ్యవస్థతో పాటు క్షిపణి రక్షణ వ్యవస్థలను యాక్టివేట్ చేశారు. గంగానగర్ నుంచి రాణా ఆఫ్ కచ్ వరకు సుఖోయ్-30 ఎంకేఐ జెట్‌లు ఎయిర్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాయి.

ఉద్రిక్తతల నేపథ్యంలో రాజస్థాన్‌లోని బికనీర్, శ్రీ గంగానగర్, జైసల్మేర్, బర్మేర్ జిల్లాల్లో పాఠశాలలను మూసివేశారు. ప్రస్తుతం జరుగుతున్న పరీక్షలను వాయిదావేశారు. పోలీసులు, రైల్వే సిబ్బంది సెలవులు రద్దు చేశారు. అలాగే సరిహద్దు గ్రామాలు హై అలర్ట్‌లో ఉన్నాయి. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలను తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. జైసల్మేర్, జోధ్‌పూర్‌లో అర్ధరాత్రి నుంచి తెల్లవారుజామున 4 గంటల వరకు పూర్తిగా లైట్లను ఆర్పివేయాలని ప్రకటించారు. దీనివల్ల శత్రుదేశం వైమానిక దాడులు చేయడానికి కష్టమవుతుంది.

ఇక, పంజాబ్‌లో పోలీసుల సెలవులను రద్దు చేశారు. ప్రజలు గుమికూడకుండా నిషేధం విధించారు. బహిరంగ సభలపై ఆంక్షలు విధించారు. సరిహద్దుల్లో ఉద్రిక్తత కారణంగా ముఖ్యమంత్రి భగవంత్ మాన్ కూడా అన్ని ప్రభుత్వ కార్యక్రమాలను రద్దు చేసుకున్నారు. సరిహద్దు గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

### చొరబాటుకు యత్నం: ఒకరి కాల్చివేత

భారత్‌లోకి చొరబడేందుకు యత్నించిన పాకిస్థాన్‌కు చెందిన వ్యక్తిని సరిహద్దు భద్రతా దళానికి చెందిన జవాన్లు కాల్చివేశారు. బుధవారం అర్ధరాత్రి పంజాబ్లోని ఫిరోజ్‌పూర్ సెక్టార్లో ఈ ఘటన జరిగింది. చీకటిలో ఉద్దేశపూర్వకంగానే ఆ వ్యక్తి దూసుకురావడాన్ని గమనించి ఈ కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది. తర్వాత మృతదేహాన్ని పోలీసులకు అప్పగించారు. అతని దగ్గర నుంచి పాకిస్థాన్‌లో తయారైన వ్యవసాయ రసాయనాలను స్వాధీనం చేసుకున్నారు.

## సరిహద్దుల్లో ఆగని పాక్ దాడులు

- పౌర నివాసాలే లక్ష్యంగా ఫిరంగి గుళ్లు



శ్రీనగర్: అపరేషన్ సిందూర్‌తో బెంబేలెత్తి విచక్షణ మరిచిన పాకిస్థాన్ నియంత్రణ రేఖ వెంట కాల్పుల విరమణ ఉల్లంఘిస్తూ దాడులను ముమ్మరం చేసింది. జమ్మూ కశ్మీర్లోని రాజౌరీ, మెందార్, పూంచ్, ఉరి, బారాముల్లా, కుప్వారా ప్రాంతాల్లో మెర్టార్లు, భారీ ఫిరంగులతో దాడులు చేస్తోంది. గురువారం కూడా పాకిస్థాన్ దళాలు శతఘ్ని గుండ్లతో పేలుళ్లు కొనసాగించాయి. పౌర నివాసాలే లక్ష్యంగా పాక్ సైన్యం కాల్పులు జరుపుతోంది. దీనికి మన సైన్యం దీటుగా బదులిస్తోంది. పాకిస్థాన్ దాడుల్లో ఇప్పటివరకు 16 మంది సామాన్య పౌరులు ప్రాణాలు కోల్పోయారు.

### సరిహద్దు గ్రామాల ప్రజల భద్రతపై ప్రధాని చర్చ

ఈ క్రమంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రధాని నరేంద్ర మోదీతో కేంద్ర హెూంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ భేటీ అయ్యారు. సరిహద్దు గ్రామాల్లోని ప్రజల భద్రతపై వీరు చర్చించారు. అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే అంశంపై గోవింద్ మోహన్‌తో ప్రధాని మోదీ చర్చించారు. గత 14 రోజులుగా పాక్ బలగాలు కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూనే ఉన్నాయి. ఈ కాల్పుల్లో ఇప్పటివరకు 16 మంది పౌరులు మృతి చెందగా.. 50 మందికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో 44 మంది పూంచ్ సెక్టార్‌కు చెందినవారుగా అధికారులు తెలిపారు. మరణించిన వారిలో ఓ జవాను కూడా ఉన్నారు. పాక్ దాడుల్లో గాయపడి 5వ ఫీల్డ్ రెజిమెంట్‌కు చెందిన లాన్స్ నాయక్ దినేశకుమార్ అమరుడైనట్లు అధికారులు ధ్రువీకరించారు.

ఐసీ-814 హైజాక్‌లో మాస్టర్‌మైండ్

# అబ్దుల్ రవూఫ్ ఖతం..!



ఆపరేషన్ సిందూర్‌లో భారత్ చిరకాల ప్రతీకారం కూడా తీరింది. 1999లో ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానం ఐసీ–814 హైజాక్‌లో మాస్టర్‌మైండ్, జైషే ఉగ్రవాది అబ్దుల్ రవూఫ్ అజహర్ కూడా హతమయ్యాడు. బహావల్‌పూర్‌లోని మర్కజ్ సుబాన్ కాంప్లెక్స్‌పై భారత్ విరుచుకుపడింది. ఈ దాడిలో జైషే మొహమ్మద్ చీఫ్ మసూద్ అజర్ కుటుంబ సభ్యులు, సన్నిహితులు కలిపి 14మంది మరణించారు. వీరిలో రవూఫ్ అజహర్ కూడా ఉన్నట్టు తెలుస్తోంది. ఈ దాడిలో అజహర్ సోదరి, ఆమె భర్త, మేనల్లుడు, అతడి భార్య సహా పలువురు మృతి చెందినట్టు చెబుతున్నారు.

రవూఫ్ అజహర్ పలు ఉగ్రదాడుల్లో నిందితుడు. వాల్ స్ట్రీట్ జర్నల్ పత్రిక జర్నలిస్టు డేనియల్ పెర్ల్ హత్యలోనూ ఇతడు ఉన్నాడు. 2002లో ఉగ్రవాదంపై రీసెర్చ్ చేస్తున్న పెర్ల్ కొంతమంది మతపెద్దలను కలిసేందుకు పాక్‌లోని కరాచీకి వెళ్లాడు. కాందహార్ హైజాక్ సందర్భంగా ఉగ్రవాదులు విడిపించిన ఒమర్ షేక్.. ఓ హోటల్‌నుంచి పెర్ల్‌ను కిడ్నాప్ చేసి హత్య చేశాడు. 1999లో జరిగిన ఐసీ814 విమాన హైజాక్‌లో కూడా రవూఫ్ అజహర్ హస్తం ఉంది. ఐదుగురు పాక్ ఉగ్రవాదులు నేపాల్లో ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానాన్ని హైజాక్ చేసి కాందహార్‌కు చేర్చారు. అక్కడినుంచి భారత ప్రభుత్వంతో చర్చలు జరిపి.. భారత జైళ్లలో ఉన్న మసూద్ అజహర్, అహ్మద్ ఒమర్ సయీద్ షేక్, ముస్తాక్ అహ్మద్ జర్గర్ అనే ఉగ్రవాదులను విడిపించుకొని తీసుకెళ్లారు. ఆ తర్వాతే మసూద్ అజహర్ జైషే ఉగ్రవాద సంస్థను స్థాపించాడు. ఇక 2001లో జరిగిన పార్లమెంట్‌పై దాడి, 2016లో పఠాన్ కోట్ దాడి, 2019లో పుల్వామా బాంబింగ్ వంటి ఉగ్ర ఘటనల్లో రవూఫ్ ప్రమేయం ఉంది. ప్రస్తుతం జైషే మొహమ్మద్ కీలక కమాండర్ వ్యవహరిస్తున్నాడు.

# పోస్టుతో ట్రంప్ సంచలనం

- గొప్ప దేశంతో ట్రేడ్ డీల్ కుదురుతోందంటూ టీజర్



భారీ టారిఫ్‌లతో ప్రపంచ దేశాలపై విరుచుకుపడిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. తాజాగా ఓ ఆసక్తికర ప్రకటన చేశారు. ఓ గొప్ప దేశంతో భారీ డీల్ జరగబోతోందంటూ టీజర్ పోస్ట్ చేశారు. "రేపు ఉదయం 10 గంటలకు (అమెరికా కాలమానం ప్రకారం) ఓవల్ ఆఫీసులో అతిపెద్ద మీడియా సమావేశం జరగనుంది. ఓ గొప్ప, గౌరవప్రదమైన దేశంతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోబోతున్నాం. ఆ దేశం అందరికంటే ముందుంది" అని అధ్యక్షుడు ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో రాసుకొచ్చారు. అయితే, ఆ దేశం ఏదనేది మాత్రం వెల్లడించలేదు. దీంతో ఈ పోస్ట్‌పై ఉత్కంఠ నెలకొంది. భారత్, చైనా సహా పలు దేశాలపై ట్రంప్ భారీఎత్తున టారిఫ్‌లు విధించిన సంగతి తెలిసిందే. తర్వాత చైనా వినా ఇతర దేశాలకు ఈ సుంకాల నుంచి 90 రోజుల మినహాయింపు కల్పించారు. దీంతో పలు దేశాలు అగ్రరాజ్యంతో చర్చలు జరిపాయి. ఈ క్రమంలోనే భారత్, జపాన్, దక్షిణ కొరియా దేశాలతో త్వరలో డీల్ కుదరొచ్చని ట్రంప్ యంత్రాంగం ఇటీవల సూచనప్రాయంగా వెల్లడించింది. తాజాగా అధ్యక్షుడు కూడా మెగా డీల్ అంటూ పోస్ట్ చేయడంతో.. ఈ మూడు దేశాల్లో ఏదోక దానితో వాణిజ్య ఒప్పందం ఖరారై ఉంటుందని సమాచారం. మరోవైపు, టారిఫ్‌ల నేపథ్యంలో అమెరికా–చైనా మధ్య వాణిజ్య యుద్ధ పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఇరుదేశాలు చర్చలకు సిద్ధమయ్యాయి. చైనాకు చెందిన అత్యున్నత స్థాయి ప్రతినిధుల బృందంతో అమెరికా ఉన్నతాధికారులు ఈవారం చివర్లో స్విట్జర్లాండ్‌లో సమావేశమయ్యే అవకాశం ఉంది. అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెస్సెంట్, ఆ దేశ వాణిజ్య ప్రతినిధి జెమిసన్ గ్రీర్.. జెనీవాలో చైనా ఉన్నతాధికారులతో సమావేశం అవుతారని అమెరికా ప్రభుత్వం వెల్లడించింది. వినియోగ వస్తువుల ధరలు, సరఫరాపై టారిఫ్‌లు ప్రభావం చూపించొచ్చనే ఆందోళనలు అమెరికా విపణిలో పెరుగుతున్న నేపథ్యంలో ఈ సమావేశం జరుగుతుండటం ప్రాధాన్యం సంతరించుకుంది.

# లాహోర్‌ను వీడండి

అమెరికా పౌరులకు అడ్వైజరీ జారీ




లాహోర్‌లో పాక్ మోహరించిన హెచ్‌క్యూ9 ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ రాడార్లను భారత్ ధ్వంసం చేయడంతో.. అమెరికా ఒక్కసారిగా అప్రమత్తమైంది. తమ దేశ పౌరులు ఎవరైనా ఉంటే.. తక్షణమే లాహోర్‌ను విడిచి వెళ్లిపోవాలని అడ్వైజరీ జారీ చేసింది. ఈమేరకు పాక్‌లోని అమెరికా దౌత్యకార్యాలయం ప్రకటన విడుదల చేసింది. నగరంలో పేలుళ్లు, డ్రోన్ల కూల్చివేతలు చోటుచేసుకోవడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొందని పేర్కొంది. తమ సిబ్బందిని షెల్టర్లోకి తరలించినట్లు వెల్లడించింది. బుధవారం రాత్రి పాకిస్థాన్.. భారత్‌లోని 15 నగరాలు లక్ష్యంగా దాడులు మొదలు పెట్టడంతో మన గగనతల రక్షణ వ్యవస్థలు వాటిని సకాలంలో అడ్డుకొన్నాయి. ఈ విషయాన్ని భారత ప్రభుత్వం ధ్రువీకరించింది. నేటి ఉదయం నుంచి పాకిస్థాన్‌లోని పలు నగరాల్లో వరుసగా పేలుళ్ల చోటు చేసుకొంటుండంతో తీవ్ర గందరగోళం నెలకొంది. యుద్ధ భయంతో పాకిస్థాన్ స్టాక్ ఎక్స్ఛేంజి 7శాతం పతనమైంది. దీంతో ట్రేడింగును కొద్దిసేపు ఆపేశారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. భారత గగనతల రక్షణ వ్యవస్థ ఎస్-400 రంగంలోకి దిగింది. నిన్నరాత్రి పాక్ ప్రయోగించిన చాలా ఆయుధాలను ఇది నిర్వీర్యం చేసింది. ఇక తాజాగా రావల్పిండిలోని క్రికెట్ మైదానంలో కూడా పేలుడు జరిగినట్టు సమాచారం. ఇక్కడ పాకిస్థాన్ లీగ్ మ్యాచ్ రాత్రికి జరగాల్సి ఉంది. నేటి మధ్యాహ్నం కరాచీ, గుజ్రాన్వాలా, చక్వాల్, అట్టోక్, కరాచీ, చోర్, బహవల్‌పూర్, మినవాలి.. తదితర ప్రాంతాల్లో పేలుళ్ల శబ్దాలు వినిపించినట్లు మీడియా కథనాలు వెలువడ్డాయి. కానీ, వీటిపై భారత ప్రభుత్వం నుంచి ఎటువంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు.

# లాహోర్‌లో పేలుళ్లు


భయంతో జనం పరుగులు



పహల్గాం ఘటన, ఆపరేషన్ సిందూర్‌తో భారత్–పాక్ మధ్య ఉద్రిక్తతలు భగ్గుమంటున్నాయి. ఈ తరుణంలో పాక్ నగరం లాహోర్‌లో పేలుళ్లు వినిపించాయి. భారత్ నిర్వహించిన సైనిక ఆపరేషన్ మరుసటిరోజే ఈ భారీ శబ్దాలు వినిపించడం గమనార్హం. ఈ మేరకు మీడియాలో కథనాలు వచ్చాయి గురువారం లాహోర్‌లోని వాల్టన్ ఎయిర్‌పోర్టులో గోపాల్ నగర్, నసీరాబాద్ ఏరియాలో ఒక్కసారిగా శబ్దాలు వినిపించడంతో సైరన్ల మోత మోగింది. వీటితో భయాందోళనలకు గురైన ప్రజలు ఇళ్లనుంచి బయటకు పరుగులు తీశారు. దాంతోపాటు పొగ కమ్ముకున్న దృశ్యాలు వైరల్ అవుతున్నాయి. దీంతో సియాల్‌కోట్, లాహోర్ విమానాశ్రయాల్లో విమానాలను సస్పెండ్ చేశారు. ఈ పేలుళ్లు వినిపించిన ప్రాంతాల పక్కనే పాక్ ఆర్మీ కంటోన్మెంట్ ఉంది. ఐదునుంచి ఆరు అడుగుల డ్రోన్ కూలిపోవడం కారణంగా ఈ పేలుడు సంభవించి ఉండొచ్చని స్థానిక అధికారులు వెల్లడించారు.

**కరాచీలోనూ పేలుళ్లు..!**

లాహోర్ తర్వాత కరాచీలోనూ ఈ పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. షరాఫీ గోత్ ఏరియాలో ఇవి వినిపించాయని స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. మంగళవారం రాత్రి అందరూ నిద్రపోతున్న వేళ.. క్షిపణులు, డ్రోన్లతో పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై 'ఆపరేషన్ సిందూర్' పేరుతో విరుచుకుపడింది. మన సరిహద్దులకు అవల 100 కిలోమీటర్ల దూరం వరకూవెళ్లి 9 ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. 80 మంది ఉగ్రవాదులను హతమార్చి పహల్గాం దాడికి ప్రతీకారం తీర్చుకుంది. ఇంత భారీస్థాయిలో దాడులు చేసినా తన బాధ్యతను భారత్ మరిచిపోలేదు. ఎక్కడా పాక్ సైనిక స్థావరాలపైగానీ, పౌరుల నివాసాలపైగానీ దాడి చేయలేదు. ఉద్రిక్తతలను రెచ్చగొట్టే చర్యలకు పాల్పడలేదు. ప్రపంచానికి ముప్పుగా ఉన్న ఉగ్రవాద మూలాలను పెకిలించడానికే ప్రాధాన్యమిచ్చింది.



# పాక్ పీఎంవోలో మీటింగ్ వేళ

ఇస్లామాబాద్‌లో సైరన్ల మోత

భారత సైనిక స్థావరాలే లక్ష్యంగా డ్రోన్లు, క్షిపణులతో దాడులకు యత్నించిన పాకిస్థాన్‌కు మన సైన్యం గట్టి సమాధానం ఇచ్చింది. ఆ దేశంలో వివిధ ప్రాంతాల్లో ఉన్న గగనతల రక్షణ రాడార్లు, వ్యవస్థలను లక్ష్యంగా చేసుకొని విరుచుకుపడింది. ఈ పరిణామాల వేళ పాక్ రాజధాని నగరం ఇస్లామాబాద్‌లో సైరన్ల మోత మోగింది. అదే సమయంలో ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ కార్యాలయంలో సమావేశం జరుగుతుండటం గమనార్హం. పహల్గాం ఘటన, ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్–పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అలాంటి సమయంలో కొద్దిగంటల క్రితం పాకిస్థాన్ ప్రధాన నగరాలైన లాహోర్, కరాచీలో పేలుళ్ల శబ్దాలు వచ్చాయి. పాక్ దాడుల యత్నాన్ని తిప్పికొట్టిన భారత్.. లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థను దెబ్బతీసింది. ఈమేరకు రక్షణ శాఖ వర్గాలు వెల్లడించాయి. దీనిపై పాక్ ప్రధాని మంత్రి కార్యాలయంలో జరిగిన సమావేశానికి మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్, ఉన్నతస్థాయి మిలిటరీ అధికారులు హాజరయ్యారు. ఈ సమావేశం జరుగుతుండగా సైరన్లు మోగాయి.

# ఆత్మరక్షణ పోరాటమది!

దాడి చేసే హక్కు భారత్‌కు ఉంది

బ్రిటన్ ఎంపీ ప్రీతి పటేల్



పహల్గాం ఉగ్రదాడిలో అమాయకుల ప్రాణాలు తీసిన ఉగ్రవాద సంస్థలపై దాడి చేసే హక్కు భారత్‌కు పూర్తిగా ఉందని బ్రిటన్ ఎంపీ ప్రీతి పటేల్ పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్ ఉగ్రస్థావరాలపై భారత్ మెరుపు దాడులు చేసిన సంగతి తెలిసిందే. దీనిపై ఆమె అక్కడి హౌస్ ఆఫ్ కామన్స్‌లో మాట్లాడారు. ఈసందర్భంగా పహల్గాం బాధిత కుటుంబాలకు సంతాపం తెలిపారు. 'పహల్గాం ఉగ్రదాడిలో 26మంది పర్యాటకులను అన్యాయంగా, క్రూరంగా చంపేశారు. ఈ దాడిలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. ఇది ఉగ్రవాద చర్య. భారత్‌లో ఉగ్రవాద చర్యల కారణంగా దెబ్బతిన్న ముంబయి, న్యూఢిల్లీల జాబితాలో ఇప్పుడు పహల్గాం కూడా చేరింది. ఆత్మరక్షణ కోసం పోరాడే హక్కు భారత్‌కు ఉంది. అమాయకుల ప్రాణాలు పోవడానికి కారణమైన పాకిస్థాన్‌లోని ఉగ్రవాదుల స్థావరాలనే భారత్ లక్ష్యంగా చేసుకుంది. యూకే భారత్‌ల మధ్య దీర్ఘకాలిక భద్రతా సహకార ఒప్పందాలు ఉన్నాయి. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్న భారత్‌కు బ్రిటన్ ప్రభుత్వం పూర్తి సహకారం అందించాలి అని ఆమె పిలుపునిచ్చారు.

పాక్ ఉగ్రవాద సంస్థ అయిన లష్కరే తయ్యిబా భారత్‌కు వ్యతిరేకంగా ఉగ్రవాద చర్యలకు పాల్పడినట్టు చరిత్ర స్పష్టం చేస్తోందని పటేల్ అన్నారు. ఈ ఉగ్ర సంస్థకు హమాస్‌తో సంబంధాలు ఉన్నాయని ఇటీవల నివేదికలు వెలువడినట్లు వెల్లడించారు. యూకే దాని మిత్రదేశాల ప్రయోజనాలకు ముప్పు కలిగించేలా ఏ ఉగ్రవాద సంస్థలు ప్రస్తుతం పాక్‌లో చురుకుగా ఉన్నాయో ప్రభుత్వం స్పష్టం చేయాలని కోరారు.

**పాక్ ప్రతీకారానికి ప్రయత్నించొద్దు**

భారత్ చేసిన ఆపరేషన్ సిందూర్‌పై అమెరికా చట్టసభ సభ్యుడు రో ఖన్నా స్పందించారు. ఈసందర్భంగా పాకిస్థాన్ ప్రతీకారానికి ప్రయత్నించొద్దని పిలుపునిచ్చారు. భారత్– పాక్‌ల మధ్య ఉద్రిక్తతలు తగ్గి శాంతి నెలకొనాలని కోరారు. ఇరుదేశాల మధ్య శాంతి నెలకొల్పేందుకు అమెరికా సిద్ధంగా ఉందన్నారు. పాక్‌లో ప్రస్తుతం నిజాయతీ కలిగిన స్వరం లేదని విమర్శించిన ఆయన.. ఆ దేశ ఆర్మీ చీఫ్ అసీం మునీర్‌ను నియంతగా అభివర్ణించారు.

# భద్రతా కారణాలతో పంజాబ్ - ఢిల్లీ మ్యాచ్ రద్దు..!





ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య ధర్మశాల వేదికగా గురువారం జరగాల్సిన మ్యాచ్ రద్దయ్యింది. భద్రతా కారణాల నేపథ్యంలో ఈ మ్యాచ్‌ను అర్థాంతరంగా రద్దు చేసినట్లు తెలుస్తోంది. జమ్మూ కశ్మీర్, రాజస్థాన్, పంజాబ్ ప్రజల శ్రేయస్సు కోసం ఈ మ్యాచ్‌ను మధ్యలో నిలిపివేసినట్లు అర్థమవుతోంది. భారత సాయుధ దళాలు చేపట్టిన ఆపరేషన్ సింధూర్‌కు ప్రతీకారంగా పాకిస్థాన్ నుంచి దాడులు జరగుతాయనే ఇంటెలిజెన్స్ రిపోర్ట్‌ల నేపథ్యంలో ఈ మ్యాచ్‌ను నిలిపివేసినట్లు సమాచారం.

ముందుగా ఫ్లడ్ లైట్స్ ఆపేసి ప్రేక్షకులను మైదానం నుంచి బయటకు తరలించినట్లు జాతీయ మీడియా పేర్కొంది. మరోవైపు సాంకేతిక కారణాల వల్ల ఈ మ్యాచ్ రద్దయ్యిందని అధికారిక బ్రాడ్ కాస్టర్ జియో హాట్ స్టార్, స్టార్ స్పోర్ట్స్ ప్రకటించాయి. ఐపీఎల్ నిర్వాహకులు కూడా మ్యాచ్ రద్దయ్యిందని పేర్కొన్నారు. కానీ కారణాలు వెల్లడించలేదు.

**ఢిల్లీ అవకాశాలు సంక్లిష్టం..**

వర్షం కారణంగా గంట ఆలస్యంగా ఈ మ్యాచ్ ప్రారంభమైంది. మ్యాచ్ నిలిపేసే సమయానికి పంజాబ్ కింగ్స్ 10.1 ఓవర్లలో వికెట్ నష్టానికి 122 పరుగులు చేసింది. ప్రియాన్ష్ ఆర్య(34 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్స్‌లతో 70), ప్రభ్‌సిమ్రాన్ సింగ్(50) హాఫ్ సెంచరీలతో రాణించారు. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో నటరాజన్ ఏకైక వికెట్ తీసాడు. ఈ మ్యాచ్ రద్దవ్వడంతో ఇరు జట్లకు చెరొక పాయింట్ లభించింది. దాంతో పంజాబ్ కింగ్స్ 16 పాయింట్లతో ప్లే ఆఫ్స్‌కు మరింత దగ్గరవ్వగా.. ఢిల్లీ క్యాపిటల్స్ అవకాశాలు సంక్లిష్టంగా మారాయి. ఆ జట్టు చివరి రెండు మ్యాచ్‌లకు రెండు గెలవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**ఆపరేషన్ సిందూర్..**

జమ్మూ కశ్మీర్‌లో గత నెల 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత త్రివిధ దళాలు మంగళవారం ఆపరేషన్ సిందూర్ పేరిట పాకిస్థాన్‌లోని ఉగ్రవాదుల శిబిరాలపై మెరుపు దాడులు నిర్వహించాయి. ఈ దాడుల్లో సుమారు 100 మంది ఉగ్రవాదులు మృతి చెందినట్లు తెలుస్తోంది. పహల్గాంలో భారత స్త్రీల సిందూరాన్ని నేల రాల్చిన వారి మీద ప్రతీకార చర్యగా 'ఆపరేషన్ సిందూర్'అని ఈ దాడికి నామకరణం చేశారు. అయితే ఈ ఆపరేషన్ నేపథ్యంలో భారత్, పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దాయాదీ దేశాల మధ్య యుద్ధం జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**పాక్ మిస్సైల్‌ను పేల్చేసిన భారత సైన్యం..**

ఇప్పటికే పాకిస్థాన్ సరిహద్దులకు సమీపంగా ఉండే 18 విమానాశ్రయాలను భారత ప్రభుత్వం తాత్కలికంగా మూసి వేసింది. ఇందులో ధర్మశాలతో పాటు ఛండీఘడ్, అమృత్ సర్, జమ్మూ, శ్రీనగర్ విమానాశ్రయాలు కూడా ఉన్నాయి. ఆపరేషన్ సిందూ ర్‌కు ప్రతీకారంగా పాకిస్థాన్ దాడులకు ప్రయత్నిస్తుంది. మిసైల్స్‌తో దాడికి దిగుతోంది. పాక్ విస్సైల్‌ను భారత బలగాలు గాల్లోనే పేల్చేసాయి. లాహోర్‌లోని కీలక ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను ధ్వంసం చేసాయి.

ఈ ఘటన పంజాబ్-ఢిల్లీ మ్యాచ్‌పై ప్రభావం చూపించినట్లు తెలుస్తోంది. వాస్తవానికి ఈ మ్యాచ్‌ను వాయిదా వేస్తారని వార్తలు వచ్చాయి. కానీ ఆపరేషన్ సిందూర్‌కు ముందే పంజాబ్, ఢిల్లీ జట్లు ధర్మశాలకు చేరుకోవడంతో ఈ మ్యాచ్‌ను నిర్వహించేందుకు బీసీసీఐ మొగ్గ చూపింది. ఇదే వేదికపై ఆదివారం జరగాల్సిన పంజాబ్-ముంబై మ్యాచ్‌ను అహ్మదాబాద్‌కు తరలించింది.

# హిట్‌మ్యాన్ జర్నీ అద్భుతం..

***రోహిత్ టెస్ట్ అరంగేట్రాన్ని గుర్తు చేసుకున్న లిటిల్ మాస్టర్!***



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ టెస్ట్ ఫార్మాట్‌కు బుధవారం వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. హిట్ మ్యాన్ ఈ విషయాన్ని ఇన్‌స్టాగ్రామ్ వేదికగా బుధవారం వెల్లడించాడు. టీమిండియా టెస్ట్ కెప్టెన్సీ బాధ్యతల నుంచి రోహిత్ శర్మను తప్పించారని కథనాలు వచ్చిన కాసేపటికే హిట్ మ్యాన్ తన నిర్ణయాన్ని ప్రకటించడం గమనార్హం. ఇప్పటికే అంతర్జాతీయ టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించిన హిట్ మ్యాన్.. వన్డే క్రికెట్‌లో కొనసాగుతానని తెలిపాడు.

బుధవారం టెస్టుల నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన రోహిత్ శర్మ కోసం క్రికెట్ లెజెండ్ సచిన్ టెండూల్కర్ గురువారం ఇన్‌స్టాగ్రామ్ కథనం ద్వారా హృదయపూర్వక సందేశాన్ని పోస్ట్ చేశాడు. 12 ఏళ్ల క్రితం అంటే 2013లో తన టెస్ట్ క్రికెట్ ప్రయాణాన్ని ప్రారంభించిన రోహిత్ శర్మకు తన టెస్ట్ క్యాప్‌ను బహుకరించాడో సచిన్ గుర్తు చేసుకున్నాడు.

సచిన్ తన ఇన్‌స్టా పోస్టులో ఇలా రాసుకొచ్చాడు."2023లో ఈడెన్ గార్డెన్స్‌లో రోహిత్ కు టెస్టు క్యాప్ అందించి.. ఆ తర్వాత వాంఖడే స్టేడియం బాల్కనీలో కలిసి నిలబడడం నాకు ఇంకా గుర్తుంది. నీ ప్రయాణం అద్భుతం. అప్పటి నుంచి ఇప్పటివరకు ఆటగాడిగా, కెప్టెన్‌గా భారత క్రికెట్‌కు ఉత్తమ ప్రతిభను అందించారు. టెస్ట్ కెరీర్‌లో అద్భుతంగా రాణించారని.. భవిష్యత్‌లో ఇంకెన్నో సాధించాలి." అంటూ సచిన్ టెండూల్కర్ గురువారం మధ్యాహ్నం ట్వీట్ చేశాడు.

రోహిత్ శర్మ 2013 నవంబర్‌లో వెస్టిండీస్‌పై టెస్ట్ అరంగేట్రం చేసి 177 పరుగులతో మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడాడు. ఆ మ్యాచ్‌లో భారత్‌ను విజయతీరాలకు నడిపించాడు. రోహిత్ తన కెరీర్ ప్రారంభంలో మిడిల్ ఆర్డర్ బ్యాటర్‌గా ప్రారంభించినప్పటికీ టెస్టు క్రికెట్‌లో ప్రధాన ఓపెనింగ్ బ్యాటర్లలో ఒకరిగా ఎదిగి.. రోహిత్ 2022లో భారత టెస్ట్ కెప్టేన్సీ బాధ్యతలు స్వీకరించాడు. 2024లో టీ20 ప్రపంచ కప్ విజయం తర్వాత టీ20 క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నాడు. తాజాగా టెస్ట్ క్రికెట్ నుంచి కూడా రిటైర్మెంట్ తీసుకున్నాడు. రోహిత్ ఇప్పుడు భారత వన్డే కెప్టెన్‌గా మాత్రమే కొనసాగుతాడు. రోహిత్ తన టెస్ట్ కెరీర్‌కు మాత్రమే తెర తీశాడు, కానీ భారత క్రికెట్‌లో తన కథ ఇంకా ముగియలేదు.

# ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే భారత జట్టు వివరాలు

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. సింపుల్‌గా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా బుధవారం తన నిర్ణయాన్ని వెల్లడించాడు. వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతానని తెలిపాడు. రోహిత్ శర్మ ఆకస్మిక నిర్ణయంతో టీమిండియా తదుపరి టెస్ట్ కెప్టెన్ ఎవరా? అనే చర్చ జోరుగా సాగుతోంది. ఐపీఎల్ 2025 సీజన్ అనంతరం టీమిండియా ఐదు టెస్ట్‌ల సిరీస్ కోసం ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. డబ్ల్యూటీసీ 2025-27 సైకిల్ ఈ సిరీస్‌తోనే ప్రారంభం కానుంది.

ఈ క్రమంలోనే ఈ సిరీస్‌కు ప్రాధాన్యత ఏర్పడింది. అంతేకాకుండా ఇటీవల టెస్ట్ ఫార్మాట్‌లో టీమిండియా ఘోర పరాజయాలను చవిచూసింది. సొంతగడ్డపై న్యూజిలాండ్‌తో మూడు టెస్ట్‌ల సిరీస్‌లో క్లీన్ స్వీప్ అయిన టీమిండియా.. ఆస్ట్రేలియా గడ్డపై 1-3తో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని కోల్పోయింది. ఈ వైఫల్యంతో డబ్ల్యూటీసీ 2025 ఫైనల్ బెర్త్‌ను దక్కించుకోలేకపోయింది. ఈ వరుస వైఫల్యాల నేపథ్యంలోనే భారత సెలెక్ట ర్లు టెస్ట్ ఫార్మాట్‌లో కొత్త జట్టును తయారు చేయడంపై ఫోకస్ పెట్టారు.

**వారం రోజుల్లో జట్టు ప్రకటన..?**

ఓవైపు ఐపీఎల్ 2025 సీజన్ జరుగుతుండగానే మరోవైపు ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే భారత జట్టును ఎంపిక చేయడంపై సెలెక్టర్లు దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. తమ ప్రణాళికలను రోహిత్ శర్మకు స్పష్టంగా తెలియజేయడంతోనే అతను రిటైర్మెంట్ ప్రకటించినట్లు అర్థమవుతోంది. మరో వారం రోజుల్లో ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే భారత టెస్ట్ జట్టును



ప్రకటించే అవకాశం ఉంది.

**కెప్టెన్‌గా కేఎల్ రాహుల్..?**

టీమిండియా టెస్ట్ కెప్టెన్సీ రేసులో శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్, రిషభ్ పంత్‌తో పాటు జస్‌ప్రీత్ బుమ్రా పేర్లు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం బుమ్రా.. టీమిండియా టెస్ట్ వైస్ కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు. కానీ గాయాల బెడద, వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా అతన్ని లీడర్‌షిప్ గ్రూప్ నుంచి తప్పించే యోచనలో సెలెక్టర్లు ఉన్నట్లు వార్తలు వచ్చాయి. అంతేకాకుండా ఇంగ్లండ్ పర్యటనలో బుమ్రా ఐదు మ్యాచ్‌లకు ఐదు ఆడలేని పరిస్థితి. వర్క్‌లోడ్‌లో భాగంగా అతను రెండు టెస్ట్‌ల వరకు దూరమయ్యే ఛాన్స్ ఉంది. కాబట్టి శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్, రిషభ్ పంత్‌లో ఒకరి టెస్ట్ కెప్టెన్సీ దక్కవచ్చు. అనుభవానికి ప్రాధాన్యత ఇస్తే కేఎల్ రాహుల్‌కు టెస్ట్ కెప్టెన్సీ దక్కుతుంది. అలా కాకుండా భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుంటే శుభ్‌మన్ గిల్‌కు సారథ్య బాధ్యతలు దక్కుతాయి.

**సాయి సుదర్శన్‌కు ఛాన్స్**

ఓపెనర్‌గా రోహిత్ శర్మ స్థానంలో సాయి సుదర్శన్ భారత జట్టులోకి రావచ్చు. అతనితో పాటు యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, రిషభ్ పంత్, నితీష్ కుమార్ రెడ్డి, ధ్రువ్ జురెల్, సర్ఫరాజ్ ఖాన్‌లు బ్యాటర్లుగా అవకాశం అందుకోనున్నారు. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్ ఆడనుండగా.. స్పిన్ ఆల్‌రౌండర్లు రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్‌కు అవకాశం దక్కవచ్చు. పేసర్లుగా జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ షమీ, మహమ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్‌తో పాటు హర్షిత్ రాణా ఎంపికవచ్చు. జూన్ 20 నుంచి భారత్-ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్ ప్రారంభం కానుంది. 2007 తర్వాత భారత్ ఇప్పటి వరకు ఇంగ్లండ్ గడ్డపై టెస్ట్ సిరీస్ గెలవలేదు.

**ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే భారత జట్టు ఇదే**

కేఎల్ రాహుల్(కెప్టెన్), శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, ధ్రువ్ జురెల్, నితీష్ కుమార్ రెడ్డి, సాయి సుదర్శన్, రవీంద్ర జడేజా, రిషభ్ పంత్, కుల్దీప్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ షమీ, మహమ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, సర్ఫరాజ్ ఖాన్.

చైతన్య రథం
# సినిమా
శుక్రవారం 9 మే 2025




## ఓటీటీలో ఓదెల-2

మిల్కీ బ్యూటీ తమన్నా మెయిన్ లీడ్‌లో నటించిన చిత్రం “ఓదెల 2”. దర్శకుడు అశోక్ తేజ తెరకెక్కించిన సినిమాకి సంపత్ నంది నిర్మాణం సహ కథ అందించడం తెలిసిందే. అయితే థియేటర్స్‌లో రిలీజ్‌కి ముందే సాలిడ్ ఓటీటీ డీల్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం ఫైనల్‌గా ఓటీటీలో వచ్చేసింది. అమెజాన్ ప్రైమ్ వీడియోలో పాన్ ఇండియా భాషల్లో అందుబాటులోకి వచ్చేసింది. అప్పుడు మిస్సయినవాళ్లు చిత్రం చూడాలనుకుంటే ప్రైమ్ వీడియోలో చూడొచ్చు. ఈ చిత్రం కేవలం 3 వారాల్లోనే ఓటీటీలోకి వచ్చేయడం గమనార్హం. టాలెంటెడ్ తెలుగు యాంకర్ ప్రదీప్ మాచిరాజు స్మాల్ స్క్రీన్‌నుంచి బిగ్ స్క్రీన్‌పైకి కూడా ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అలా తాను నటించిన రీసెంట్ చిత్రమే అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినిమా టైటిల్‌తో వచ్చిన ఈ చిత్రాన్ని దర్శకులు నితిన్, భరత్‌లు తెరకెక్కించారు. విమర్శకులు, ఆడియెన్స్ నుంచి మంచి రెస్పాన్స్ అందుకున్న సినిమా ఓటిటిలో అలరించేందుకు వచ్చేసింది. ఈ చిత్రాన్ని తెలుగు స్ట్రీమింగ్ యాప్ ఈటీవీ విన్ సొంతం చేసుకుంది. థియేటర్స్‌లో చూడటం మిస్సయినవాళ్లు.. ఓటీటీలో చూడొచ్చు.




## దీపిక ఓకే చెప్తుందా?

చిరంజీవి ప్రస్తుతం వరుసగా సినిమాలు అనౌన్స్ చేసి తెరకెక్కిస్తు న్నాడు. ఇప్పటికే ‘విశ్వంభర’ చిత్రాన్ని రిలీజ్‌కు రెడీ చేసిన మెగాస్టార్, తన నెక్ట్స్ చిత్రాన్ని దర్శకుడు అనిల్ రావిపూడి డైరెక్షన్ లో తెరకెక్కించేందుకు సిద్ధమవు తున్నాడు. త్వరలోనే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. ఇక ఈ సినిమా తర్వాత మెగాస్టార్ తన నెక్ట్స్ చిత్రాన్ని యంగ్ డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కించేందుకు సిద్ధమవుతు న్నాడు. ఈ సినిమాను ఇప్పటికే అఫీషియల్‌గా అనౌన్స్ చేశాడు. చిత్ర షూటింగ్‌ను కూడా త్వరలో ప్రారంభించేందుకు సిద్ధమవు తున్నారు. అయితే, ఈ సినిమాలో హీరోయిన్‌గా బాలీవుడ్ భామను తీసుకొచ్చేందుకు శ్రీకాంత్ ప్లాన్ చేస్తున్నాడట. తొలుత బాలీవుడ్ హీరోయిన్ రాణి ముఖర్జీని హీరోయిన్‌గా తీసుకోవాలని శ్రీకాంత్ ప్లాన్ చేశాడట. అయితే, ఇప్పుడు ఈ సినిమా కోసం దీపిక పదుకొనె పేరు వినిపిస్తోంది. ‘కల్కి’ మూవీలో నటించిన దీపిక టాలీవుడ్ ప్రేక్షకులకు దగ్గరయ్యింది. మరి చిరంజీవి కోసం దీపిక ఈ సినిమాను ఓకే చేస్తుందా లేదా అనేది వేచి చూడాలి.

## ఎవరినీ అడగలేకే..



తన నిర్మాణ సంస్థ ‘ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్’లో రూపొందిన తొలి సినిమా ‘శుభం’ ప్రచారంలో సమంత బిజీగా ఉన్నారు. మే 9న సినిమా విడుదల కానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా ఆమె వరుస ఇంటర్వ్యూలు ఇవ్వడంతో ఆమె పేరు ట్రెండ్ అవుతోంది. తన తర్వాతి సినిమా గురించి తాజాగా మాట్లాడారు. అలాగే ఆమె పంచుకున్న కొన్ని ఫొటోలు నెటిజన్లను ఆకర్షిస్తున్నాయి. సమంత కొత్త ప్రాజెక్టును ప్రకటించి ఏడాది దాటింది. గతేడాది ఆమె పుట్టినరోజు నాడు ‘మా ఇంటి బంగారం’ అనే సినిమాను ప్రకటించారు. తాజాగా ఆ చిత్రంపై అప్డేట్ ఇచ్చారు. జూన్‌నుంచి ఆ సినిమా సెట్స్‌పైకి వెళ్లనున్నట్టు తెలిపారు. దీనితర్వాత వరుస ప్రాజెక్టులతో ప్రేక్షకులను అలరించనున్నారు. దీంతో ఆమె తెలుగులో మరోసారి స్ట్రాంగ్ కమ్ బ్యాక్ ఇస్తుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ‘శుభం’లో అతిథి పాత్రలో కనిపించనుంది సమంత. దీని గురించి ఆమె మాట్లాడుతూ.. “నేను శుభంలో అతిథి పాత్ర పోషించాల్సింది కాదు. కానీ నిర్మాతగా నా తొలి చిత్రం కోసం ఎవరినీ సాయం అడగాలనుకోలేదు. అందుకే నటించాను. సినిమాను ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లే బాధ్యతను కూడా నేనే తీసుకున్నాను. రిలీజ్ వరకు మాత్రమే ప్రచారం చేస్తాను. తర్వాత సినిమా పూర్తిగా ప్రేక్షకుల చేతుల్లో ఉంటుంది” అని చెప్పారు. నటిగా తనని తాను నిరూపించుకున్న సమంత.. నిర్మాతగా అదృష్టం పరీక్షించుకోనున్నారు. ‘శుభం’ విడుదల సందర్భంగా ఆమె కొన్ని ఫొటోలు షేర్ చేశారు. ప్రస్తుతం ఆ ఫొటోలతోపాటు వాటికి ఆమె పెట్టిన క్యాప్షన్ అందరినీ ఆకట్టుకుంటోంది. శుభం టీవమ్‌తోపాటు దర్శకుడు రాజ్, దర్శకురాలు నందినిలతో దిగిన ఫొటోలను సమంత షేర్ చేశారు. “ఇది చాలా కష్టమైన ప్రయాణం. ఇక్కడి వరకూ చేరుకున్నాం. ఇది కొత్త ఆరంభం” అని క్యాప్షన్ పెట్టారు.

## కుబేరకు కౌంట్‌డౌన్!




టాలీవుడ్‌లో తెరకెక్కుతున్న చిత్రాల్లో ‘కుబేర’ ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి అంచనాలు క్రియేట్ చేసింది. ఈ సినిమాను దర్శకుడు శేఖర్ కమ్ముల డైరెక్ట్ చేస్తుండటంతో అంచనాలు రెట్టింపయ్యాయి. ఇక ఈ సినిమాలో తమిళ స్టార్ ధనుష్, నేషనల్ క్రష్ రష్మిక మందన్న, కింగ్ అక్కినేని నాగార్జున ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. దీంతో ఈ సినిమా కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా చూస్తున్నారు. అయితే, ఈ సినిమా నుంచి ఎలాంటి అప్డేట్ వచ్చినా ఫ్యాన్స్ ఫాలో అవుతూ సినిమాపై బజ్ క్రియేట్ చేస్తున్నారు. తాజాగా ఈ చిత్రం కౌంట్‌డౌన్ పోస్టర్ ఒకటి రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో ధనుష్, రష్మిక కనిపిస్తున్నారు. ఈ సినిమాలో ఈ జోడీ ప్రేక్షకులను మెస్మరైజ్ చేయడం ఖాయమని పోస్టర్ చూస్తే అర్థమవుతోంది. ఇక తనదైన మార్క్ టేకింగ్‌తో శేఖర్ కమ్ముల సినిమాను రూపొందిస్తుండటంతో ఈ మూవీ ఎలాంటి విజయాన్ని అందుకుంటుందా? అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. ఈ చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తుండగా.. జూన్ 20న చిత్రాన్ని వరల్డ్‌వైడ్‌గా గ్రాండ్ రిలీజ్‌కు రెడీ చేస్తున్నారు.



## రూ.150కోట్లు తెస్తే.. దుల్లకొట్టేద్దాం!

కృష్ణవంశీ ఎంత సీరియస్ డైరెక్టరో అంత ఫన్ హ్యూమన్ బీయింగ్ కూడా. తన పనేదో తను చేసుకుంటూ సైలెంట్‌గావుండే కృష్ణవంశీని సరదాగా కెలికితే.. ఎలాంటి ఆన్సర్స్ ఇస్తారో ఇక్కడ చూడండి.

సోషల్ మీడియా ఎక్స్‌లో తన ఖాతాను ట్యాగ్ చేస్తూ ఫాలోవర్స్ చేసిన చిట్‌చాట్‌కు ఆయనిచ్చిన ఆసక్తికర ఆన్సర్లివి. ఏం చెప్పారో చూడండి.

***నాగచైతన్యతో ‘నిన్నే పెళ్లాడుతా’ రీమేక్ లేదంటే.. నాగచైతన్య, ఎన్టీఆర్‌లతో ‘గుండమ్మ కథ’.. ఈ రెండిటిలో ఏం తీస్తారు?***

**కృష్ణవంశీ:** ఐడియా సూపర్. ఓ రూ.150 కోట్లు కొట్టుకుని వచ్చేయండి.. దుల్లకొట్టేదాం!

***చిరంజీవితో సినిమా తీయొచ్చుగా..?***

**కృష్ణవంశీ:** అబ్బా.. ఆ కోరిక నాకూవుంది. ఎప్పటినుంచో అడుగుతున్నా కూడా. ఎందుకో కుదరడం లేదు. నా బ్యాడ్‌లక్.

**జూనియర్ ఎన్టీఆర్‌తో అప్పట్లో ‘రైతు’ ప్లాన్ చేశారు. ఆ ప్రాజెక్ట్ బయటకుతీయండి!**

**కృష్ణవంశీ:** అప్పుడు ఆయన జూనియర్. ఇప్పుడు ఇంటర్నేషనల్. నేను సరిపోను.

***‘ఖడ్గం-2’ తీస్తారట?***

**కృష్ణవంశీ:** అసాధ్యం. సారీ!

***ఓ మంచి లవ్ స్టోరీ తీద్దురూ..!***

**కృష్ణవంశీ:** వెతుకుతున్నా. లవ్ లేదని నా డౌటు.

***మురారిలాంటి మరొక్క సినిమా ప్లీజ్?***

**కృష్ణవంశీ:** కాపీ నేర్చుకోలేదండి బాబూ. సో, కష్టమే.

***చిరంజీవితో ‘ఆపద్బాంధవుడు’ లాంటి సినిమా చేయాలని చాలామంది కోరుకుంటున్నారు?***

**కృష్ణవంశీ:** గుడ్ ఐడియా.. అన్నయ్య (చిరంజీవి)తో అభిమానులే చెప్తే బాగుంటుంది.

***ఓటీటీ కంటెంట్‌పై దృష్టి పెట్టలేదా?***

**కృష్ణవంశీ:** పెట్టాను. చేస్తున్నా

***కాజల్ అగర్వాల్‌తో ఒక మంచి సినిమా తీయండి?***

**కృష్ణవంశీ:** ఆమె నటిస్తుందంటారా..!. మీరు (ఫ్యాన్స్) అడిగిచూడండి.

***అఖిల్, నాగచైతన్యలతో సినిమా తెరకెక్కిస్తే..?***

**కృష్ణవంశీ:** మంచిదే. అలాగే.